చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

ఎన్నికలు ప్రశాంత నిర్వహణకు

పటిష్ట చర్యలు

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

- వివరాలు 6 లో.

తుఫాను బాధితుల కష్టం తెలుసు.. ఆదుకుంటాం

- సాధారణ స్థితికి తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం
- పంటల బీమాతోనే ప్రతి రైతుకూ ధీమా
- డెల్టా కాలువల ఆధునికీకరణతో ముంపు తొలగిస్తాం
- తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- షెల్టర్లలోని బాధితులకు బియ్యం, సరుకులు పంపిణీ

2

అర్నబ్ తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, చివరి వ్యక్తికి కూడా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టమైన భరోసా ఇచ్చారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా రెండో రోజైన శుక్రవారం ఆయన పశ్చిమ గోదావరి జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. తుఫాను అనంతరం నెలకొన్న పరిస్థితులను సాధారణ స్థితికి తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని చెప్పారు. ఇ-పంట విధానం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు బీమా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. డెల్టా కాలువల ఆధునికీకరణతో ముంపు సమస్యను శాశ్వతంగా తొలగిస్తామన్నారు. ముంపునకు గురైన పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులను పరామర్శించారు. మత్స్యకారులు, స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుఫాను షెల్టర్లలో వున్న బాధితులకు ప్రభుత్వ సాయం కింద బియ్యం, నిత్యావసర సరుకులను సీఎం చంద్రబాబు స్వయంగా పంపిణీ చేశారు.

'స్థానిక' ఎన్నికలకు భారీ భద్రత

- 36,351 మంది పోలీసులతో పహారా
- 4,372 సున్నిత ప్రాంతాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు
- ముందస్తు చర్యగా 1.05 లక్షల మంది బైండోవర్
- డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిష్పాక్షికంగా నిర్వహించేందుకు విస్తృత స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్టు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యంత సున్నితమైన, సమస్యాత్మకమైన 4,372 ప్రాంతాలను గుర్తించి మొత్తం 36,351 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన ఈ నెల 15 నుంచి 29వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఉల్లంఘనలపై 261 కేసులు నమోదు చేశామన్నారు. వీటికి సంబంధించి ఇప్పటివరకు 107 మందిని అరెస్టు చేయగా 733 మందికి బీఎన్ఎస్ఎస్ కింద నోటీసులు జారీ చేశామన్నారు. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, నేరాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా 1,05,767 మందిని బైండోవర్ చేసినట్టు స్పష్టం చేశారు. సుదీర్ఘకాలంగా పెండింగులో ఉన్న 2,726 నాన్ బెయిలబుల్ వారెంట్లను అమలుపరిచి నిందితులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

ఎన్నికల తనిఖీల్లో భాగంగా పోలీసులు విస్తృతంగా సోదాలు నిర్వహించి రూ.4.91 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. 4,463 లీటర్ల ఐఎంఎఫ్ఎల్ (యానాం) మద్యం, 114 లీటర్ల నాటు సారా జప్తు. సుమారు రూ.2.9 కోట్ల విలువ చేసే 496 కిలోల గంజాయిని పట్టుకున్నారు.

ప్రజలు ఎలాంటి భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని డీజీపీ హెచ్చరించారు.

చైతన్యరథం

తుఫాను బాధితుల కష్టం తెలుసు...

ఆదుకుంటాం

- సాధారణ స్థితికి తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం
- పంటల బీమాతోనే ప్రతి రైతుకూ ధీమా
- డెల్టా కాలువల ఆధునికీకరణతో ముంపు తొలగిస్తాం
- తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- షెల్టర్లలోని బాధితులకు బియ్యం, సరుకులు పంపిణీ

నరసాపురం (చైతన్యరథం): అర్నాబ్ తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారు. పంటలు నీట మునిగి నష్టపోయిన రైతులు, నష్టాలకు గురైన కొబ్బరి రైతులు, మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టంచేశారు. తుఫాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనలో భాగంగా రెండో రోజైన శుక్రవారం సీఎం పశ్చిమ గోదావరి జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో పర్యటించిబాధితులను పరామర్శించారు. క్షేత్ర స్థాయిలో నష్టాన్ని పరిశీలించి, రైతులు, మత్స్యకారులు, స్థానికులతో మాట్లాడిసమస్యలు తెలుసుకున్నారు. నరసాపురం మండలం కొత్త నవరసపురంలో నీట మునిగిన పంటపొలాలను పరిశీలించిన ముఖ్యమంత్రి రైతులతో మాట్లాడారు. పంట నష్టాన్ని ప్రభుత్వం అంచనా వేసి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. రైతులు పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. ఇ-పంట విధానం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు బీమా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రకృతి విపత్తుల వల్ల పంట నష్టం జరిగినప్పుడు బీమా ద్వారా పరిహారం పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీ కూడా రైతులకు అండగా ఉంటుందని చెప్పారు. రైతులు కష్టపడి పండించిన పంటకు నష్టం వాటిల్లకుండా చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. పంట కాలువల్లో నీటి ప్రవాహం సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఆయన గోదావరి డెల్టా కాలువల ఆధునికీకరణకు రూ.3వేల కోట్లు కేటాయించామని, పనులు చేపట్టి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని తెలిపారు. రైతులు ప్రకృతి సేద్యం వైపు మొగ్గు చూపాలని సూచించారు. దీనివల్ల పంటలకు డిమాండ్ పెరిగే అవకాశం ఉంటుందన్నారు.

15వేల విద్యుత్ స్తంభాలు నేల కూలాయి

తుఫాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 15వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేల కూలాయని సీఎం తెలిపారు. శనివారం సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తామని ప్రకటించారు. తొలుత గృహాలకు, ఆ తర్వాత వ్యవసాయ అవసరాలకు విద్యుత్ సరఫరా అందిస్తామన్నారు. అవసరమైన అదనపు సిబ్బందిని తెలంగాణ నుంచి కూడా రప్పిస్తున్నట్టు వెల్లడించారు. విద్యుత్ పునరుద్ధరణ పనులను స్వయంగా పరిశీలించిన ముఖ్యమంత్రి... కార్మికులతో కలిసి విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టేందుకు సహకరించారు. విపత్కర పరిస్థితుల్లోనూ శ్రమిస్తున్న విద్యుత్ సిబ్బంది, కార్మికులను సీఎం అభినందించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోనే 12,500 చెట్లు నేలకూలాయని, వాటి వ్యర్థాలను త్వరితగతిన తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తుఫాను గాలుల కారణంగా కొబ్బరి చెట్లు, వరి పంటలు దెబ్బతిన్నాయని, బాధిత రైతులకు న్యాయం చేస్తామన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థలోనూ కొంత అంతరాయం ఏర్పడిందని, ప్రైవేటు టెలికాం టవర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సిగ్నల్స్ సమస్య తలెత్తిందని తెలిపారు. వీటిని కూడా పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

తుఫాను షెల్టర్లలో బాధితులకు భరోసా

మొగల్తూరు మండలం మాట్రేవు గ్రామంలోని తుఫాను షెల్టర్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. నాలుగు రోజులుగా అక్కడ ఆశ్రయం పొందుతున్న మహిళలు, ఇతర బాధితులతో మాట్లాడారు. తుఫాను తీరం దాటే సమయంలో తీవ్ర ఆందోళనకు గురయ్యామని వారు సీఎంకు వివరించారు. తుఫాను ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని, అందువల్ల ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని సీఎం తెలిపారు. వశిష్ట గోదావరిలో ఎదురవుతున్న సమస్యలను మత్స్యకారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సముద్ర ముఖద్వారం వద్ద కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించి, మత్స్యకారులు సులభంగా చేపల వేట సాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

కేంద్ర బృందం కూడా పర్యటిస్తుంది

మాట్రేవు గ్రామంలోని తుఫాను షెల్టర్ సందర్శన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ... అర్నాబ్ తుఫాను ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించానన్నారు. ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించేందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో ముందస్తు చర్యలు తీసుకుందని చెప్పారు. రాత్రంతా సమీక్షలు నిర్వహిస్తూ వాతావరణ పరిస్థితులను అంచనా వేసి ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేశామని వివరించారు. కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందిని నిరంతరం అప్రమత్తంచేశామని తెలిపారు. గతంతో పోలిస్తే ప్రాణ నష్టాన్ని భారీగా తగ్గించగలిగామని, దురదృష్టవశాత్తూ ఏడుగురు మృతి చెందారని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించామన్నారు. తుఫాను వల్ల ప్రాథమికంగా రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లినట్టు అంచనా వేసి కేంద్రానికి నివేదిక పంపించామని, పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేసి మరో నివేదిక అందిస్తామని తెలిపారు. నష్ట తీవ్రతను అంచనా వేసేందుకు కేంద్ర బృందం కూడా రాష్ట్రంలో పర్యటిస్తోందని చెప్పారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేసిందని, ప్రజల భాగస్వామ్యంతో విపత్తును సమర్థంగా ఎదుర్కొన గలిగామని సీఎం అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువులను నింపేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు.

బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ

పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులను శుక్రవారం రైతుల ఖాతాల్లో జమ చేసినట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏడాదికి మూడు విడతల్లో మొత్తం రూ.20వేలు అందిస్తామని ఇచ్చిన హామీలో భాగంగా రెండో విడతగా రూ.7వేల చొప్పున రైతులకు జమ చేశామన్నారు. తుఫాను కారణంగా పంటలు నీట మునిగిన రైతులను కూడా ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. తుఫాను బాధిత కుటుంబాలకు బియ్యంతో పాటు కందిపప్పు, వంటనూనె, బంగాళదుంపలు తదితర నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని సీఎం తెలిపారు. సహాయ కార్యక్రమాల్లో భాగంగా బాధితులందరికీ ప్రభుత్వం ప్రకటించిన రేషన్ అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన చిట్టచివరి వ్యక్తికి కూడా న్యాయం జరగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఉన్నప్పటికీ తుఫాను బాధితుల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. మీడియా సమావేశం అనంతరం ముఖ్యమంత్రి తుఫాను బాధితులకు స్వయంగా రేషన్ సరుకులు పంపిణీ చేశారు. సీఎం వెంట జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

రైతులను పరామర్శించి... బాధితులకు భరోసా ఇచ్చి...

పశ్చిమ గోదావరి జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

నరసాపురం (చైతన్యరథం): అర్నాబ్ తుఫాను తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రెండో రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా వెళ్లారు. తొలుత ఏరియల్ సర్వే ద్వారా తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. తుఫాను కారణంగా కలిగిన నష్టాలను వివరిస్తూ ఏర్పాటుచేసిన ఫొటోలను చూశారు. అనంతరం నర్సాపురం మండలం కొత్తనవరసపురంలో నీట మునిగిన వరి పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించారు. అన్నదాతలతో మాట్లాడి వారికి జరిగిన పంట నష్టంపై ఆరా తీశారు. అక్కడి నుంచి మొగల్తూరు మండలం మాట్రేవు గ్రామానికి బయల్దేరారు. మార్గమధ్యంలో కారు దిగి బాగా దెబ్బతిన్న కొబ్బరి తోటను పరిశీలించి రైతుతో మాట్లాడారు. అనంతరం మాట్రేవులోని పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న బాధితులతో మాట్లాడారు. మీకు ఏ కష్టం వచ్చినా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చి బాధితులకు రేషన్ పంపిణీ చేశారు.

నిజాయితీకి మారుపేరు రిటైర్డ్ డీజీపీ బాలసుబ్రహ్మణ్యం

నివాళులర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): 'రిటైర్డ్ డీజీపీ ఎన్. బాలసుబ్రహ్మణ్యం మరణ వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. రాజీపడని నిజాయితీ గల అధికారి అయిన ఆయన తన దృఢమైన నిర్ణయాలు, ప్రగతిశీల ఆలోచనలు, ప్రజా సేవ పట్ల అచంచలమైన నిబద్ధత ద్వారా గౌరవం సంపాదించుకున్నారు. పోలీసింగ్, ఇంటెలిజెన్స్, రవాణా, ప్రజా పాలనలో ఆయన చేసిన విశిష్ట సేవా కాలమంతా, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి సంస్కరణలు, ఆవిష్కరణలు, సాంకేతికత వాడకాన్ని ప్రోత్సహించారు. ఆయన మూస పద్ధతులకు అతీతంగా ఆలోచించడాన్ని ప్రోత్సహించి, నిర్ణయాలు తీసుకోవడంలో తన బృందాన్ని భాగస్వామ్యం చేస్తూ ఉమ్మడి బాధ్యతా భాగాన్ని పెంపొందించారు. కొన్ని నెలల క్రితం వరకు కూడా ఆయన అనుభవం, అంకితభావం నుంచి ఆంధ్రప్రదేశ్ లబ్ధి పొందుతూనే ఉంది. ఆయన తన అనారోగ్యంతో అసాధారణ ధైర్యంతో, సంకల్పంతో పోరాడారు. ఆయన మరణం తీరని లోటు అయినప్పటికీ ఆయన అందించిన సేవలు, పోలీసు శాఖకు ఆయన ఇచ్చిన స్ఫూర్తి ఎప్పటికీ నిలిచి ఉంటాయి.' అంటూ బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, సహచరులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సామాజిక మాధ్యమం వేదికగా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

బాలసుబ్రహ్మణ్యం సేవలు చిరస్మరణీయం: లోకేష్

అమరావతి (చైతన్యరథం): 'రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ వైస్ చైర్మన్ అండ్ ఎండీ బాలసుబ్రహ్మణ్యం అమెరికాలో చికిత్స పొందుతూ కన్నుమూశారని తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. అంకితభావం, నిజాయితీతో విధులు నిర్వర్తించి ముక్కుసూటి మనిషిగా పేరుపొందిన బాలసుబ్రహ్మణ్యం సేవలు చిరస్మరణీయం. వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.' అంటూ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం వేదికగా నివాళు లర్పించారు.

రైతన్నకు అండగా

కూటమి ప్రభుత్వం

- అన్నదాత సుఖీభవ రెండో విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ
- 46.85 లక్షల రైతు కుటుంబాలకు రూ.3,125.47 కోట్ల ఆర్థిక సాయం
- రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం చంద్రబాబు
- ప్రధాని మోదీ సహకారంతో అన్నదాతలకు ఆర్థిక భరోసా
- రైతులకు అందించిన మొత్తం ఆర్థిక సాయం రూ.17,789.80 కోట్లు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి (చైతన్యరథం): రైతన్నకు అండగా, నీడగానిలుస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మరోసారి రైతు సంక్షేమం పట్ల తనచిత్తశుద్ధిని చాటుకుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ -పీఎం కిసాన్ పథకం కింద శుక్రవారం రెండో విడతగా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాల ఖాతాల్లో రూ.3,125.47కోట్ల ఆర్థికసాయం జమ చేసినట్లు తెలిపారు. ఇందులో రాష్ట్రప్రభుత్వ వాటా రూ.2,342.92కోట్లు, కేంద్ర ప్రభుత్వ వాటా రూ.782.55 కోట్లు ఉన్నాయన్నారు. లబ్ధిదారుల్లో 45,69,817 భూ యజమాని రైతు కుటుంబాలు, 1,16,021 అటవీ హక్కుల గుర్తింపు చట్టం పరిధిలోని సాగుదారు కుటుంబాలు ఉన్నాయని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతు కుటుంబాలకు ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నారని మంత్రి తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా రూ.6 వేలు సమకూరుస్తున్నాయని పేర్కొన్నారు. ఖరీఫ్‌లో రూ.7వేలు, రబీలో రూ.7వేలు, వేసవిలో రూ.6వేల చొప్పున మూడు విడతల్లో రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. 2025-26లో రూ.8,985.41 కోట్లు, 2026-27 తొలి విడతలో రూ.3,125.47 కోట్లు అందించగా, రెండో విడతతో కలిపి ఈ పథకం కింద విడుదలైన నిధులు రూ.15,236.35 కోట్లకు చేరాయని తెలిపారు. 2024-25లో కేంద్రం విడుదల చేసిన పీఎం కిసాన్ నిధులను కూడా కలిపితే మొత్తం రూ.17,789.80 కోట్లు రైతులకు అందినట్లు వివరించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అన్నదాతలకు ఆర్థికభరోసాకల్పించడంలో ప్రధాని నరేంద్రమోదీ అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదన్నారు. సాగు పెట్టుబడుల నుంచి పంట ఉత్పత్తుల మార్కెటింగ్ వరకు రైతులకు అన్ని విధాలా అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. ప్రకృతివైపరీత్యాలు, వ్యవసాయ సవాళ్లు ఎదురైనప్పటికీ రైతులు ధైర్యంగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు. రైతులకష్టాలను గుర్తించే ప్రభుత్వం తమదని, అన్నదాతల కన్నీళ్లు తుడిచివారి కుటుంబాల్లో ఆనందం నింపడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

- ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు - కోస్తా అభివృద్ధికి కొత్త పుంతలు - రాయలసీమ రైజింగ్
- వలసలకు చిరునామాగా ఉన్న ఉత్తరాంధ్ర... నేడు కూటమి పాలనలో ఉపాధి కల్పనకు కేంద్ర బిందువు.
- రూ.6.13 లక్షల కోట్ల పెట్టుబడులు, 189 ప్రాజెక్టులు, సుమారు 6 లక్షల మందికి ఉపాధి.
- భోగాపురం, మూలపేట పోర్టు, ఐటీ కారిడర్, డేటా సెంటర్ల అభివృద్ధికి కృషి.
- విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు, స్టీల్ ప్లాంట్ పరిరక్షణ.
- ప్రతి 50 కి.మీ.కు పోర్టు-హార్బర్ ఏర్పాటుతో తీరప్రాంత వాణిజ్యానికి ప్రోత్సాహం.
- సూర్యలంక, వోడరేవు వంటి బీచ్‌ల అభివృద్ధి.
- బీచ్‌శాండ్ ఖనిజాల శాస్త్రీయ వినియోగం - సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టుల విస్తరణ.
- ముడి చేపల ఎగుమతులకు బదులుగా ప్రాసెస్డ్ ఫుడ్ ఉత్పత్తులకు ప్రోత్సాహం.
- శరవేగంగా ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం.
- కూటమి ప్రభుత్వం కోస్తాంధ్రను బ్లూ ఎకానమీ, పారిశ్రామిక, పర్యాటక రంగాల హబ్‌గా మార్చేందుకు బృహత్తర ప్రణాళికలతో అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తోంది.
- విట్-ఏపీ యూనివర్శిటీ, ఎస్ఆర్ఎం, అమృతా యూనివర్శిటీ, ఎన్ఐడీ, ఎక్స్ఎల్ఆర్ఐ, బిట్స్ పిలానీ వంటి విద్యాసంస్థలతో అమరావతిని నాలెడ్జ్ సిటీగా తీర్చిదిద్దుతోంది.
- దేశంలోనే తొలి అమ్మోనియా ప్లాంటు కాకినాడ సమీపంలో ఏర్పాటు, రూ.84 వేల కోట్ల పెట్టుబడితో ఏఎం గ్రీన్ అమ్మోనియా ప్లాంటుకు శ్రీకారం.
- గతంలో నిర్లక్ష్యానికి గురైన బందరు పోర్టు పనుల్లో వేగవంతం, రామాయపట్నం పోర్టు తొలి దశ కార్యాచరణ పూర్తికి చర్యలు.
- ప్రకాశం జిల్లాలో బయో ఫ్యూయల్స్, ఇథనాల్ తయారీ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు సరికొత్త క్లీన్ ఎనర్జీ విధానం.
- కృష్ణపట్నం పోర్టు ఆధారిత పారిశ్రామిక స్మార్ట్ సిటీ (NICDIT) పరిధిలో చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కనెక్టివిటీ పనుల వేగవంతంతో రూ.1.50 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు మార్గం సుగమం.
- రాయలసీమ కరువును తరిమేలా సాగునీటి ప్రాజెక్టులకు రూ.13,500 కోట్లు ఖర్చు.
- రూ.10 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి చర్యలు.
- లక్ష కోట్లతో రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు శ్రీకారం.
- సీమ యువతకు రూ.5.5లక్షల కోట్ల పెట్టుబడులు, 3.5లక్షల ఉద్యోగాల కల్పన
- రెండున్నరేళ్లలో రూ.3వేల కోట్లు ఖర్చు చేసి రికార్డ్ టైంలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తి. నల్లమల సాగర్‌కు 10 టీఎంసీ కృష్ణా జలాలు తరలింపు.

ఏపీ పారిశ్రామిక విప్లవం..

దార్శనికతకు లభించిన విజయం

- విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ముందే రాష్ట్రంలో పెట్టుబడుల జాతర
- ప్రాంతీయ సీఐఐ సదస్సులతో పెట్టుబడుల వెల్లువ
- 196 ఒప్పందాలు, రూ.85,650 కోట్ల పెట్టుబడులు
- యువతకు 1.56 లక్షల ఉద్యోగ అవకాశాలు
- అన్ని ప్రాంతాలకూ పరిశ్రమలు.. విస్తరిస్తున్న ఉపాధి అవకాశాలు
- చంద్రబాబు నాయకత్వంపై పారిశ్రామికవేత్తల నమ్మకానికి నిదర్శనం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధిలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. నవంబర్ 2026లో విశాఖలో జరగనున్న ప్రతిష్టాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ముందే రాష్ట్రంలో పెట్టుబడుల పండుగ ప్రారంభమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంపై పారిశ్రామికవేత్తలకు ఉన్న నమ్మకానికి ఈ పెట్టుబడుల ప్రవాహమే నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన సీఐఐ ప్రాంతీయ సదస్సుల ద్వారా భారీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు యువతకు లక్షలాది ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసింది.

విశాఖ, కాకినాడ, అమరావతి, అనంతపురం, తిరుపతి ప్రాంతాల్లో నిర్వహించిన ఈ ప్రాంతీయ సదస్సుల ద్వారా మొత్తం 196 ఒప్పందాలు కుదరగా, వాటి ద్వారా రూ. 85,650 కోట్ల పెట్టుబడులు, 1,56,351 ఉద్యోగావకాశాలు రానున్నాయి. పెట్టుబడుల సాధనలో ప్రభుత్వం నిర్దేశించుకున్న రూ. 79,000 కోట్ల లక్ష్యాన్ని దాటి ఏకంగా రూ. 85,650 కోట్ల పెట్టుబడులను సాధించి రికార్డు సృష్టించింది. పెట్టుబడులను కేవలం రాజధానికో లేక ఒక్క నగరానికో పరిమితం చేయకుండా, అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించింది.

ప్రాంతాల వారీగా పెట్టుబడులు - స్థానికులకు ప్రత్యక్ష లబ్ధి

విశాఖపట్నం ఐఐఎంలో జరిగిన ప్రాంతీయ సదస్సులో ప్రభుత్వం 31 ఒప్పందాలు చేసుకుంది. దీనివల్ల రూ. 21,498 కోట్లు పెట్టుబడులు, 56,945 ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. అనకాపల్లి, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం ప్రాంతాల్లో రసాయనాలు, ఔషధాలు, పునరుత్పాదక ఇంధనం, ఉక్కు, ఆహార ఉత్పత్తులు, మౌలిక సదుపాయాలు, ఆతిథ్య రంగాలకు సంబంధించిన పెట్టుబడులు ప్రతిపాదించబడ్డాయి.

కాకినాడ ప్రాంతీయ సదస్సులో 15 ఒప్పందాలు జరిగాయి. వీటి ద్వారా రూ. 4,256 కోట్ల పెట్టుబడులు, 14,261 ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. తూర్పు గోదావరి, కాకినాడ, తొండంగి, ఉప్పాడ, తదితర ప్రాంతాల్లో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, ఫాస్ఫేట్ ఉత్పత్తులు, సముద్ర సమాచార సేవలు, క్రీడలు, ఆతిథ్య రంగాలకు సంబంధించిన ఒప్పందాలు నమోదయ్యాయి. దీనివల్ల తీరప్రాంత జిల్లాల్లో పారిశ్రామిక కార్యకలాపాలు మరింత విస్తరించేందుకు అవకాశాలు ఏర్పడనున్నాయి.

అమరావతి ప్రాంతీయ సదస్సులో 60 ఒప్పందాలు జరిగాయి. తద్వారా రూ. 42,947.74 కోట్లు పెట్టుబడులు, 56,653 ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది. గృహోపకరణాలు, ఆధునిక మెటీరియల్స్, ఆర్థిక సేవలు, మౌలిక సదుపాయాలు, పర్యాటక రంగాలకు ప్రతిపాదనలు జరిగాయి. రాజధాని ప్రాంతంతో పాటు పరిసర జిల్లాల్లో పెట్టుబడుల వృద్ధికి ఈ ఒప్పందాలు దోహదపడతాయి.

అనంతపురం ప్రాంతీయ సదస్సులో 23 ఒప్పందాల ద్వారా రూ. 5,217.39 కోట్లు పెట్టుబడులు, 7,613 ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఆటోమొబైల్ విడిభాగాలు, ఇంజినీరింగ్, ఉక్కు, పైపుల తయారీ, వస్త్ర పరిశ్రమలు, ఏరోనాటికల్ రంగాలకు సంబంధించిన ప్రతిపాదనలు వచ్చాయి.

తిరుపతి ప్రాంతీయ సదస్సులో 67 ఒప్పందాల ద్వారా రూ. 11,731 కోట్లు పెట్టుబడులు, 20,879 ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, పారిశ్రామిక పార్కులు, సాంకేతిక రంగాలకు సంబంధించిన పెట్టుబడి ప్రతిపాదనలు నమోదయ్యాయి. తిరుపతి, శ్రీసిటీ ప్రాంతాల్లో పారిశ్రామిక కార్యకలాపాలకు మరింత ఊతం లభించనుంది.

విధ్వంసం నుంచి పునర్నిర్మాణం వైపు

జగన్ ఐదేళ్ల పాలనలో ఏపీని తీవ్ర పారిశ్రామిక చీకట్లలోకి నెట్టేశారు. జగన్ తుగ్లక్ నిర్ణయాలు, రివర్స్ టెండరింగ్, బెదిరింపులు, పారిశ్రామిక వేధింపులతో పరిశ్రమలు రాష్ట్రాన్ని వదిలి పొరుగు రాష్ట్రాలకు తరలిపోయేలా చేశారు. ఈ పరిణామాల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు భారీ నష్టం వాటిల్లింది. లక్షలాది మంది యువత ఉద్యోగాలు కోల్పోయి ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వచ్చింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఏపీలో పెట్టుబడుల శకం, పారిశ్రామిక విప్లవం ఊపందుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తోడ్పాటు, బీజేపీ భాగస్వామ్యం, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ చూపుతూ పారిశ్రామికవేత్తల్లో మళ్లీ నమ్మకాన్ని నింపారు. పరిశ్రమల రాక కేవలం మూలధనం మాత్రమే కాదు, అది లక్షలాది కుటుంబాల ఆర్థిక సమృద్ధికి నాంది అని నిరూపిస్తున్నారు.

సీఐఐ సదస్సుతో పెట్టుబడులకు కొత్తఊపు

గత సీఐఐ సదస్సులో సుమారు రూ. 13.25 లక్షల కోట్లకు పైగా రికార్డుస్థాయి పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు జరగగా ఇప్పటికే రూ. 8 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యాయి. నవంబర్ లో విశాఖలో జరగనున్న సీఐఐ వేదిక ద్వారా మరిన్ని పారిశ్రామిక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహాన్ని పెంచాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. పెట్టుబడులను వాస్తవ ప్రాజెక్టులుగా మార్చడం, యువతకు నైపుణ్య శిక్షణ అందించడం, స్థానికులకు ఉపాధి కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తే రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఈ ఒప్పందాలు మరింత బలాన్ని చేకూరుస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదు. విజన్ ఉన్న నాయకుడు ఉంటే సరిహద్దులు దాటి పెట్టుబడులు వస్తాయని, యువత భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిరూపిస్తోంది.

ప్రాంతం	ఒప్పందాల సంఖ్య	పెట్టుబడి విలువ (రూ. కోట్లలో)	ఉద్యోగావకాశాలు	ముఖ్య పరిశ్రమలు
విశాఖపట్నం	31	రూ.21,498	56,945	కెమికల్స్, ఫార్మా, సోలార్, హిమాద్రి స్పెషాలిటీ, గ్రాన్యూల్స్ ఇండియా
కాకినాడ	15	రూ.4,256	14,261	పెట్రో కెమికల్స్, ఇన్‌ఫ్రా, ఫాస్ఫేట్ఉత్పత్తులు, హార్బర్ లైన్స్
అమరావతి	60	రూ.42,947.74	56,653	ఎలక్ట్రానిక్స్, హేయర్ అప్లయెన్సెస్, గ్రేట్రూప్, టూరిజం
అనంతపురం	23	రూ.5,217.39	7,613	ఆటోమొబైల్, హ్వాసిన్, ఏరోస్పేస్, ఇంజినీరింగ్
తిరుపతి	67	రూ.11,731	20,879	ఎలక్ట్రానిక్స్, సిర్మా ఎస్‌జిఎస్, ఆటోకాంపోనెంట్స్, నందా గ్లోబల్
మొత్తం	196	రూ.85,650	1,56,351	సమగ్ర ప్రాంతీయ అభివృద్ధి

చైతన్యరథం

ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు

- సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు
- బ్యాలెట్ పేపర్ల భద్రతలో ఎలాంటి లోపాలకు తావుండకూడదు
- ఫిర్యాదులపై తక్షణ స్పందన, నిష్పక్షపాత విచారణ తప్పనిసరి
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా పూర్తి పారదర్శకతతో నిర్వహించేందుకు కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల పరిశీలకులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం, పక్షపాత ధోరణికి తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పించాలని సూచించారు. శుక్రవారం ఆయన రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి డాక్టర్ ఎ. మల్లిఖార్జున, ఐజీ బి.రాజకుమారిలతో కలిసి విజయవాడలోని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి సీడీఎంఏ డాక్టర్ పి.సంపత్‌కుమార్, కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల పరిశీలకులు, పోలీసు కమిషనర్లు, డీఐజీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ, శాంతి భద్రతలు, రాజకీయ పార్టీల నుంచి అందుతున్న ఫిర్యాదులు, తదుపరి విడత ఎన్నికల సన్నద్ధత, పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లపై సమీక్షించారు.

ఎన్నికల ప్రారంభ దశలో ఏడు జిల్లాల్లో జరిగిన ఘటనలు చోటుచేసుకోవడంతో పలు ఫిర్యాదులు అందాయని కమిషనర్ తెలిపారు. నామినేషన్ల దాఖలకు ఆటంకాలు కల్పించడం, అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డుకోవడం, ఎన్నికల సిబ్బందిపై ఒత్తిడి తీసుకురావడం వంటి అంశాలపై ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును సంబంధిత డీజీపీ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లకు పంపించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నట్టు తెలిపారు.

ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని, న్యాయం జరగడమే కాకుండా ప్రజలకు న్యాయం జరిగినట్లు స్పష్టంగా కనిపించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. ఎన్నికల అక్రమాలు, అవకతవకలపై ఫిర్యాదులు అందినప్పుడు సంబంధిత అధికారులు తక్షణం స్పందించి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి అన్ని రికార్డులు న్యాయపరమైన పరిశీలనకు లోబడి ఉంటాయని, అభ్యంతరాలు ఉన్నవారు ఎన్నికల ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చని తెలిపారు. ఎన్నికల సమయంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టడం అధికారుల ప్రధాన బాధ్యత అన్నారు. హింసాత్మక ఘటనలను పూర్తిగా నివారించగలిగితే ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు మార్గం సుగమం అవుతుందని తెలిపారు. తదుపరి విడత పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,తుఫాను ప్రభావిత జిల్లాల్లోనూ అధికారులు చేస్తున్న ఎన్నికల సన్నద్ధతను అభినందించారు.

సున్నితమైన, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి డాక్టర్ ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ... ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సున్నిత, అత్యంత సున్నిత, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో లోపల,బయట సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుచేయాలని...అయితే ఓటర్లగోప్యతకు ఎలాంటి భంగం కలగకుండా తగిన ప్రదేశాల్లో కెమెరాలను అమర్చాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌కు ఎదురుగా కెమెరాలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన పూర్తి వివరాలతో సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని, పోలింగ్ స్టేషన్ నంబర్, ఓటర్ల సంఖ్య,మౌలిక సదుపాయాలు,భద్రతా ఏర్పాట్లు తదితర వివరాలను పొందుపరచాలని తెలిపారు. పోలింగ్, రీపోలింగ్, కౌంటింగ్ తేదీలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.

పోలీసు సిబ్బంది మోహరింపునకు సంబంధించి ఇప్పటికే నిర్దేశించిన డిప్లాయ్‌మెంట్ ప్లాన్‌ను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి రూపొందించిన పోలీసు బందోబస్తు ప్రణాళికను యథాతథంగా అమలు చేయాలని, సాధారణ పోలింగ్ కేంద్రాల వద్ద స్టాటిక్ పోలీసు బృందాలతోపాటు మొబైల్ పోలీసు బృందాలను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.పోలింగ్‌కు ముందు రోజు, పోలింగ్ రోజున పోలీసు, రెవెన్యూ, జోనల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. హింసాత్మక ఘటనలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

ఎన్నికల ప్రక్రియలో ప్రతి బ్యాలెట్ పేపర్‌కు పూర్తి జవాబుదారీతనం ఉండాలని, ఒక్క బ్యాలెట్ పేపర్ కూడా గల్లంతు కాకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలనికార్యదర్శి డాక్టర్ మల్లిఖార్జున ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల నుంచి రిసెప్షన్ కేంద్రాలకు, అక్కడి నుంచి స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సులను తరలించే ప్రతి దశలో నిర్దేశించిన నిబంధనలు, ప్రొటోకాల్‌ను కచ్చితంగా పాటించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సుల రవాణా, స్వీకరణ, భద్రపరిచే ప్రక్రియలో వీడియోగ్రఫీ, సీసీ టీవీ పర్యవేక్షణ, అధికారుల సంతకాలు,రిజిస్టర్ల నిర్వహణ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. బ్యాలెట్ పేపర్లు, సంబంధిత ఎన్నికల పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అప్పగించే సమయంలో వాటి సంఖ్య, తేదీ తదితర వివరాలతో లేఖ సిద్ధం చేసి, అధికారుల నుంచి రసీదు పొందాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌లకు సుమారు 100 మీటర్ల దూరంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలీసు, సివిల్ అధికారులను అందుబాటులో ఉంచాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ పరిసరాల్లో జరుగుతున్న కార్యకలాపాలను అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించేందుకు తగిన అవకాశం కల్పించాలని తెలిపారు.

పోలింగ్‌కు ముందు 48 గంటల నిశ్శబ్ద కాలానికి సంబంధించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. మద్యం విక్రయాల నిషేధం, ఎన్నికల ప్రచారంపై వర్తించే ఆంక్షలను ప్రజలకు, రాజకీయ పార్టీలకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు పత్రికా ప్రకటనల ద్వారా నిబంధనలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన స్థానికేతర రాజకీయ నాయకులు, కార్యకర్తలు నిబంధనల ప్రకారం సంబంధిత పట్టణ స్థానిక సంస్థల పరిధిని విడిచివెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గెస్ట్‌హౌస్‌లు, హోటళ్లు, కళ్యాణ మండపాల్లో పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించాలని, అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.

ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపుతో ప్రారంభించి రాత్రి 8 గంటల్లోగా పూర్తిచేసి ఫలితాలు ప్రకటించేలా ఏర్పాట్లు చేయాలని డాక్టర్ మల్లిఖార్జున సూచించారు. మొత్తం 12 గంటల వ్యవధిలో కౌంటింగ్ పూర్తి చేసేందుకు అవసరమైన కౌంటింగ్ టేబుళ్లు, అదనపు కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి చేరుకున్న అర్హులైనఓటర్లందరికీ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అనుమతించాలని సూచించారు.అలాగే,పోలింగ్ ఏజెంట్లకు సంబంధించి క్రెడెన్షియల్స్ వెరిఫికేషన్ పేరుతో ఎలాంటి అనవసర జాప్యం చేయరాదని, ఎన్నికల నిబంధనల ప్రకారం వారి విధుల నిర్వహణకు ఆటంకం కలిగించరాదని స్పష్టంచేశారు.కౌంటింగ్ ప్రక్రియలో అనవసర జాప్యం జరగకుండా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, కౌంటింగ్ సిబ్బందికి ముందస్తు శిక్షణ అందించాలని సూచించారు. కౌంటింగ్ హాళ్లలో అవసరమైన మౌలిక సదుపాయాలు, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ముందుగానే పూర్తిచేయాలని,పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు, తరలింపు, సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అప్పగించే విధానంపై స్పష్టమైన కార్యాచరణ సిద్ధం చేయాలని తెలిపారు.

పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన ఎన్నికల సామగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవడంతో పాటు అదనపు సామగ్రిని రిజర్వ్‌లో ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇండెలిబుల్ ఇంక్ (చెరగని సిరా), స్వస్తిక్ స్టాంపులు, స్టాంప్ ప్యాడ్లు తదితర సామగ్రి కొరత రాకుండా తగినంత నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజున ఇటువంటి ప్రాథమిక అంశాల్లో చిన్నపాటి లోపాలు కూడా ఓటర్లలో అసహనం, ఆందోళనకు కారణమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఓటర్లు ఎక్కువసేపు వేచి ఉండే పరిస్థితి తలెత్తకుండా, పోలింగ్ కేంద్రాల వద్ద రద్దీ, అసౌకర్యం లేకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

బ్యాలెట్ పేపర్లపై ఉండే గుర్తులు, మార్కులు, స్వస్తిక్ ముద్రలకు సంబంధించి ఏవి చెల్లుబాటు అవుతాయి, ఏవి చెల్లవు అనే అంశాలపై ఎన్నికల అధికారులు, కౌంటింగ్ ఏజెంట్లకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. కౌంటింగ్ ప్రారంభానికి ముందే ఈ అంశాలపై స్పష్టత ఇవ్వడం ద్వారా అనవసరమైన సందేహాలు, వివాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్ అధికారి అనుమతి లేకుండా ఎవరూ ప్రవేశించరాదని, మీడియా ప్రతినిధులు ఓటింగ్ గోప్యతకు భంగం కలిగించకుండా నిబంధనలను పాటించాలని సూచించారు. అభ్యర్థులు, వారి ఎన్నికల ఏజెంట్లు కూడా పార్టీ గుర్తులు, కండువాలు లేకుండా నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి దశలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి, భద్రత, జవాబుదారీతనం పాటించాలని, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్ల నుంచి బ్యాలెట్ బాక్సుల భద్రత, కౌంటింగ్, తుది ఫలితాల ప్రకటన వరకు అన్ని అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని కార్యదర్శి డాక్టర్ మల్లిఖార్జున అధికారులకు స్పష్టం చేశారు.

సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లు మరింత పటిష్టం చేయాలి: ఐజీ రాజకుమారి

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఐజీ బి.రాజకుమారి పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యంగా సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రతి కదలికను రికార్డు చేయాలని ఆదేశించారు.

ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో వీడియోగ్రఫీ, డ్రోన్ కెమెరాలు, బాడీ వోర్న్ కెమెరాలను వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలకు పాల్పడేందుకు ప్రయత్నించే వ్యక్తులను గుర్తించి, వారి చర్యలను ఆధారాలతో సహా రికార్డుచేసేలా సాంకేతిక పరికరాలను సమర్థవంతంగా ఉపయోగించాలని తెలిపారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలనుంచి పోలింగ్ కేంద్రాలకు, అక్కడి నుంచి కలెక్షన్ పాయింట్ల వరకు బ్యాలెట్ బాక్సులకు పూర్తి భద్రత కల్పించాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సుల తరలింపు ప్రక్రియలో ఎలాంటి అనధికారిక విరామాలు, మధ్యంతర నిలుపుదలలు ఉండకూడదని స్పష్టంచేశారు. పోలింగ్ ప్రారంభమైన తర్వాత నిర్ణీత కలెక్షన్ పాయింట్ మినహా మార్గమధ్యంలో ఎక్కడా ఆగకుండా నిర్దేశిత మార్గంలోనే తరలించేలా పర్యవేక్షించాలని సూచించారు.

స్ట్రైకింగ్ ఫోర్సెస్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సెస్‌ను అవసరమైన ప్రాంతాల్లో వ్యూహాత్మకంగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎస్పీలు, డీఎస్పీల ఆధ్వర్యంలోని ప్రత్యేక బలగాలను పరిస్థితులకు అనుగుణంగా వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా హైపర్ సెన్సిటివ్ ప్రాంతాలను పోలీసు అధికారులు తరచూ సందర్శిస్తూ పరిస్థితులనుసమీక్షించాలని ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బందికి ముందుగానే సమగ్ర బ్రీఫింగ్ ఇవ్వాలని తెలిపారు.పోలింగ్ కేంద్రం లోపలికి పోలీసు సిబ్బంది తమంతట తాము ప్రవేశించకూడదని, సంబంధిత ప్రిసైడింగ్ అధికారి పిలుపు లేదా అనుమతి మేరకే లోపలికి వెళ్లాలని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ సంయమనంతో వ్యవహరించాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో పెద్ద గుంపులు ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని, చిన్నచిన్న గుంపులుగా ఉన్నప్పటికీ వెంటనే చెదరగొట్టాలని ఆదేశించారు. పోలింగ్‌కేంద్రానికి నిర్దేశించిన 100 మీటర్ల పరిధిలో ఎవరూ గుమికూడకుండా చూడాలని, అవసరమైనచోట చట్టబద్ధమైన పోలీసు చర్యలు తీసుకుని పరిస్థితిని అదుపులో ఉంచాలని సూచించారు.

పోలింగ్ ముగింపునకు ముందు చివరి గంట అత్యంత కీలకమైనదని ఐజీ రాజకుమారి పేర్కొన్నారు. ఈసమయంలో ప్రాక్సీ ఓటింగ్, ఇతరుల పేరుతో ఓటు వేసే ప్రయత్నాలు (ఇంపర్సనేషన్) వంటి అక్రమాలకు అవకాశం ఉన్నందున పోలీసు సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనధికారిక వ్యక్తులు పోలింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించకుండా కఠిన నిఘా ఏర్పాటుచేయాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎన్నికల సమయంలో అందే అత్యవసర సమాచారం, ఫిర్యాదులు, పోలీసు సహాయం కోరే కాల్స్‌కు తక్షణమే స్పందించేలా ఎస్పీలు కొన్ని క్యూ టీమ్‌లను రిజర్వ్‌లో సిద్ధంగా ఉంచాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకునేలా బలగాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని... ముందస్తు అప్రమత్తత, పటిష్టమైన భద్రత, సమయానుకూల స్పందనతో ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఐజీ రాజకుమారి సూచించారు.

చైతన్యరథం

స్థానిక ఎన్నికలను అడ్డుకోవడమే జగన్ లక్ష్యం

- రూ.12,600 కోట్ల 16వ ఆర్థిక సంఘం నిధులను అడ్డుకునేందుకు కుట్రలు
- తద్వారా అభివృద్ధిని అడ్డుకునే పన్నాగం
- నామినేషన్ల లెక్కలే వైసీపీ ఆరోపణల్లోని డొల్లతనాన్ని చెబుతున్నాయి
- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చేందుకు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని శ్రీకాకుళం జిల్లా పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష విమర్శించారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎక్కడా ప్రశాంతత లేకుండా చేసిన జగన్, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ బాటలో ముందుకు తీసుకెళ్తుంటే ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకోవడానికి, ఎన్నికలు సజావుగా జరగకుండా చేయడానికి, ఎన్నికల అనంతరం 16 వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి రావాల్సిన రూ.12,600 కోట్ల నిధులు రాకుండా చేసేందుకు అనేక రకాలుగా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలందరూ అర్థం చేసుకోవాలన్నారు. పాము తన పిల్లలను తానే తింటుందో లేదో తమకు తెలియదని, కానీ సొంత రాష్ట్రంపై కక్ష పెంచుకున్న జగన్ మాత్రం గతంలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుని, ఇక్కడి పరిశ్రమలను పక్క రాష్ట్రాలకు పంపించారని విమర్శించారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా కనీసం అసెంబ్లీకి రాని జగన్, ఇప్పుడు స్థానిక ఎన్నికలను ఆపేందుకు రకరకాల కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

నామినేషన్ల లెక్కలే వైసీపీ నోర్లు మూయిస్తున్నాయి

రాష్ట్రవ్యాప్తంగా ఎంపీటీసీ స్థానాలకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు 22,013 నామినేషన్లు దాఖలు చేయగా, వైసీపీ అభ్యర్థులు 20,556, జనసేన అభ్యర్థులు 4,609, బీజేపీ అభ్యర్థులు 1,150 నామినేషన్లు వేశారని గౌతు శిరీష వివరించారు. అదేవిధంగా జెడ్పీటీసీ స్థానాలకు టీడీపీ తరపున 2,078, వైసీపీ తరపున 1,815, జనసేన నుంచి 679, బీజేపీ నుంచి 225 నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇన్ని నామినేషన్లు ప్రశాంతంగా పూర్తయితే, నామినేషన్లు వేయనివ్వడం లేదంటూ మాట్లాడటం, చేతిలో ఉన్న కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ కోర్టులను ఆశ్రయించడం ద్వారా ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఓటర్లు కూడా అయోమయానికి గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో ఆందోళన, అసహనం సృష్టించడమే జగన్ పన్నాగమని ఆరోపించారు.

బెంగళూరులో కూర్చుని రాష్ట్రంలో అలజడులు

రాష్ట్రంలో ఉండకుండా బెంగళూరులోని యలహంక ప్యాలెస్‌లో కూర్చునే జగన్‌కు రాష్ట్రంతో ఏం పని అని గౌతు శిరీష ప్రశ్నించారు. నెలకొకసారి రాష్ట్రానికి వచ్చి ప్రెస్‌మీట్లు పెట్టి అలజడి సృష్టించి వెళ్తున్నారని, ఇక్కడున్న వైసీపీ గూండాలుగా పిలిచే పార్టీ మనుషుల ద్వారా రాష్ట్రంలో అశాంతి సృష్టిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చాలా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహిస్తోందని, గత చరిత్రను ఒకసారి పరిశీలిస్తే వాస్తవాలు అర్థమవుతాయని అన్నారు. 2021లో ఎన్నికలు జరిగిన సమయంలో జగన్ తన మనుషులతో అనేక చోట్ల గొడవలు సృష్టించి, పలుచోట్ల ఏకగ్రీవాలు చేయించారని విమర్శించారు. ఆనాడు తాము ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదని, ప్రజాస్వామ్యంపై నమ్మకంతో, ప్రజలు తమవైపే ఉన్నారన్న విశ్వాసంతో ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు.

అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం

రాష్ట్రానికి రావాల్సిన 16వ ఆర్థిక సంఘం నిధులను అడ్డుకుంటే రూ.12,600 కోట్లు రాకుండా పోతాయని, తద్వారా గ్రామాల్లో పంచాయతీల అభివృద్ధి నిలిచిపోతుందని గౌతు శిరీష ఆందోళన వ్యక్తం చేశారు. సొంత రాష్ట్రం మీద కక్షతో వ్యవహరిస్తున్న జగన్, ఆయన అనుచరులను ప్రజలు నిలదీయాలని పిలుపు ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నారని, అందుకే చంద్రబాబు నాయుడు ఎన్నికలు సజావుగా జరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. వైసీపీకి ఒక్క ఓటు కూడా పడకుండా ప్రజలు తమ తీర్పు చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం బాగుండాలని, భవిష్యత్ తరాల భవిష్యత్తు మెరుగుపడాలని కోరుకునే ప్రతి ఒక్కరూ పరిస్థితులను అర్థం చేసుకుని కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడాలని శుక్రవారం విడుదల చేసిన వీడియో సందేశంలో గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నేడు కేంద్ర బృందం పర్యటన

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో అర్నబ్ తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో శని, ఆదివారం కేంద్ర బృందం పర్యటించనుంది. కోనసీమ, కాకినాడ, తూ.గో, ప.గో జిల్లాల్లో తుఫాన్ నష్టాలను పరిశీలించనుంది. ఏడుగురు సభ్యుల కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనావేయనుంది. కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ చిత్తరంజన్‌దాస్ నేతృత్వంలో ఈ బృందం పర్యటించనుంది.

తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టం, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలపై శనివారం ఆర్టీజీఎస్ కేంద్రంలో కేంద్ర బృందానికి అధికారులు వివరణ ఇవ్వనున్నారు. అనంతరం తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం రెండుగా విడిపోయి పర్యటించనుంది. మొదటి బృందంతో కలిసి ఆర్టీజీఎస్ సీఈవో, ఎస్‌ఎంఎ ఎండీ ప్రఖర్ జైన్, రెండో బృందంతో సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధరబాబు పర్యటించనున్నారు. సోమవారం సాయంత్రం సీఎం చంద్రబాబుతో కేంద్రబృందం భేటీ అయ్యే అవకాశం ఉంది. శనివారం ఒక బృందం కోనసీమ జిల్లా, మరో బృందం తూ.గో జిల్లాలో పర్యటిస్తుంది. ఆదివారం ఒక బృందం కాకినాడ, మరో బృందం పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించనుంది.

ఎటపాక మండల టీడీపీ అధ్యక్షుడిపై సస్పెన్షన్ వేటు

అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నియమ నిబంధనలకు విరుద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రవర్తించినందున రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలానికి చెందిన మాజీ మండల పార్టీ అధ్యక్షుడు/ అరకు పార్లమెంట్ మాజీ కార్యాలయ కార్యదర్శి ముప్పా శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావును పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ మేరకు అరకు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షురాలు, ఏపీ గిరిజన సలహా మండలి సభ్యురాలు మోజూరు తేజోవతి శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.

చెప్పాం.. చేస్తున్నాం!

- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపించాం
- అభివృద్ధిలో బందరు నియోజకవర్గాన్ని రాష్ట్రానికి రోల్ మోడల్‌గా మారుస్తా
- మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం.. చెప్పిన ప్రతి పనినీ పూర్తి చేస్తూ పాలన సాగిస్తున్నాం.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అభివృద్ధి పాలనకు మద్దతు తెలపాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మచిలీపట్నం మున్సిపాలిటీ పరిధిలో మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదాతో కలిసి శుక్రవారం మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే కృతనిశ్చయంతో పని చేస్తుంటే.. వైసీపీ పాలకులు మాత్రం చొక్కాలు మడతపెడతాం, నరుకుతాం, రప్పా రప్పా అంటూ గొడ్డలి సంస్కృతి విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రం కోసం పని చేసేదెవరో.. రాష్ట్రాన్ని రక్తసిక్తం చేయాలనుకుంటున్నదెవరో ప్రజలు గుర్తించి ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు.

మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలో తాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యమిచ్చి పూర్తి చేస్తున్నాం. 2014-19 మధ్య మచిలీపట్నంలో చేసిన అభివృద్ధి తప్ప.. వైసీపీ పాలనలో వీసమెత్తు అభివృద్ధి కూడా జరగలేదు. మళ్లీ ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చాక పనులు వేగవంతమయ్యాయి. 15వ ఆర్థిక సంఘం, సాస్కి, హామ్ నిధులు తీసుకొచ్చి మచిలీపట్నంలో సుమారు రూ.954 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేశాం. మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసేందుకు కట్టుబడి పని చేస్తున్నామన్నారు.

ఐదు సంవత్సరాలు మున్సిపాలిటీని ఏలిన వైసీపీ నేతలు కనీసం బడ్జెట్ కూడా పెట్టలేదు. మున్సిపల్ కార్పొరేషన్‌కు సరైన భవనం కూడా కట్టలేకపోయారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.7.60 కోట్ల వ్యయంతో మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణం ప్రారంభించాం. మెడికల్ కాలేజీ పనులు వేగవంతం చేశాం. పెట్టుబడులు తీసుకొస్తున్నాం. బందరు పోర్టుకు అనుబంధంగా రూ.8000 కోట్ల వ్యయంతో గోవా షిప్ యార్డు కంపెనీ ఏర్పాటు చేస్తున్నాం. 10 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.

మచిలీపట్నం నియోజకవర్గం బాగుపడేది కూటమి ప్రభుత్వంలోనే. కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా మాత్రమే రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉంటాయి. అభివృద్ధి శాశ్వతంగా కొనసాగుతుంది. రప్పా రప్పా అంటూ మాట్లాడే రౌడీ బ్యాచ్‌కు, గొడ్డలి పార్టీ నేతలకు ఓటుతో బుద్ధి చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బూరగడ్డ వేదవ్యాస్, కొనకళ్ల జగన్నాథరావు, బీజేపీ నాయకులు పంతం గజేంద్ర, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

చైతన్యరథం

నైతిక విలువలు లేని రాజకీయ పార్టీకి నాయకుడు జగన్

- వైసీపీ అసాంఘిక శక్తుల అడ్డా, ఫ్యాక్షన్ ముఠా
- చొక్కా చేతులు మడుస్తా అంటూ.. అరాచకం చేస్తానంటున్న జగన్
- పోలీసులపై నీచమైన భాషలో గొడ్డలిపార్టీ నేతల హెచ్చరికలు
- ఆ పార్టీ గుర్తింపును ఈసీ రద్దు చేయాలి
- తల్లిని, చెల్లిని నిర్లక్ష్యం చేసి రోడ్డున పడేసిన జగన్‌కు నైతిక విలువల గురించి మాట్లాడే హక్కు ఉందా?
- ఎమ్మెల్సీ వర్ల రామయ్య ధ్వజం

అమరావతి (చైతన్యరథం): నైతిక విలువలు ఏమాత్రం లేని ఒక రాజకీయ పార్టీకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వహిస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎమ్మెల్సీ వర్ల రామయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయం అంటే ప్రజాసేవ, సమాజంలో నైతిక విలువలను కాపాడటం అన్నారు. అందరినీ సమాన దృష్టితో చూస్తూ రామరాజ్యాన్ని, ప్రజా రాజ్యాన్ని తీసుకురావడానికి, స్వాతంత్ర్య ఫలాలను ప్రతి పేదవాడికీ అందించడానికి రాజకీయ పార్టీలను స్థాపిస్తారు. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరు చూస్తే ప్రజాసేవ కోసం పెట్టిన పార్టీలా లేదు. రాష్ట్రంలోని ఫ్యాక్షనిస్టులు, అసాంఘిక శక్తులు, సంఘ వ్యతిరేక శక్తులన్నీ ఒకే గూటికి చేరి నడుపుతున్న ముఠాలా తయారైందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనను, ఆయన నైజాన్ని ప్రజలు స్పష్టంగా గమనించారు. ఆయన అరాచకాలను భరించలేకే ఎన్నికల్లో 'మాకొద్దు బాబోయ్ ఈ పాలన' అని ప్రజలు తిరస్కరించి, కేవలం 11 సీట్లకే పరిమితం చేశారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారు. ఈ చేదు నిజం రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అర్థమైనా, ఒక్క జగన్ రెడ్డికి మాత్రం ఇంకా బోధపడటం లేదు. ప్రజలు తమను తిరస్కరించినప్పుడు, తమ పాలనా విధానం ఎందుకు నచ్చలేదో ఆత్మపరిశీలన చేసుకుని పంథా మార్చుకోవాల్సింది పోయి, జగన్ మరింత బరితెగించి వ్యవహరిస్తున్నారు. గతంలో కంటే దారుణంగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా ఇంకా అహంకారంతో మాట్లాడితే ప్రజలు మరింతగా బుద్ధి చెబుతారని వర్ల రామయ్య హెచ్చరించారు.

అరాచక ముఠాను ఏ సభ్య సమాజమూ ఆదరించదు

వ్యవస్థలపై దాడులు చేస్తూ, రాజ్యాంగాన్ని ఎగతాళి చేస్తూ సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేయడమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నైజమని మండిపడ్డారు. వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ శైలే ప్రజాస్వామ్యాన్ని కించపరచడం, వ్యవస్థలను బెదిరించడం. అన్నారు. సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ, రాజకీయ వ్యవస్థలే తలదించుకునేలా వ్యవహరించడం వారికి అలవాటైపోయింది. వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుల మానసిక స్థితి ఎంత దారుణంగా దిగజారిపోయిందో వారి మాటలే నిరూపిస్తున్నాయి. మాకు ఎదురుతిరిగిన వాళ్ళు చనిపోయి సమాధుల్లో ఉన్నా సరే, మేము అధికారంలోకి వచ్చాక ఆ బొందల నుంచి బయటకు తీసి మళ్లీ చంపుతాం.. అని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతున్నారు. ఈ పిచ్చి వాగుడు ఏంటి? ఇది ఫ్యాక్షనిస్టులు, గజదొంగలు, అంతర్జాతీయ టెర్రరిస్టుల కంటే ఘోరమైన వికృత ఆలోచన కాదా? జగన్ పార్టీ నాయకుల మానసిక రోగానికి ఇదేనా నిదర్శనం? మీ స్టైల్ ఇదేనని ప్రజలకు చాటిచెప్పాలనుకుంటున్నారా? 2029లో నేను బతికుంటే పోలీసుల కళ్లలో నుంచి రక్తం కారిస్తా" అని రాచమల్లు పచ్చిగా బెదిరిస్తున్నారు. యూనిఫాంలో ఉన్న రక్షక భటులపై ఇంతటి కక్షపూరిత భాషను ఎలా ఉపయోగిస్తారు? పోలీసుల విధులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే పై అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు, ఎన్నికల సంఘం ఉంది, న్యాయస్థానాలు ఉన్నాయి. చట్టపరమైన మార్గాలను వదిలేసి, పోలీసులను రక్తమోడిస్తామని హెచ్చరించడం ఏ రకమైన రాజకీయం? ఇలాంటి అరాచక, హింసాత్మక భావజాలం ఉన్న పార్టీని ఏ సభ్య సమాజం కూడా ఆదరించదు. మీ నాయకులు మాట్లాడుతున్న బూతులను, చేస్తున్న బెదిరింపులను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఇప్పటికైనా మీ మానసిక స్థితిని, మీ పార్టీ నేతల అహంకార ధోరణిని మార్చుకోకపోతే ప్రజలు మిమ్మల్ని రాజకీయంగా మరింత అగాధంలోకి నెట్టడం ఖాయమని వర్ల రామయ్య స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు

మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. రౌడీలు, ఫ్యాక్షనిస్టుల భాషలో మాట్లాడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇలాంటి నేరపూరిత మనస్తత్వం ఉన్న వ్యక్తి పార్టీ అధ్యక్షుడిగా ఉండే అర్హతే లేదని ఆయన స్పష్టం చేశారు. మొన్న పులివెందుల వెళ్లిన జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పోలింగ్ రోజు నేను స్వయంగా వస్తా, తోడుగా ఉంటా, చేతులు మడుస్తా అని మాట్లాడారు. చేతులు మడవటం అంటే ఏంటి? రౌడీయిజం చేస్తారా? ఎదురు తిరిగిన వారిని నరికేస్తారా? ఓటు వేయకపోతే ప్రజల్ని చంపేస్తారా? ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి మాట్లాడే భాషేనా ఇది? ఈ అరాచక భాష మాట్లాడే వ్యక్తి ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉండటానికి ఏమాత్రం అర్హుడు కాదు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఇలాంటి భాష మాట్లాడే వ్యక్తిని, ఆయన పార్టీని ఒక రాజకీయ పక్షంగా కొనసాగనివ్వవచ్చా అని కేంద్ర ఎన్నికల సంఘాన్ని నేరుగా ప్రశ్నిస్తున్నాను. మరోపక్క వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి.. పోలీసులు పాపిష్టి పనులు చేస్తున్నారని, తాము అధికారంలోకి వస్తే పోలీసులనే పరిగెత్తిస్తామని బెదిరిస్తున్నారు. చట్టసభల్లో ఉండి చట్టాలు చేయాల్సిన వ్యక్తులు బాహాటంగా పోలీసు వ్యవస్థను బ్లాక్‌మెయిల్ చేయడం, బెదిరింపులకు దిగడం హేయమైన చర్య. వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇప్పుడు ఎక్కడున్నారో జగన్మోహన్ రెడ్డి సమాధానం చెప్పాలి. ఒళ్లు కొవ్వెక్కి పోలీసులపై బండబూతులు తిట్టి, వ్యవస్థలను కించపరిచి, ఇప్పుడు కేసులు పెట్టగానే భయపడి రాజస్థాన్ ఎడారుల్లోకి ఎందుకు పారిపోయారు? మీ నాయకులకు ఈ దుర్గతి ఎందుకు పట్టింది? మాజీ మంత్రి ఆర్కే రోజా ఖాకీ యూనిఫాం వేసుకున్న పోలీసులనుద్దేశించి అత్యంత హేయంగా మాట్లాడుతున్నారు. ఖాకీ బట్టలు తీసేసి లంగాలు కట్టుకోండి.. లంగా పోలీసులు అంటూ అసభ్యకర పదజాలంతో రక్షక భటులను అవమానించలేదా? ఈ వ్యాఖ్యలు ఏ సంస్కృతికి నిదర్శనం? పార్టీ అధ్యక్షుడైన జగన్మోహన్ రెడ్డి తానే స్వయంగా 'చేతులు మడుస్తా' అని వీధి రౌడీలా మాట్లాడుతుంటే, ఆయన పార్టీ మరింత బరితెగించి వాగుతున్నారు. వ్యవస్థలపై దాడులు చేస్తూ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటామని ప్రగల్భాలు పలుకుతున్న ఈ ముఠాను రాజకీయ పార్టీ అని ఎలా అంటారు? ప్రజలు ఈ అరాచక మూకలను శాశ్వతంగా తిరస్కరించడం ఖాయమని వర్ల రామయ్య ధ్వజమెత్తారు.

వైసీపీ.. అసాంఘిక శక్తులు, ఫ్యాక్షనిస్టుల రౌడీ మూక

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది రాజకీయ పార్టీ కాదని, అది అసాంఘిక శక్తులు, ఫ్యాక్షనిస్టులతో కూడిన ఒక రౌడీ మూక అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ నాయకులు నిత్యం చేస్తున్న అరాచక వ్యాఖ్యలు, బెదిరింపులను సుమోటోగా స్వీకరించి కేంద్ర ఎన్నికల సంఘం వెంటనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆయన పార్టీ నేతలు మాట్లాడిన వీడియోలు, ప్రెస్ క్లిప్పింగులను పరిశీలించండి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థలను బహిరంగంగా కాలరాస్తున్న ఇలాంటి అరాచక శక్తులకు రాజకీయ పార్టీగా కొనసాగే అర్హత లేదు. వెంటనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తింపును రద్దు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఈసీని కోరుతున్నాం. ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగే నైతిక హక్కు వైఎస్సార్ కాంగ్రెస్‌కు ఏమాత్రం లేదు. ఇన్ని అరాచకాలు చేస్తూ, మళ్లీ రెండేళ్లు ఆగండి.. మనమే అధికారంలోకి వస్తాం.. అని జగన్ పగటి కలలు కంటున్నారు. ప్రజలు మళ్లీ మిమ్మల్ని తెచ్చుకుని కొరివితో తల గోక్కుంటారా? కన్నతల్లి, తోడబుట్టిన చెల్లి, సొంత పిన్ని, పిన్ని కూతురి పట్ల మీరు వ్యవహరించిన తీరును రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదు. దారుణ హత్యకు గురైన బాబాయి వైఎస్ వివేకానంద రెడ్డికి మీరు పట్టించిన గతిని జనం గమనించలేదా? మీ ఐదేళ్ల పాలనలో సరఫరా చేసిన కల్తీ మద్యంతో వేలమంది ప్రాణాలు కోల్పోయారు. రూ.3,500 కోట్ల మద్యం కుంభకోణంలో నిండా మునిగారు. పవిత్రమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసిన పాపం మీది కాదా? మీ స్వార్థం కోసం సీనియర్ ఐఏఎస్ అధికారి ధనుంజయ రెడ్డి, మీ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, కసిరెడ్డి, మిథున్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, సత్యప్రసాద్, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు జైలు పాలవ్వడానికి మీ అరాచక విధానాలు కారణం కాదా? వాళ్లందరూ జైలు కూడు తినడానికి మీరు బాధ్యులు కాదా? నైతిక విలువలు పాటించని జగన్మోహన్ రెడ్డి రాజకీయ నాయకుడు కానే కాదు. ఆయన ఒక రౌడీ ముఠా నాయకుడు మాత్రమే. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి మాటతీరును, ఆయన పార్టీ నేతల బెదిరింపులను, వారి నేరపూరిత మనస్తత్వాన్ని నిశితంగా గమనించాలి. ఈ అసాంఘిక ముఠాకు ప్రజాక్షేత్రంలో శాశ్వతంగా స్థానం లేకుండా చేయాలని వర్ల రామయ్య పిలుపు ఇచ్చారు.



పురపోరులో ముగిసిన ప్రచార పర్వం

- **కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా చివరి రోజు మంత్రి నారాయణ ముమ్మర ప్రచారం**
- **అభివృద్ధి కొనసాగాలంటే కూటమిని గెలిపించాలని పిలుపు**

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. చివరి రోజున శుక్రవారం మంత్రి పొంగూరు నారాయణ ప్రచారంలో మరింత దూకుడు ప్రదర్శించారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పావులు కదిపారు. ముఖ్యంగా బీజేపీ, జనసేన పోటీ చేస్తున్న డివిజన్లపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారంతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. సతీమణి రమాదేవి, అల్లుడు పునీత్‌తో కలిసి 21వ డివిజన్ సర్వేపల్లి కాలువ కట్టపై నిర్వహించిన ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన లభించింది.

పట్టాలిచ్చిన మంత్రికి ఘన స్వాగతం

సర్వేపల్లి కాలువ కట్ట నివాసితులకు ఏళ్ల తరబడి వేధిస్తున్న ఇళ్ల సమస్యకు పరిష్కారం చూపుతూ శాశ్వత ఇంటి పట్టాలు మంజూరు చేయించిన మంత్రి నారాయణకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. రహదారిపై పూలు పరిచి కృతజ్ఞత చాటుకున్నారు. మహిళలు మంత్రి దంపతులకు గుమ్మడికాయతో దిష్టి తీసి, మంగళహారతులు ఇచ్చారు. పట్టాల రూపంలో తమ నివాసాలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ స్పందనను అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల్లో లభిస్తున్న ఆదరణగా కూటమి నేతలు అభివర్ణించారు.

బీజేపీ, జనసేన అభ్యర్థుల గెలుపుపై గురి

చివరి రోజు ప్రచారంలో భాగంగా 68వ డివిజన్‌తో పాటు బీజేపీ అభ్యర్థి బరిలో ఉన్న 13వ డివిజన్‌లో అభ్యర్థులతో కలిసి మంత్రి కుటుంబం రోడ్‌షోలు నిర్వహించింది. జనసేన అభ్యర్థి గుణుకుల విజయలక్ష్మి, బీజేపీ అభ్యర్థి కావ్య, టీడీపీ అభ్యర్థి శైలజతో పాటు మేయర్ అభ్యర్థి రూప్‌కుమార్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని నారాయణ కోరారు. కూటమి ధర్మంలో భాగంగా మిత్రపక్షాల అభ్యర్థుల విజయానికి మంత్రి స్వయంగా ప్రచారం చేయడం చివరి రోజు కార్యక్రమాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

అభివృద్ధి పనులపై నారాయణ వివరణ

నెల్లూరులో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ మంత్రి నారాయణ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. 2014లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, మంచినీటి ప్రాజెక్టుల కోసం రూ.1,100 కోట్లు తీసుకొచ్చామని, రూ.940 కోట్లతో 90 శాతం పనులు పూర్తి చేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మిగిలిన పనులు పూర్తి చేయకపోవడంతో రూ.160 కోట్ల నిధులు వెనక్కి వెళ్లిపోయాయని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచి పోయిన పనులను తిరిగి ప్రారంభించామని చెప్పారు.

భగత్‌సింగ్ కాలనీ, సర్వేపల్లి కాలువ కట్ట ప్రాంతాల ప్రజల దీర్ఘకాలిక నివాస సమస్యలను పరిష్కరించామని పేర్కొన్నారు. ఇప్పటికే 2,600 శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేశామని, మరో 4,500 పట్టాలను సంక్రాంతి నాటికి అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన నివాస ధ్రువీకరణ పత్రాలకు, తమ ప్రభుత్వం అందించిన చట్టబద్ధమైన శాశ్వత పట్టాలకు తేడా ఉందని నారాయణ వివరించారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మవద్దని, చెప్పిన పనులను చేసి చూపిస్తున్నా మని పేర్కొన్నారు. నగరంలో అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగాలంటే కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లలో కూటమి అభ్యర్థులను, మేయర్‌గా రూప్‌కుమార్ యాదవ్‌ను ఆశీర్వదించాలని కోరారు.

అభివృద్ధికి మరో అవకాశం ఇవ్వండి: రూప్‌కుమార్

మంత్రి నారాయణ నాయకత్వంలో నెల్లూరు నగరం ఎన్నడూ లేనంతగా అభివృద్ధి చెందుతోందని మేయర్ అభ్యర్థి రూప్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రోడ్లు, సైడ్ కాలువల పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తున్నారని తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేస్తూ దోమల సమస్యను తగ్గించి నగరాన్ని మెరుగైన వాతావరణంతో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.

నారాయణ మద్దతుతో ప్రజల్లోకి వెళుతున్న కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపిస్తే నగర అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తామని రూప్‌కుమార్ హామీ ఇచ్చారు. నవంబర్ 1న జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఇది రాజకీయాలు చేసే సమయమా?

- **విపత్తుల సమయంలోనూ వైసీపీ దిగజారుడు మాటలు**
- **క్షేత్రస్థాయి పర్యటనలతో బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా**
- **కళ్లుండీ చూడలేని కబోధుల్లా జగన్, బొత్స ప్రేలాపనలు**
- **టీడీపీ నేత ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ**

అమరావతి (చైతన్యరథం): తుఫాన్ల వంటి తీవ్ర ప్రకృతి విపత్తు సమయంలో కూడా వైసీపీ నేతలు దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అర్నబ్ తుఫాను విపత్తును రాజకీయం చేస్తూ వైసీపీ నేతలు మాట్లాడటం దారుణమని, ఇది రాజకీయాలు చేసే సమయం కాదని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు పడుతుంటే, వారికి అండగా నిలవాల్సింది పోయి జగన్మోహన్ రెడ్డి, బొత్స సత్యనారాయణ ఇటువంటి నీచ రాజకీయాలకు పాల్పడటం గర్హనీయమని మండిపడ్డారు. గతంలో హుద్‌హుద్, తిత్లీ వంటి పెను తుఫాన్‌లు రాష్ట్రాన్ని తాకినప్పుడు చంద్రబాబు నాయుడు ఎలా స్పందించారో రాష్ట్ర ప్రజలందరికీ గుర్తుంది. ముఖ్యంగా హుద్‌హుద్ సమయంలో విశాఖపట్నం నగరం అతలాకుతలమైతే, ముఖ్యమంత్రి కార్యాలయాన్నే అక్కడికి తరలించి, విశాఖనే ఒక మినీ సెక్రటేరియట్‌గా మార్చి అక్కడే బస వేశారు. ఒక ముఖ్యమంత్రిలా కాకుండా ఒక సామాన్య సేవకుడిలా క్షేత్రస్థాయిలో నిలబడి సహాయక చర్యలు పర్యవేక్షించారు. ప్రతి అపార్ట్‌మెంట్ నుంచి పేదవాడి గుడిసె దాకా విద్యుత్ పునరుద్ధరణ, తాగునీటి సరఫరా, చిన్నారులకు పాలు, బ్రెడ్, భోజన సదుపాయాలు, నిత్యావసరాలు, కూరగాయలను గంటల వ్యవధిలోనే అందించిన ఘనత చంద్రబాబు నాయుడుది. యావత్ యంత్రాంగాన్ని కదిలించి విశాఖను అత్యంత వేగంగా సాధారణ స్థితికి తెచ్చారు.

చంద్రబాబు పడిన కష్టాన్ని, చూపిన నిబద్ధతను విశాఖ ప్రజలు కళ్లారా చూశారు. 'ఇలాంటి ముఖ్యమంత్రి మళ్లీ దొరకడు' అని ఆ రోజు విశాఖ ప్రజలు కొనియాడారు; ఆ అభిమానాన్ని ఎన్నికల్లో సైతం స్పష్టంగా చాటిచెప్పారు. అమలాపురం, కోనసీమ ప్రాంతాల్లో విపత్తులు సంభవించినప్పుడు కూడా ఇదే రీతిలో యుద్ధప్రాతిపదికన ప్రజలను ఆదుకున్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను గాలికొదిలేసి రాజకీయ లబ్ధి కోసం పాకులాడటం వైసీపీ నాయకుల నైజమని, ఇప్పటికైనా బురదజల్లే రాజకీయాలు ఆపి బాధితులకు తోడ్పడేలా వ్యవహరించాలని వర్మ హితవు పలికారు.

జగన్‌లా హెలికాప్టర్‌లో చక్కర్లు కొట్టలేదు..

తుఫాన్ వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం తీసుకుంటున్న సహాయక చర్యలు, ముందస్తు ప్రణాళికలు వైసీపీ నేతలకు కళ్లకు కనిపించడం లేదా అని వర్మ ఘాటుగా ప్రశ్నించారు. విపత్తును ముందే పసిగట్టి నష్ట తీవ్రతను తగ్గించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనిచేసిందని ఆయన స్పష్టం చేశారు. తుఫాన్ హెచ్చరికలు వచ్చిన వెంటనే సుమారు 40 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులతో నిరంతరం టెలీకాన్ఫరెన్స్‌లు నిర్వహించి సీఎం అప్రమత్తం చేశారు. ప్రాజెక్టుల వద్ద నీటిమట్టాలు, ఇరిగేషన్ విభాగం సన్నద్ధత, సముద్ర తీర ప్రాంతాల్లో ముప్పును ముందుగానే అంచనా వేసి రికార్డు స్థాయిలో 84 వేల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రాణనష్టం జరగకుండా కాపాడారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన తుఫాను షెల్టర్లే ఈరోజు వేలాది మంది ప్రాణాలను నిలబెట్టాయి. ఎక్కడికక్కడ నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను సరిచేయడానికి ఇతర రాష్ట్రాల నుంచి కూడా యుద్ధప్రాతిపదికన పోల్స్ తెప్పించి గంటల వ్యవధిలోనే విద్యుత్‌ను పునరుద్ధరిస్తున్నారు. నష్ట తీవ్రతను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు లేఖ రాయగా, వెంటనే కేంద్ర బృందాలు కూడా పరిశీలనకు వస్తున్నాయి. గతంలో జగన్మోహన్ రెడ్డిలా హెలికాప్టర్‌లో గాల్లో తిరగడం చంద్రబాబు నాయుడు నైజం కాదు. ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించి, నష్టపోయిన రైతులు, మత్స్యకారులతో మాట్లాడి భరోసా కల్పించారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టింది. బాధితులకు ఎలాంటి లోటు రాకుండా ప్రతి కుటుంబానికి తక్షణ సహాయంగా 20 కేజీల బియ్యం, కందిపప్పు, వంటనూనె, ఉల్లిపాయలు, బంగాళదుంపలు, కేజీ పంచదారతో కూడిన నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నారు. తీవ్ర కోతకు గురవుతున్న ఉప్పాడ ప్రాంత రక్షణకు 2014-19లోనే చర్యలు ప్రారంభమయ్యాయి. కాన్పూర్ ఐఐటీ నిపుణులతో అధ్యయనం చేయించి, విపత్తుల నిర్వహణ నిధులతో రక్షణ గట్టు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాం. ఈరోజు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఉప్పాడకు శాశ్వత రక్షణ కల్పించేలా కట్టుబడి ఉంది. తుఫాన్ సమయంలో పేదవాడిని, మత్స్యకారులను కంటికి రెప్పలా కాపాడుతున్న కూటమి ప్రభుత్వ పనితీరు ప్రజలందరికీ స్పష్టంగా కనిపిస్తోందని, నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని వర్మ హితవు పలికారు.

కళ్లుండీ చూడలేని స్థితిలో వైసీపీ నేతలు

రాష్ట్రంలో అర్నబ్ తుఫాన్ సహాయక చర్యలు మెరుపువేగంతో సాగుతుంటే, అది చూసి ఓర్వలేక వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, జగన్మోహన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని వర్మ మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల గుండెల్లో ఉందని, తమకు రాజకీయాలతో పనిలేదని ఆయన స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో హైవేపై ఒక్క చెట్టు కూలితే ట్రాఫిక్ క్లియర్ చేయడానికి వారం రోజులు పట్టేది. కానీ ఈరోజు కూటమి ప్రభుత్వంలో చెట్టు పడితే అరగంటలో తొలగిస్తున్నారు, కరెంట్ స్తంభం విరిగితే గంటలోనే కొత్తది వేసి విద్యుత్ పునరుద్ధరిస్తున్నారు. అధికారులతో పాటు 'తెలుగు సైన్యం'లా టీడీపీ కార్యకర్తలు, కూటమి నేతలు క్షేత్రస్థాయిలో ఉండి బాధితులకు అండగా నిలుస్తున్నారు. 2019 గోదావరి-కృష్ణా వరదలు, 2020 తుఫాను, 2021 రాయలసీమ వరదలు, 2022 గోదావరి రికార్డు వరదలు, 2023 మిచౌంగ్ తుఫాను సమయాల్లో జగన్ చేసిందేమిటి? హెలికాప్టర్‌లో గాల్లో చక్కర్లు కొట్టడం తప్ప ఏనాడైనా క్షేత్రస్థాయికి వచ్చి పేదవాడిని అండగా నిలిచారా? నష్టపోయిన రైతులకు, మత్స్యకారులకు కనీసం కేజీ బియ్యం అయినా సకాలంలో అందించారా? తుఫాన్ తీవ్రతను సైతం లెక్కచేయకుండా సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా కోనసీమ, అమలాపురం తదితర ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. కష్టం వచ్చినప్పుడు ఒక పేదవాడి ఇంటికి వెళ్లి 'నేనున్నాను' అని ధైర్యం చెప్పడమే అసలైన రాజధర్మం. ఆ బాధ్యతను ఈ రోజు సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటూ అన్నదాతలకు, పేద ప్రజలకు అన్ని విధాలా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారు. గతంలో ఒకటో తారీఖున అందరికీ పెన్షన్ ఇవ్వలేని అసమర్థ పాలన చూశాం. కానీ ఇంతటి పెను విపత్తు సమయంలోనూ పెన్షన్ దారులకు, అన్నదాతలకు రూ.7,000 కోట్ల సాయాన్ని కూడా నిరాటంకంగా అందించాం. పేదలు, రైతాంగం పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. సీఎం చంద్రబాబు రాత్రింబవళ్లు నిద్ర లేకుండా కంట్రోల్ రూమ్ నుంచి క్షణక్షణం పర్యవేక్షిస్తూ, ఎక్కడా చిన్న సమస్య తలెత్తకుండా అధికారులను నడిపిస్తున్నారు. ఇంతవరకు రాష్ట్రంలో ఎక్కడా ప్రభుత్వం నుంచి సాయం అందలేదనే చిన్న ఫిర్యాదు కూడా రాలేదు. చూపించడానికి తప్పులు దొరక్క అసూయతో బురదజల్లే ప్రయత్నాలను వైసీపీ నాయకులు మానుకోవాలని, వాస్తవాలను కళ్లతో చూసి ముఖ్యమంత్రి పడుతున్న కష్టాన్ని గుర్తించాలని వర్మ హితవు పలికారు. ఎక్కడైనా లోపం ఉంటే నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలే తప్ప, విపత్తు వేళ చిల్లర రాజకీయాలు చేయడం తగదని హెచ్చరించారు.

జీవీఎంసీ ఎన్నికల్లో కూటమిని గెలిపించండి

- విశాఖ నగర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం
- దేశంలోనే నెంబర్ వన్ నగరంగా తీర్చిదిద్దుతున్న సీఎం చంద్రబాబు
- గొడ్డలి పార్టీ అభివృద్ధికి అవరోధం
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

విశాఖపట్నం (చైతన్యరథం): జీవీఎంసీ ఎన్నికల్లో కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విశాఖ ప్రజలను జిల్లా ఇన్చార్జి మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు. నవంబర్ 1 తేదీన జరగనున్న జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో దందాలు దౌర్జన్యాలు, భూ కబ్జాలు తప్ప విశాఖ నగరానికి జగన్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. కూటమి రెండున్నరేళ్ల పాలనలోనే విశాఖ నగరానికి ప్రతిష్ఠాత్మక సంస్థ గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలు, పెట్టుబడులు తీసుకువచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ విశాఖను ఐటీ హబ్ గా దేశంలోనే నెం.1 సిటీగా తీర్చిదిద్దుతున్నారన్నారు. విశాఖ నగరంలో 28,500 మంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి పేదల సొంతింటి కల నిజం చేశామన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల కల విశాఖ రైల్వే జోన్ సాధించామని, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందన్నారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉమ్మడి విశాఖ జిల్లాకు నీరు అందించామన్నారు. పెట్టుబడులు ఆకర్షించేందుకు పార్ట్నర్‌షిప్ సమ్మిట్ నిర్వహించామని, యోగాంధ్ర వంటి భారీ కార్యక్రమాల నిర్వహణతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖ ఖ్యాతి మరింత పెంచామని తెలిపారు. కూటమి పాలనలో నగరంలో వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. అభివృద్ధిని ఆదరించే మనస్తత్వం ఉన్న విశాఖ నగర ప్రజలు మరోసారి జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి నగర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి డా. స్వామి కోరారు.

ఇంటింటికీ సంక్షేమం.. ప్రతి ఒక్కరికీ భరోసా

- ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం
- మేలు చేసేవారికి అండగా నిలబడటం అందరి బాధ్యత
- స్థానిక ఎన్నికల్లో కూటమిని నిండుమనసుతో ఆశీర్వదించాలి
- ఏపీ సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య

అమరావతి (చైతన్యరథం): ప్రజాస్వామ్య పండుగలాంటి స్థానిక ఎన్నికల్లో పేద వర్గాల అభ్యున్నతిని కాంక్షిస్తూ కూటమి ప్రభుత్వాన్ని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని ఏపీ సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నవంబర్ ఒకటో తేదీన రాష్ట్రంలోని 17 నగర పాలక సంస్థలు (కార్పొరేషన్లు), 87 పురపాలక సంఘాలు (మున్సిపాలిటీలు), 10 నగర పంచాయతీలకు ఎన్నికలు జరగబోతున్నాయన్నారు. ఆ వెంటనే వచ్చే నెల 5వ తేదీన గ్రామీణ ప్రజాస్వామ్య పండుగైన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఓటర్లు తమ భవిష్యత్తుతో పాటు, రాష్ట్ర తలరాతను నిర్దేశించే అత్యంత కీలకమైన సమయం ఇది. అణగారిన, వివక్షకు గురైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన అతి శక్తివంతమైన ఆయుధం 'ఓటు హక్కు'. ఆ రాజ్యాంగ స్ఫూర్తిని దృష్టిలో ఉంచుకుని, ఎవరు మనకు మేలు చేశారు? ఎవరు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు? అనే విచక్షణతో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. సమాజంలో మంచిని గుర్తించి నిలబడటమే విజ్ఞతకు నిదర్శనం. చెప్పాం.. చేస్తున్నాం నినాదంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తోంది. ఎన్నికల వేళ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వకుండా, "చెప్పాం - చేస్తున్నాం" అనే నిబద్ధతతో, హృదయపూర్వకమైన బాధ్యతతో పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పాలన సాగిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సోదర సోదరీమణులు, పెద్దలు, మేధావులందరూ వాస్తవాలను గమనించి, కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలనకు అండగా నిలవాలని, స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని బాలకోటయ్య విజ్ఞప్తి చేశారు.

సంక్షేమం, అభివృద్ధి గుర్తించి ఓటేయండి

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సమష్టి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల నాలుగు నెలల కాలంలోనే సరికొత్త చరిత్ర సృష్టించిందని బాలకోటయ్య స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వ ప్రగతిని వివరిస్తూ, గత పాలకుల వైఫల్యాలను ఎండగట్టారు. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. సూపర్ సిక్స్' పథకాల ద్వారా నేరుగా పేద ప్రజలకు రూ. 1,50,000 కోట్ల మేర లబ్ధి చేకూర్చాం. రూ. 26 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించి, యువత కోసం 20 లక్షల ఉద్యోగ అవకాశాలకు రంగం సిద్ధం చేశాం. విశాఖలో ఉత్తరాంధ్రుల కలగా మారిన రూ. 50,000 కోట్ల భారీ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు దిశగా అడుగులు పడ్డాయి. బీసీలకు 30 శాతానికి పైగా రిజర్వేషన్లు కల్పించడంతో పాటు ఎస్సీ వర్గీకరణను అత్యంత సామరస్యంగా పూర్తి చేశాం. గిరిజనులకు మెరుగైన రిజర్వేషన్లు, మైనారిటీలకు 10 మున్సిపల్ చైర్మన్ పదవులు, మహిళలకు స్థానిక సంస్థల్లో 60% మేయర్లు, మున్సిపల్ చైర్మన్ పదవులిచ్చి గౌరవించాం. గతంలో నాశనమైన అమరావతిని నేడు ప్రపంచం గర్వించే స్థాయికి తీసుకెళ్తున్నాం. క్వాంటమ్ వ్యా, బిట్స్ పిలానీ లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు వస్తున్నాయి. దేశంలో 29 రాష్ట్రాల్లో ఎక్కడికి వెళ్లినా, విదేశాలకు వెళ్లినా "మాకూ ఒక రాజధాని ఉంది, అదే ఆంధ్రుల అమరావతి" అని ప్రతి తెలుగోడు తలెత్తుకునేలా చేశాం. భోగాపురం ఎయిర్‌పోర్టు, పోలవరం పనులు, నదుల అనుసంధానం, జలజీవన్ మిషన్ ద్వారా రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నిలుపుతున్నాం. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడవిబాట పట్టి స్వయంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గతంలో పెన్షన్ రూ. 1,000 పెంచడానికి ఐదేళ్లు ఊరించి, ఏడాదికి రూ. 250 చొప్పున పెంచారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకే విడతలో పింఛనును రూ. 4,000 చేసింది. కేవలం 27 నెలల్లో 90 శాతం హామీలను అమలు చేశాం. ప్రతి నెలా 1వ తారీఖున ఏకంగా రూ. 2,700 కోట్లు ఠంచనుగా పంపిణీ చేస్తున్నాం. ఒకటో తేదీ సెలవు వస్తే ముందు రోజే లబ్ధిదారులకు అందిస్తున్నాం. ఒక్క పెన్షన్ల కోసమే ఇప్పటివరకు రూ. 70 వేల కోట్లు ఖర్చు చేశాం. ముఖ్యమంత్రి స్వయంగా పేదల ఇళ్లకు వెళ్లి, టీ తాగి, వారి కష్టాలు తెలుసుకుంటూ పింఛన్లు అందజేస్తున్నారు. కానీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం చేతులు మడతపెడుతూ.. పేదలకు ఇచ్చే రూ. 4,000 పెన్షన్లను "సెనక్కాయలు, బఠానీలు" అంటూ చులకనగా మాట్లాడటం ఆయన అహంకారానికి, పేదల పట్ల ఉన్న చిన్నచూపుకు నిదర్శనం. గత వైకాపా పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. రోడ్లపై ఆర్తనాదాలు, మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను చిత్రహింసలు పెట్టడం, పోలీస్ స్టేషన్లలో దళితులకు శిరోముండనాలు చేయడం చూశాం. అబ్దుల్ సలాం కుటుంబం మొత్తం కన్నీటితో ఆత్మహత్య చేసుకోవడం, అమర్నాథ్ గౌడ్ అనే బీసీ బాలుడిపై కిరోసిన్ పోసి సజీవ దహనం చేయడం లాంటి ఘోరాలు జరిగాయి. తాడేపల్లిలో ముఖ్యమంత్రి నివాసానికి సమీపంలోనే వరుడిని కట్టేసి నవవధువుపై అత్యాచారం జరిగినా నాటి ప్రభుత్వం స్పందించలేదు. చివరకు రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహం తల నరికినా, అంతర్వేదిలో రథం తగలబడినా నాటి మంత్రులు "ఏమైంది తేనెటీగలు కుడితే రథం కాలింది, రాముడి తల పోతే కొత్తది పెడతాం" అని దేవుడిని సైతం అవమానించారు. అలాంటి అరాచక, విధ్వంసకర పాలనను తుదముట్టించి.. నేడు సంక్షేమం, అభివృద్ధి, శాంతిభద్రతలతో సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రజా పాలనను మరింత బలోపేతం చేయాలని పోతుల బాలకోటయ్య కోరారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి విజయదుందుభి ఖాయం

వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి అహంకారానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓటుతోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాజ్యాంగబద్ధంగా దేశంలోని అన్ని రాష్ట్రాలూ నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే, జగన్ మాత్రం పేదలకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని సెనక్కాయలు, బఠానీలతో పోల్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. పేదలకు కడుపునిండా రూ. 5లకే భోజనం పెట్టే 'అన్న క్యాంటీన్ల'ను గత ప్రభుత్వం కక్షగట్టి మూసివేస్తే, కూటమి రాగానే రాష్ట్రవ్యాప్తంగా 273 క్యాంటీన్లను పునరుద్ధరించి ఇప్పటివరకు కోటి 60 లక్షల మంది ఆకలి తీర్చింది. యువగళం పాదయాత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి మంత్రి నారా లోకేష్ 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రూ. 29 లక్షల కోట్ల పెట్టుబడులతో ప్రాజెక్టులను పరుగులు పెట్టిస్తున్నారు. మొన్నటి 'అర్నబ్' తుఫాను వేళ ప్రజలంతా ఇళ్లల్లో ఉంటే.. సీఎం చంద్రబాబు నాయుడు మాత్రం క్షేత్రస్థాయికి వెళ్లి, గొడుగు పట్టుకుని వర్షంలో పంట పొలాలను పరిశీలించారు. ప్రతి గంటకూ అధికారులతో సమీక్షిస్తూ, కేంద్రంతో సంప్రదిస్తూ రాష్ట్రానికి రక్షణ కోటలా నిలిచారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగకూడదనే ఉద్దేశంతో వైసీపీ ఎన్నో కుట్రలకు పాల్పడింది. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ఏకంగా 62 పిటిషన్లు వేసి అడ్డుకోవాలని చూశారు. పుంగనూరు, రాయచోటి, పులివెందుల, దాచేపల్లి, మాచర్ల లాంటి ప్రాంతాల్లో కావాలని అలజడులు సృష్టించి ప్రభుత్వంపై, ఈసీపై బురదజల్లే ప్రయత్నం చేశారు. కానీ న్యాయస్థానాలు వైకాపా కుతంత్రాలను తోసిపుచ్చి, ఎన్నికలు సజావుగా నిర్వహించాలని తేల్చిచెప్పాయి. 2021 స్థానిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం పాల్పడిన అరాచకాలను జనం ఇప్పటికీ మర్చిపోలేదు. అప్పటి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్‌పై ఆర్డినెన్స్ తెచ్చి అర్ధాంతరంగా తొలగించారు. తన ప్రాణాలకు ముప్పు ఉందని ఆయన కేంద్రానికి లేఖ రాసే దుస్థితి కల్పించారు. ఏకగ్రీవాల పేరిట బలవంతపు నామినేషన్లు రద్దు చేయించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమ్మిగనూరు పరిధిలోని కొన్ని గ్రామాల్లో దశాబ్దాలుగా ఎన్నికలే లేకుండా నడిపించిన చరిత్ర వైకాపా నాయకులది. నేడు కూటమి హయాంలో ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా, పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తోంది. విశాఖ, విజయవాడ, గుంటూరు, తెనాలి, బాపట్ల, రాజమండ్రి సహా రాష్ట్రమంతటా వేలాదిగా నామినేషన్లు పడ్డాయి. వైకాపా నాయకులే స్వయంగా ఎన్నికలు అత్యంత శాంతియుతంగా జరుగుతున్నాయని అంగీకరిస్తున్నారు. పార్టీల గుర్తుల ప్రాతిపదికన జరుగుతున్న ఈ ఎన్నికల్లో సైకిల్, గాజు గ్లాస్, కమలం పార్టీల నాయకులు, శ్రేణులు పూర్తి సమన్వయంతో, సయోధ్యతో పనిచేసి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, జగన్ ఆడుతున్న నాటకాలకు తెరదించాలని బాలకోటయ్య పిలుపునిచ్చారు.

ఇది రాష్ట్ర భవిష్యత్తు కోసం వేసే ఓటు

స్థానిక సంస్థల ఎన్నికల్లో అక్కడక్కడా చిన్నపాటి మనస్పర్థలు, ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటన్నింటినీ పక్కనపెట్టి రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ ఎన్నికల్లో ప్రజలు వేసే ప్రతి ఓటూ కేవలం అభ్యర్థుల గెలుపు కోసమే కాదు; అది అమరావతి నిర్మాణం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం వేసే ఓటు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కష్టానికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్యాగానికి, మంత్రి లోకేష్ తపనకు ప్రజలు ఇచ్చే కొండంత అండ. మంత్రి లోకేష్ చొరవతో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ మెగా డీఎస్సీ ద్వారా 16,000 మంది నిరుద్యోగులకు ఉపాధ్యాయ కొలువులు కల్పించాం. మరో డీఎస్సీ ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. ఈ అభివృద్ధి ప్రస్థానం నిర్విరామంగా సాగాలంటే ప్రభుత్వానికి ప్రజల భరోసా అవసరం. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వాడే అప్రజాస్వామిక భాషను, బెదిరింపులను ప్రజలు గమనిస్తున్నారు. "చొక్కాలు మడతేస్తా, పులివెందులలో కొడితే దెబ్బ గుయ్యమనాలి" అంటూ అధికారులను, ప్రజలను బెదిరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందులలో ఇప్పటికే మెజారిటీ వార్డులు, 4 జెడ్పీటీసీ స్థానాలు కూటమి పక్షాన నిలిచాయి. ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి నామినేషన్లు వేశారు. మరి ఎవరికి దెబ్బ తగిలిందో జగన్ గమనించుకోవాలి. చొక్కాలు మడతపెడితేనో, లుంగీలు పైకెత్తి రౌడీయిజం ప్రదర్శిస్తేనో ప్రజాస్వామ్యం తలవంచదు. గతంలో తనను అక్రమంగా అరెస్టు చేసినప్పుడు కూడా చంద్రబాబు నాయుడు పోలీసులకు పూర్తిగా సహకరించారు తప్ప, 53 రోజుల జైలు జీవితంలో ఏనాడూ అధికారులపై రుసరుసలాడలేదు. ఒక యోధుడిలా నిలబడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే శిరోధార్యం. మేలు చేసిన వారిని గుర్తుపెట్టుకుని కృతజ్ఞత చూపించాల్సిన బాధ్యత మనపై ఉంది. కొన్ని నియోజకవర్గాల్లో స్థానిక నాయకత్వాల మధ్య చిన్నపాటి అభిప్రాయ భేదాలు ఉన్నా, కార్యకర్తలు వాటన్నింటినీ పక్కనపెట్టి సయోధ్యతో పనిచేయాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బడుగు బలహీన వర్గాలు, మేధావులు ఏకతాటిపై నిలిచి సైకిల్, గాజు గ్లాస్, కమలం గుర్తులకు ఓటు వేసి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి. ఈ కార్పొరేషన్స్, మున్సిపాలిటీ ఎన్నికలతో పాటు వచ్చే 5వ తేదీన జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ కూటమికి సంపూర్ణ మద్దతు తెలిపి, రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు రక్షణ కవచంగా నిలవాలని పోతుల బాలకోటయ్య పిలుపునిచ్చారు.

కూటమి ప్రభుత్వంలో..

ఇంటింటా సంక్షేమం.. ప్రతి ఒక్కరిలో ఆనందం

- రైతులకు, పేదలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం
- విపత్తు వేళ ప్రజల మధ్యే ముఖ్యమంత్రి చంద్రబాబు
- క్షేత్రస్థాయి పర్యటనలతో బాధితులకు భరోసా
- అధికార యంత్రాంగాన్ని భయపెట్టేలా జగన్ వ్యాఖ్యలు
- మాజీ మంత్రి దేవినేని ఉమా

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంలో ఇంటింటా సంక్షేమం, ప్రతి ఒక్కరిలో ఆనందం వెల్లివిరుస్తోందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విపత్తుల వేళ కూడా వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర రాజకీయాలు మానుకోలేదని విమర్శించారు. రాష్ట్రం నలుమూలల నుంచి నాయకులను పిలిపించి తుఫాన్ బాధితులు, రైతాంగం గురించి మాట్లాడతారని భావిస్తే, క్లిష్ట పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న అధికార యంత్రాంగాన్ని లక్ష్యంగా చేసుకుని తోలు ఒలుస్తా, తొక్క ఒలుస్తా అంటూ బెదిరింపు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. విధుల్లో ఉన్న అధికారులను భయపెట్టాలని, వారి మానసిక స్థైర్యాన్ని దెబ్బతీయాలని జగన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ నాయకులు ఇలాంటి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని అన్నారు. ఈ సమయంలో అన్నదాతకు అందరూ కొండంత అండగా నిలవాల్సిన అవసరం ఉందని దేవినేని ఉమా అన్నారు. అర్నబ్ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాత్రనకా, పగలనకా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని తెలిపారు. దాదాపు 40 వేల మంది అధికారులు, సిబ్బందిని రంగంలోకి దించి, తుఫాన్ ప్రభావం వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా, ఎవరికీ ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పారు. ఆర్టీజీఎస్, సచివాలయంలో పరిస్థితిని పర్యవేక్షించడమే కాకుండా స్వయంగా ఏరియల్ సర్వే నిర్వహిస్తూ జిల్లాల్లో పర్యటించారని వివరించారు. ముఖ్యమంత్రి స్వయంగా పొలాల్లోకి వెళ్లి రైతులకు మనోధైర్యం కల్పించారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులంతా రైతులకు సాయం అందించేందుకు పనిచేస్తున్నారని తెలిపారు. ఇలాంటి సమయంలో జగన్ కుట్ర రాజకీయాలకు తెరదించాలని హెచ్చరించారు.

తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న అరటి, కొబ్బరి, వరి, ఉద్యానవన పంటలను పరిశీలించారని, రైతుల పొలాల్లోకి వెళ్లి పంట నష్టాన్ని స్వయంగా చూశారని తెలిపారు. అధైర్యపడవద్దని, ప్రభుత్వం ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని ముఖ్యమంత్రి రైతులకు భరోసా ఇచ్చారన్నారు. తుఫాన్ ప్రభావం ప్రారంభమైన వెంటనే మరుసటి రోజే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు చంద్రబాబు లేఖలు రాసి, కేంద్ర బృందాలను రాష్ట్రానికి రప్పించారని దేవినేని ఉమా తెలిపారు. కొబ్బరి, వరి, అరటి, ఉద్యానవన పంటలు ఏ విధంగా దెబ్బతిన్నాయో క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను కేంద్ర బృందాలకు వివరించే ప్రయత్నం చేశారని చెప్పారు. ప్రాథమిక అంచనాల ప్రకారమే పంట నష్టం రూ.4,600 కోట్లు దాటిపోయిందని తెలిపారు. చేతికొచ్చిన వరి పంట కళ్ల ముందే దెబ్బతినడాన్ని చూసి ముఖ్యమంత్రి చలించిపోయారని, రైతులకు పెద్ద ఎత్తున సాయం అందించేందుకు కేంద్రానికి పరిస్థితిని వివరించారన్నారు. రైతులకు ఆర్థిక సాయం అందించడంతో పాటు వారిలో ధైర్యం నింపడం కూడా ముఖ్యమని చంద్రబాబు భావిస్తున్నారని చెప్పారు. తుఫాన్లు, వరదలు, కరువులు ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కావని, దేశంలోని అనేక రాష్ట్రాలు, ప్రపంచంలోని పలు ప్రాంతాలు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని దేవినేని ఉమా అన్నారు. గతంలో తమను విమర్శించిన పక్క రాష్ట్రాల నాయకులే ఇప్పుడు చంద్రబాబునాయుడు పనితీరును, ఆయన తీసుకొచ్చిన సాగునీటి పథకాల ప్రాధాన్యతను అంగీకరిస్తున్నారని చెప్పారు. కరువు వచ్చినా, వరద వచ్చినా, తుఫాన్ వచ్చినా ప్రజలను ఎలా ఆదుకోవాలో చంద్రబాబుకు తెలుసన్నారు.

క్షేత్రస్థాయికి వెళ్లి భరోసా

గతంలో తుఫాన్ వచ్చినప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి కనీసం పొలాల్లోకి కూడా దిగకుండా జాతీయ రహదారిపై పరదాలు, షామియానాలు ఏర్పాటు చేసుకుని నష్టపోయిన పంటలను పరిశీలించిన విషయాన్ని దేవినేని ఉమా గుర్తుచేశారు. పరదాల వెనుక నుంచి పాలన చేసిన వ్యక్తి ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రైతుల కష్టాలు, పంటలు, వరి, ఉద్యాన పంటల గురించి కనీస అవగాహన లేకుండా ప్రాజెక్టులు, నీళ్ల గురించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గతంలో పంట నష్టపరిహారం, బీమా సొమ్ము చెల్లించని పరిస్థితుల్లో చంద్రబాబునాయుడు శాసనసభలో స్పీకర్ ఎదుట నేలపై కూర్చొని వైసీపీ ప్రభుత్వాన్ని నిలదీశారని దేవినేని ఉమా తెలిపారు. చివరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి 24 గంటల్లోనే రైతులకు బీమా డబ్బులు చెల్లించేలా చేశారని చెప్పారు. అలాంటి చంద్రబాబుకు జగన్ నీతులు చెప్పడం, సుద్దులు చెప్పడం తగదన్నారు

యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ

తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న గ్రామాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిందని దేవినేని ఉమా చెప్పారు. దాదాపు 3,800 గ్రామాలకు వెంటనే విద్యుత్ సరఫరా అందించేందుకు సుమారు రెండు వేల మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. పక్క రాష్ట్రం నుంచి వెయ్యి మందిని తీసుకొచ్చారని, మరో రాష్ట్రం నుంచి ఇంకో వెయ్యి మందిని రప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఎక్కడికక్కడ విద్యుత్ సౌకర్యాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. సమాచార వ్యవస్థకు అంతరాయం కలగకుండా, అవసరమైన డీజిల్ తదితర ఏర్పాట్లు చేసుకుని కమ్యూనికేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సంస్థలకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

రైతులకు రూ.20 వేల ఆర్థిక సాయం

రైతులకు అండగా నిలిచేందుకు అన్నదాత సుఖీభవ పథకం కింద 47 లక్షల మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని దేవినేని ఉమా తెలిపారు. కేంద్రం వాటాతో కలిపి ఐదేళ్లలో రైతాంగానికి రూ.44,927 కోట్లు అందించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే నాలుగు విడతల్లో రూ.12,110 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 47 లక్షల మంది రైతులకు దాదాపు రూ.6,560 కోట్లు జమ చేసిందని తెలిపారు. గత ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం రైతులకు 80 శాతం ఎక్కువ సాయం అందిస్తోందని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో రైతుల కోసం రూ.13,300 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం దాదాపు రూ.32,800 కోట్లు ఖర్చు చేస్తోందని దేవినేని ఉమా వివరించారు.

పట్టిసీమతో కృష్ణా డెల్టాకు సాగునీరు

పట్టిసీమ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరిస్తూ.. ఈ ఏడాది ఇప్పటివరకు దాదాపు 66 టీఎంసీల పట్టిసీమ నీళ్లు వచ్చాయని, కృష్ణా డెల్టాలో ఏడు నుంచి ఎనిమిది లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేసుకున్నారని దేవినేని ఉమా తెలిపారు. పట్టిసీమ పంపులు పీకేస్తానని, ఆ ప్రాజెక్టు ఒట్టి సీమ అని జగన్ గతంలో వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. వేల కోట్లు ఖర్చు పెట్టడం దండగ అని, తాను అధికారంలోకి వస్తే పంపులు పీకేస్తానని చెప్పిన జగన్.. చివరకు తన హయాంలోనూ అదే పట్టిసీమ పంపులతో నీళ్లు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు.

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని కూడా జగన్ ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం చేసిందని దేవినేని ఉమా ఆరోపించారు. అదే పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ఇప్పుడు పిఠాపురం, జగ్గంపేట రైతాంగాన్ని, ఏలేరు రిజర్వాయర్ పరిధిలోని రైతులను కాపాడుతోందని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకెళ్లే పనులను కూడా చంద్రబాబునాయుడు చేపట్టారని, ఇటీవల అనకాపల్లి వద్ద ఆ నీటి విడుదల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారన్నారు.

చంద్రబాబు తీసుకొచ్చిన ఎత్తిపోతల పథకాలు, సాగునీటి పథకాల ప్రయోజనాలను పక్క రాష్ట్రాల నాయకులే అంగీకరిస్తుంటే, జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం తాడేపల్లి, బెంగళూరు ప్యాలెస్‌ల మధ్య తిరుగుతూ వాస్తవాలను అంగీకరించలేకపోతున్నారని విమర్శించారు.

రాయలసీమకు నీళ్లు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుదే

నీటి సంరక్షణ విషయంలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు రాయలసీమ రైతాంగానికి ఎంతో మేలు చేశాయని దేవినేని ఉమా అన్నారు. వచ్చిన కొద్దిపాటి నీటిని కూడా జాగ్రత్తగా వినియోగించుకుని హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తెలుగు గంగ పథకాల ద్వారా రాయలసీమ రైతాంగానికి నీళ్లు అందించారని తెలిపారు. కుప్పం చివరి వరకు, మడకశిర, హిందూపురం వరకు నీళ్లు తీసుకెళ్లారని చెప్పారు. జీడిపల్లి నుంచి అనంతపురం పట్టణానికి కృష్ణా జలాలు రావడం చంద్రబాబు దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని నిర్మించినప్పుడు తమను ఎగతాళి చేశారని, శ్రీశైలంలో నీటిమట్టం 800 అడుగులకు పడిపోయినా అందుబాటులో ఉన్న కొద్దిపాటి నీటిని ఎత్తిపోసి కృష్ణా కెనాల్, హంద్రీ-నీవా కాలువలకు నీళ్లు పంపించే అవకాశం కల్పించారని తెలిపారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌మోహన్‌రెడ్డి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాన్ని ఎప్పుడైనా చూశారా అని ప్రశ్నించారు. మల్యాల, పోతిరెడ్డిపాడు వద్ద నీటిమట్టాలు తగ్గినా ముచ్చుమర్రి ద్వారా రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు ఉమ్మడి జిల్లాలకు తాగునీటి సమస్య లేకుండా చేసే ప్రయత్నం జరిగిందని చెప్పారు. జగన్ ఐదేళ్ల పాలనలో దాన్ని పక్కన పెట్టేశారని విమర్శించారు. పల్నాడు జిల్లా వైకుంఠపురం వద్ద చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేసి రూ.3,500 కోట్లతో కృష్ణా నదిలో బ్యారేజీ పనులు ప్రారంభిస్తే జగన్ వాటిని నిలిపివేశారని దేవినేని ఉమా ఆరోపించారు. నకిరేకల్లు వద్ద ప్రారంభించిన కాలువ పనులను కూడా పక్కన పెట్టేశారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వేసిన పునాదులపైనే జగన్ ఐదేళ్లు నీళ్లు నడిపించారని, అప్పట్లో రూ.68 వేల కోట్లతో చేపట్టిన పనుల వల్లే ఆ ప్రయోజనం సాధ్యమైందని దేవినేని ఉమా చెప్పారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మరో రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తూ రాయలసీమలోని చివరి ప్రాంతాల వరకు నీళ్లు తీసుకెళ్తోందన్నారు.

రైతుల బకాయిలు చెల్లించిన కూటమి ప్రభుత్వం

జగన్ పాలనలో రైతుల ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని రెండో స్థానానికి తీసుకెళ్లారని దేవినేని ఉమా ఆరోపించారు. రాష్ట్రాన్ని దాదాపు రూ.10 లక్షల కోట్ల అప్పులపాలు చేయడంతో పాటు రైతులకు చెల్లించాల్సిన ధాన్యం బకాయిల్లో రూ.1,700 కోట్లు చెల్లించకుండా వెళ్లిపోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసిందని తెలిపారు. ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తూ రైతులకు అండగా నిలుస్తుంటే వైసీపీ నాయకులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. కందులు, మినుములు, టమాటా, పత్తి, పొగాకు, మామిడి, ఉల్లి, అరటి, చీనీ, తదితర పంటలకు మద్దతు ధర

(తరువాయి 12లో..)

చైతన్యరథం

కూటమికి ఓటేయండి..అభివృద్ధిలో భాగస్వామ్యులు కండి

- **నిడదవోలు ప్రజలకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపు**
- **చివరిరోజు అట్టహాసంగా కూటమి ఎన్నికల ప్రచారం**
- **వార్డుల్లో మంత్రి దుర్గేష్, టీడీపీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు విస్తృత పర్యటన**
- **ఇంటింటికీ వెళ్లి కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థన**

నిడదవోలు (చైతన్యరథం): మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో శుక్రవారం కూటమి శ్రేణులు నిర్వహించిన ఎన్నికల ప్రచారం జాతరను తలపించింది. మంత్రి కందుల దుర్గేష్, టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో నిడదవోలు క్యాంపు కార్యాలయం నుండి పట్టణంలోని 32 వార్డుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార రథంపై మంత్రి కందుల దుర్గేష్, శేషారావులు పర్యటిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. అంతకుముందు ఎన్నికల ప్రచారంలో భాగంగా 3, 5, 6, 7, 8, 9, 10, 13, 14, 15, 16, 21, 32 వార్డుల్లో మంత్రి దుర్గేష్, శేషారావులు స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ కూటమి అభ్యర్థులు గుడ్ల వెంకట నారాయణ(టీడీపీ), వంగా మాధవి (జనసేన), తురుగోపు సాగర్(జనసేన), గుర్రపు శాంతిశ్రీ (జనసేన), గంగుల వెంకట లక్ష్మి (జనసేన), అంగర లక్ష్మి (టీడీపీ), షకీనా అన్నారి బేగం (టీడీపీ), బయ్యా రామలక్ష్మి (జనసేన), బోజ కృష్ణ (టీడీపీ), కేదారిశెట్టి హారిక (జనసేన), బలిజేపల్లి వెంటక బదిరి లక్ష్మీ వైశాలి (బీజేపీ), అస్మత్ ప్రసన్న లక్ష్మి (టీడీపీ), బొల్లా శ్రీనివాస్ గౌడ్ (టీడీపీ) లను ప్రజలకు పరిచయం చేసి కూటమిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ప్రచార రథంపై నుండి మంత్రి దుర్గేష్ తనదైన శైలిలో ప్రజలను ఆకట్టుకున్నారు. మైకులో షాపుల పేర్లు, దుకాణాల్లో ఉన్న వ్యాపారులు, పౌరుల పేర్లను స్వయంగా చదువుతూ పేరుపేరునా పలకరించడం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. కూటమి శ్రేణుల "జయహో కూటమి" నినాదాలతో నిడదవోలు వీధులన్నీ మారుమోగాయి. ఈ సందర్భంగా చారిత్రాత్మక నిరవధ్యపురానికి (నిడదవోలు) పూర్వ వైభవం తీసుకువచ్చి, రాష్ట్రంలోనే నంబర్ 1 నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు తమకు మద్దతు ఇవ్వాలని మంత్రి దుర్గేష్ చేతులు జోడించి పట్టణ ప్రజలను అభ్యర్థించారు.

ఎన్నికల నిబంధనల ప్రకారం సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగించే ముందు స్థానిక గణేష్ చౌక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ.. గడిచిన రెండున్నరేళ్ల పాలనలోనే నిడదవోలు పట్టణాభివృద్ధికి రూ.195 కోట్లు ఖర్చు చేశామన్నారు. విశాలమైన రహదారులు, సీసీ రోడ్లు, రైల్వే స్టేషన్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చాం. మాలకోడు చెరువును రూ. 5 కోట్లతో వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ పార్క్, వాటర్ ఫౌంటేన్‌లతో నందనవనంగా తీర్చిదిద్దుతున్నాం. పట్టణంలో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నాం. శెట్టిపేట గోదావరి కెనాల్ వద్ద బోటింగ్, వే-సైడ్ రెస్టారెంట్, చిల్డ్రన్ పార్క్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. నిడదవోలు చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించేలా చినకాశీరేవును బాగు చేస్తున్నాం. ప్రసిద్ధ శ్రీ కోటసత్తెమ్మ తల్లి దేవాలయంలో భక్తుల కోసం మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.

వైకాపా విధ్వంసక పాలనపై విమర్శలు

గత వైకాపా ప్రభుత్వ బాధ్యతా రాహిత్యాన్ని మంత్రి దుర్గేష్ ప్రచారంలో తీవ్రస్థాయిలో ఎండగట్టారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆర్వోబీని శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే, ఐదేళ్లు అధికారాన్ని వెలగబెట్టిన వైకాపా ఆ బ్రిడ్జిని ఎందుకు పూర్తి చేయలేకపోయిందని నిలదీశారు. ఈ రోజు మేము వచ్చి పనులను శరవేగంగా ముందుకు తీసుకెళ్తుంటే అసూయతో కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారు. వైకాపా నాయ కులకు ధైర్యముంటే ఆర్వోబీ నిర్మాణంపై బహిరంగ చర్చకు రాగలరా? అని సవాల్ విసిరారు. రాబోయే మార్చి నాటికి పుష్కరాల కంటే ముందే ఆర్వోబీని పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని స్పష్టం చేశారు..

టీడీపీ ప్రభుత్వంలో 1,052 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్ల నిర్మాణాలు చేపడితే, కూటమికి పేరు వస్తుందనే నెపంతో వైకాపా ఐదేళ్లపాటు ఆ ఇళ్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసింది. త్వరలోనే రూ.8.80 కోట్లతో మౌలిక వసతులు కల్పించి, 6 నెలల్లో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను అందజేస్తామని స్పష్టం చేశారు.

సీఎం చంద్రబాబు నాయుడు, ఉప సీఎం పవన్ కళ్యాణ్‌ల మార్గదర్శకత్వంలో అందుతున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయికి చేరాలంటే మున్సిపాలిటీలో కూటమి విజయం సాధించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఛైర్‌పర్సన్ అభ్యర్థికి గాజు గ్లాసు గుర్తుపై, వార్డు అభ్యర్థుల కు సైకిల్, గాజు గ్లాసు, కమలం గుర్తులపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మంత్రి దుర్గేష్ అభ్యర్థించారు. తనను గెలిపించిన నిడదవోలు ప్రజల రుణం తీర్చుకునేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నానని, స్థానికులు ఏ సమస్య నా దృష్టికి తెచ్చినా వెంటనే పరిష్కరిస్తున్నాను. శంకుస్థాపన చేసిన పలు అభివృద్ధి పనులను ఎన్నికల అనంతరం వేగవంతం చేసి చూపిస్తామని మంత్రి కందుల దుర్గేష్ ధీమా వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వంలో..
ఇంటింటా సంక్షేమం.. ప్రతి ఒక్కరిలో ఆనందం

11వ పేజీ తరువాయి..

కల్పించేందుకు దాదాపు రూ.800 కోట్లు ఖర్చు చేసి మార్కెట్‌లో జోక్యం చేసుకుని రైతులను ఆదుకున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కేంద్రం రూ.1,944 కోట్లు అందించిందని, దాదాపు లక్షా 50 వేల 747 మంది రైతుల నుంచి 2.84 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తులను కొనుగోలు చేశామని తెలిపారు. 27 నెలల్లో రూ.1,178 కోట్ల విలువైన కందులు, రూ.617 కోట్ల విలువైన శనగలు, పెసలు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామని చెప్పారు. వరి పంట నష్టపరిహారాన్ని గతంలో ఉన్న రూ.17 వేల నుంచి రూ.25 వేలకు పెంచామని దేవినేని ఉమా తెలిపారు. రూ.310 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని రెండు లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాల పేరుతో భవనాలు నిర్మించి మోసం చేస్తే, కూటమి ప్రభుత్వం రైతులకు నిజమైన భరోసా కల్పిస్తోందన్నారు.

27 నెలల్లో పింఛన్ల కోసం రూ.79 వేల కోట్లు

తుఫాన్ ఇబ్బందుల్లోనూ పింఛన్‌దారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని దేవినేని ఉమా చెప్పారు. 27 నెలల్లోనే పింఛన్‌దారుల ఖాతాల్లో రూ.79 వేల కోట్లు జమ చేసిన ఘనత చంద్రబాబునాయుడు ప్రభుత్వానిదేనన్నారు. గతంలో జగన్ ప్రభుత్వం నెలకు రూ.1,300 కోట్లు ఖర్చు చేస్తే, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతి నెలా రూ.2,700 కోట్లు పింఛన్‌దారుల ఖాతాల్లో జమ చేస్తోందని తెలిపారు. గతంలో పింఛన్ రూ.వెయ్యి పెంచడానికి జగన్ రూ.250 చొప్పున విడతల వారీగా పెంచుతూ బటన్లు నొక్కారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పింఛన్‌ను ఒకేసారి వెయ్యి పెంచి నాలుగు వేలు చేసిందన్నారు. వర్గాలను బట్టి రూ.4 వేలు, రూ.6 వేలు, రూ.10 వేలు, రూ.15 వేల వరకు అందిస్తోందని వివరించారు. గతంలో చంద్రబాబునాయుడు పాదయాత్రలో, నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ప్రజలు, వృద్ధులు ఎదుర్కొంటున్న బాధలను స్వయంగా చూశారని దేవినేని ఉమా తెలిపారు. ఆ అనుభవంతోనే కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.

తుఫాన్ బాధితులకు ఆహారం, నిత్యావసర సరుకులు

తుఫాన్ సమయంలో ముఖ్యమంత్రి సమీక్షలు నిర్వహిస్తూ, అర్ధరాత్రి, అపరాత్రి కూడా కలెక్టర్లతో మాట్లాడి 40 వేల మంది సిబ్బందితో సహాయక చర్యలు చేపడుతుంటే జగన్ ఎగతాళి చేయడం ఆయన సంస్కారాన్ని తెలియజేస్తోందని దేవినేని ఉమా విమర్శించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల నుంచి 84 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి డబ్బులు, నిత్యావసర సరుకులు, బియ్యం అందించి ఇళ్లకు పంపిస్తున్నామని తెలిపారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాల్లో 24 గంటల్లోనే రోడ్లు, విద్యుత్, తాగునీటి సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకున్నామని దేవినేని ఉమా తెలిపారు. బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం, ఒక కిలో కందిపప్పు, ఒక లీటరు నూనె, ఉల్లిపాయలు, బంగాళదుంపలు, పంచదార అందిస్తున్నామని తెలిపారు. మత్స్యకారులు, చేనేత కార్మికులకు ప్రత్యేకంగా 50 కిలోల బియ్యం అందిస్తున్నామని చెప్పారు. చేనేత వర్గాలకు రూ.25 వేలు, వలల మరమ్మతులకు రూ.5 వేలు, కొత్త వలల కొనుగోలుకు రూ.10 వేలు, దెబ్బతిన్న పడవలు, బోట్లకు రూ.25 వేలు, చేపల చెరువులకు రూ.17 వేల సాయం అందిస్తున్నట్లు వివరించారు. మృతి చెందిన ఆవుకు రూ.50 వేలు, గేదెకు రూ.40 వేలు, గొర్రె, మేకకు రూ.7,500 చొప్పున పరిహారం అందించనున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటలకు హెక్టారుకు రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు సాయం అందించనున్నామని దేవినేని ఉమా చెప్పారు. దెబ్బతిన్న ఇళ్లకు రూ.10 వేలు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు రూ.50 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు సాయం అందించనున్నట్లు తెలిపారు. హోటళ్లు, దుకాణాలకు రూ.25 వేలు, తోపుడు బండ్లకు రూ.20 వేలు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు దెబ్బతింటే రూ.3 వేల నుంచి రూ.10 వేల వరకు సాయం అందించనున్నట్లు వివరించారు. గతంలో జగన్ పాలనలో వరదలు వచ్చినప్పుడు బాధితులకు కందిపప్పు, బియ్యం అందించడానికి కూడా ఇబ్బందులు పెట్టారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అన్నదాతలకు, కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా చంద్రబాబు చూపిన మార్గంలో ప్రజలకు, రైతులకు అండగా నిలవాలని కోరారు.

పులివెందులలో నామినేషన్లు వేయలేని జగన్ ప్రగల్భాలు

సొంత నియోజకవర్గం పులివెందులలో నామినేషన్లు వేయించలేని జగన్‌మోహన్‌రెడ్డి చొక్కా మడతపెట్టి 2.0 అంటూ మాట్లాడుతున్నారని దేవినేని ఉమా ఎద్దేవా చేశారు. పులివెందులలో 65 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, 64 స్థానాల్లో వైసీపీ నామినేషన్లు వేయలేకపోయిందని ఆరోపించారు. తోలు ఒలుస్తా, తొక్క ఒలుస్తా, చొక్కా మడతపెడతా అంటూ జగన్ చేస్తున్న వ్యాఖ్యలు పిచ్చి మాటలు, ప్రేలాపనలేనని విమర్శించారు. గ్రామస్థాయిలోని నాయకులు కూడా వాస్తవాలను అర్థం చేసుకోవాలన్నారు. ఏ నియోజకవర్గంలో నామినేషన్లు వేయలేదో అక్కడి ఎమ్మెల్యేకు, ఇన్‌చార్జికి టికెట్ ఇవ్వనని జగన్ గతంలో చెప్పారని గుర్తుచేశారు. మరి పులివెందుల ఎమ్మెల్యే అయిన జగన్‌మోహన్‌రెడ్డికి టికెట్ ఉండదా అని వైసీపీని ప్రశ్నించారు. దాదాపు 77 జెడ్పీటీసీ స్థానాల్లో నామినేషన్లు వేయలేని జగన్, ఆయన పార్టీ నాయకులు ఇప్పుడు చొక్కా మడతపెడతామని మాట్లాడటం సిగ్గుచేటని దేవినేని ఉమా అన్నారు.

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో..
యుద్ధ ప్రాతిపదికన సహాయ చర్యలు

- 90 శాతం గ్రామాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

- రవాణా, సమాచార వ్యవస్థలు కూడా..

అమరావతి (చైతన్యరథం): అర్నబ్ తుఫాన్ అనంతరం సాధారణ పరిస్థితుల పునరుద్ధరణకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోంది. ఇందు కోసం వేలాది మంది సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నారు. నాలుగు రోజులుగా తుఫాన్ ప్రభావం, సహాయక చర్యలపై సీఎం చంద్రబాబు నిరంతర పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. టెలీకాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు, క్షేత్ర స్థాయి పర్యటనలతో తుఫాన్ సవాళ్లను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు తీసుకువచ్చేందుకు ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పనిచేస్తోంది. విద్యుత్, రవాణా, సమాచార వ్యవస్థల పునరుద్ధరణతో ప్రజల ఇబ్బందులను తగ్గించేందుకు వివిధ శాఖలు క్షేత్రస్థాయిలో పనులు కొనసాగిస్తున్నాయి. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిన 5,404 గ్రామాల్లో 4,881 గ్రామాలకు సరఫరా పునరుద్ధరించారు. సుమారు 90 శాతం గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నానికి విద్యుత్ తిరిగి అందుబాటులోకి వచ్చింది. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ప్రభావితమైన 552 సబ్‌స్టేషన్లలో 513 పునరుద్ధరించారు. సుమారు 93 శాతం పునరుద్ధరణ పూర్తికాగా, మరో 39 సబ్‌స్టేషన్లు పునరుద్ధరించాల్సి ఉంది. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో విద్యుత్ సరఫరా నిలిచిన గ్రామాలన్నింటికీ సరఫరా పునరుద్ధరించారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో ప్రభావితమైన 509 ప్రధాన 33 కేవీ ఫీడర్లలో 489, అలాగే 2,958 గ్రామీణ, స్థానిక సరఫరాకు సంబంధించిన 11 కేవీ ఫీడర్లలో 2,355 పునరుద్ధరించారు. తు ఫాన్ తీవ్ర ప్రభావం చూపించిన కోనసీమలో 316 గ్రామాలకు గాను 87 గ్రామాల్లో, పశ్చిమ గోదావరిలో 318 గ్రామాలకు గాను 154 గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరించారు. ఈ రెండు జిల్లాల్లోనే ఇంకా 393 గ్రామాలకు సరఫరా పునరుద్ధరించాల్సి ఉంది. కృష్ణా జిల్లాలో ఏపీసీపీడీసీఎల్ పరిధిలో ప్రభావితమైన 915 గ్రామాల్లో 867 గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరించారు. మొబైల్ సమాచార సేవల పునరుద్ధరణలోనూ పురోగతి కనిపించింది. వివిధ సంస్థలకు చెందిన 1,045 ప్రభావిత మొబైల్ టవర్లలో 661 పునరుద్ధరించారు. మరో 384 టవర్ల పునరుద్ధరణ మిగిలి ఉంది. ఆర్ అండ్ బీ రహదారులపై కూలిన మొత్తం 2,270 చెట్లను తొలగించారు. ఒక్క డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనే 1,334 చెట్లను తొలగించి రహదారులపై అడ్డంకులను తొలగించారు. ఆర్ అండ్ బీ రహదారులపై 137 చోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా, 119 చోట్ల రాకపోకలను పునరుద్ధరించారు. తుఫాన్ కారణంగా 2,425.45 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బీ రహదారులు దెబ్బతిన్నాయి. జలవనరుల శాఖ పరిధిలో ప్రభావితమైన 78 చెరువులు, 22 కాలువలు కలిపి మొత్తం 100 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ పూర్తయింది. 16 జిల్లాల్లో 3,52,254 హెక్టార్లలో వ్యవసాయ పంటలు ముంపునకు గురయ్యాయి. ఉద్యాన పంటలు 23,211 హెక్టార్లలో ప్రభావితమయ్యాయి. పంటనష్టంపై రాష్ట్రానికి శని, ఆదివారాల్లో కేంద్ర బృందాలు వస్తున్నాయి. ఆ బృందాలకు వాస్తవ పరిస్థితులు వివరించి పంట నష్టంపై కేంద్ర సాయం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అక్టోబర్ 26 నుంచి 29వ తేదీ వరకు వర్షాల వల్ల రాష్ట్రానికి సుమారు 380 టీఎంసీల నీరు వచ్చినట్లు అంచనా. పలు చోట్ల ఇంకా వరద ప్రవాహాలు కొనసాగుతున్నాయి. సమర్థ నీటి నిర్వహణతో రిజర్వాయర్లలో 4.68 టీఎంసీల నీరు అదనంగా చేరింది. మరో 5-6 టీఎంసీల నీరు చేరే అవకాశం ఉంది. చిన్న నీటిపారుదల చెరువుల్లోకి 22 టీఎంసీల నీరు చేరింది. మరో 8-12 టీఎంసీల నీరు చేరే అవకాశం ఉంది. భూగర్భ జలాలు 44 టీఎంసీల మేర పెరిగాయి. రాబోయే ఐదు రోజుల ప్రవాహ అంచనాల్లో శ్రీకాకుళం జిల్లాలో గొట్టా బ్యారేజీకి 16.24 టీఎంసీలు, మడ్డువలసకు 12.01 టీఎంసీలు వచ్చే అవకాశం ఉంది.

బ్రాహ్మణ సంక్షేమానికి సీఎం చంద్రబాబు పెద్దపీట

- జగన్ హయాంలో బ్రాహ్మణ సంక్షేమ పథకాలు నిర్వీర్యం
- నేడు ధూపదీప నైవేద్యాల సాయం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంపు
- అర్చకుల జీతభత్యాలు రూ.15 వేలకు పెంచిన కూటమి ప్రభుత్వం
- స్థానిక ఎన్నికల్లో బ్రాహ్మణులందరూ కూటమి అభ్యర్థులకు ఓటేయాలి
- టీడీపీ నాయకుడు వేమూరి ఆనంద్ సూర్య

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో బ్రాహ్మణుల సంక్షేమం, అర్చకులు, పురోహితుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు వేమూరి ఆనంద్ సూర్య అన్నారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ పాలనలో బ్రాహ్మణుల సంక్షేమం పూర్తిగా దెబ్బతిన్నదని విమర్శించారు. 2019-2024 మధ్య జగన్మోహన్ రెడ్డి బ్రాహ్మణ్యాన్ని అతలాకుతలం చేశారని, దేవాలయాలు, అర్చకులు, పురోహి తులపై దాడులు జరిగాయని ఆరోపించారు. దేవుళ్ల విగ్రహాలను లక్ష్యంగా చేసుకుని తలలు నరికిన ఘటనలు జరిగాయని విమర్శించారు. వెంకటే శ్వర స్వామి వారి దేవాలయం, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయ రథం, దుర్గమ్మ తల్లి వారి సింహాలను దోచుకుని ఆలయాలను అపవిత్రం చేశారన్నారు. జగన్ పాలనలో బ్రాహ్మణులు మాత్రమే కాకుండా రాష్ట్రంలోని యావత్ ప్రజానీకం అతలాకుతలమైందని అన్నారు.

బ్రాహ్మణ సంక్షేమ పథకాలు నిర్వీర్యం

2014-2019 మధ్య నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వందల కోట్ల రూపాయలతో లక్షలాది మంది బ్రాహ్మణులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా న్యాయం చేసిందని ఆనంద్ సూర్య తెలిపారు. అయితే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలన్నింటినీ పక్కనపెట్టారని విమర్శించారు. మల్లాది విష్ణును బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించి, బ్రాహ్మణులకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందకుండా చేశారని ఆరోపించారు. మళ్లీ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రాధాన్యత పెరిగిందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికీ విద్యా సహాయం అందిస్తున్నారని, అన్ని కులాలు, మతాలతో పాటు బ్రాహ్మణ విద్యార్థులకు కూడా ఈ పథకం ద్వారా ప్రయోజనం కలుగుతోందని వివరించారు. వేద విద్యను అభ్యసించిన యువకులకు నెలకు రూ.3 వేల విద్య పథకాన్ని ఘనత కూడా చంద్రబాబు నాయుడుదేనని అన్నారు.

అర్చకుల గౌరవ వేతనాలు పెంచిన ఘనత చంద్రబాబుదే

నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా బ్రాహ్మణులకు ఇచ్చిన హామీల్లో ఇప్పటివరకు దాదాపు 50 నుంచి 60 శాతం అమలు చేశారని ఆనంద్ సూర్య తెలిపారు. దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాల కోసం గతంలో ఇస్తున్న రూ.5 వేల మొత్తాన్ని రూ.10 వేలకు పెంచారని చెప్పారు. అలాగే రూ.10 వేలుగా ఉన్న అర్చకుల జీతభత్యాలను రూ.15 వేలకు పెంచిన ఘనత కూడా చంద్రబాబు నాయుడుదేనని పేర్కొన్నారు. ప్రైవేటు అర్చకులు, పురోహితులకు అవసరమైన అనేక సదుపాయాలను కల్పిస్తున్నారని తెలిపారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, వాటన్నింటినీ ఎండోమెంట్స్ కమిషనర్ ద్వారా, ఇతర మార్గాల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. త్వరలోనే మరిన్ని పథకాలను అమలు చేసి బ్రాహ్మణ కుటుంబాల్లో ఆనందం నింపే విధంగా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

కూటమి విజయంతోనే స్థానిక సమస్యలకు పరిష్కారం

రాష్ట్రంలోని బ్రాహ్మణులందరూ హిందుత్వ పరిరక్షణకు, హిందువుల అభ్యున్నతికి, హిందూ సామ్రాజ్య రక్షణకు కంకణబద్ధుడైన చంద్రబాబు నాయకత్వంలోని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆనంద్ సూర్య పిలుపునిచ్చారు. కూటమి విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. సమయం తక్కువగా ఉందని, రాబోయే రోజుల్లో కూటమిని గెలిపించుకోవడం ద్వారా విజన్ 2047 లక్ష్యంతో చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తారన్నారు. ముందుచూపు కలిగిన నాయకుడిగా చంద్రబాబు రాష్ట్ర భవిష్యత్తు కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఇటీవల వచ్చిన అర్నబ్ తుఫాన్, గతంలో హుద్ హుద్ తుఫాన్ సమయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రస్తావిస్తూ, చంద్రబాబు ముందుచూపు వల్ల ప్రాణనష్టం జరగకుండా, ఆస్తినష్టం ఎక్కువ కాకుండా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు.

తక్కువ నష్టంతో ప్రజలకు ఎక్కువ ప్రయోజనం కలిగేలా వ్యవహరించిన ముందుచూపు కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడన్నారు. బ్రాహ్మణులు, ఉన్నత విద్యావంతులైన వారందరూ ఈ ఎన్నికల ప్రాధాన్యతను ఒకసారి ఆలోచించాలని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికలు కూడా ముఖ్యమైనవని, స్థానిక సమస్యల పరిష్కారానికి కూటమి అభ్యర్థులు, కూటమి నాయకత్వం గెలవడం అవసరమని చెప్పారు. కూటమి అభ్యర్థులు గెలిస్తే స్థానిక ప్రజలకు పూర్తిస్థాయిలో అండగా ఉంటారని తెలిపారు. బ్రాహ్మణులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు సంప్రదించి సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు తాను ముందుంటానని హామీ ఇచ్చారు. బ్రాహ్మణులంతా తమ ఓట్లను కూటమి ప్రభుత్వానికి వేసి చంద్రబాబు సుపరిపాలనకు మద్దతుగా నిలబడాలని వేమూరి ఆనంద్ సూర్య విజ్ఞప్తి చేశారు.

గ్రామీణాభివృద్ధిలో నవశకం!

'వీబీ-జీ రామ్-జీ' అమలులో దేశానికే ఆదర్శంగా నిలిచిన ఏపీ!

జాతీయ ఉపాధి హామీ పథకం (MGNREGA) స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జూలై 1, 2026న ప్రవేశపెట్టిన 'వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్ (VB-G RAM-G) అమలులో ఆంధ్రప్రదేశ్ దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఒక ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల పాటు చట్టబద్ధంగా ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో రికార్డు స్థాయిలో రూ.95,692.31 కోట్లు కేటాయించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం, ఈ పథకాన్ని రాష్ట్రంలో అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామీణ కార్మికులకు కొండంత అండగా నిలుస్తోంది. జూన్ 2024లో అధికారంలోకి వచ్చిన నాటి నుండి, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి, గత ప్రభుత్వ పెండింగ్ బకాయిలను వేగంగా క్లియర్ చేసి పథకం అమలులో వడివడిగా అడుగులు వేస్తోంది.

ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడి వ్యవసాయ పనులు తగ్గుతాయని ముందే గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం, ముందస్తు ప్రణాళికలతో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి పేదలకు భారీగా పనులు కల్పించింది. ముఖ్యంగా, గ్రామీణ కూలీల సంక్షేమం దృష్ట్యా వ్యవసాయ సీజన్‌లో ఉండే '60 రోజుల విరామం' (సీజనల్ బ్రేక్) నిబంధనను పక్కనపెట్టి, పనులను నిరంతరాయంగా కొనసాగించింది. దీని ఫలితంగా, జులై 2026లో దేశవ్యాప్తంగా పని దినాల కల్పన 49.1% క్షీణించినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ మాత్రం 52.2% గణనీయమైన వృద్ధిని నమోదు చేసి దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. జులై నాటికి రాష్ట్రంలో 14,70,091 కుటుంబాలు పని కోరగా, 14,53,346 కుటుంబాలకు ఉపాధి కల్పించింది. గతేడాది జులైలో కేవలం 91 లక్షల పని దినాలు మాత్రమే కల్పించగా, ఈ ఏడాది జులైలో అది 1.41 కోట్లకు పెరగడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి, ముందుచూపుకు నిదర్శనం. అలాగే, గత ఏడాది జులై, ఆగస్టు నెలల్లో కలిపి కేవలం 90 లక్షల పని దినాలు మాత్రమే సమకూరగా, ఈ ఏడాది అదే రెండు నెలల్లో ఏకంగా 2.66 కోట్ల పని దినాలను సృష్టించి ప్రభుత్వం నూతన రికార్డు నెలకొల్పింది.

నిధుల వ్యయంలోనూ ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో సత్తా చాటుతోంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కలిపి మొత్తం రూ.38,722.04 కోట్లు ఖర్చు చేయగా, అందులో ఏపీ వాటా సుమారు 18.6 శాతంతో ఏకంగా రూ.7,194.87 కోట్లు వెచ్చించి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. కూలీల వేతనాల కోసం రూ.5,142.49 కోట్లు, మెటీరియల్ ఖర్చుల కింద రూ.2,052.38 కోట్లు ఖర్చు చేసింది. కొత్త పథకం

కరెంట్ అనాలిసిస్
తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం
రాజశేఖర్ కొనపల, పొలిటికల్ అనలిస్ట్

కింద కేంద్ర ప్రభుత్వం ఏపీకి అత్యధికంగా రూ.7,707.21 కోట్ల మధ్యంతర కేటాయింపులు చేసింది. గత ప్రభుత్వంలా నిధుల మళ్లింపులకు పాల్పడకుండా, జులై నుంచి ఆగస్టు వరకు కూలీలకు మొత్తం రూ. 285 కోట్ల వేతనాలు చెల్లించగా, అందులో రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం తన 40% వాటా కింద రూ. 114 కోట్లను సకాలంలో జమ చేసి శ్రామికుల పట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంది.

కూటమి ప్రభుత్వ ప్రగతికి పూర్తి భిన్నంగా 2019-2024 మధ్య కాలంలో గత వైసీపీ ప్రభుత్వ పాలన గ్రామీణ కూలీలకు ఒక చీకటి యుగంగా మిగిలిపోయింది. సరైన ప్రణాళికలు లేకపోవడం, పాలకుల తీవ్ర నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో ఏకంగా 4.58 లక్షల జాబ్ కార్డులు రద్దయ్యాయి. దీనివల్ల సుమారు 12.33 లక్షల మంది గ్రామీణ కూలీలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. ప్రతి కుటుంబానికి వంద రోజుల పని దినాలు కల్పించాలనే కనీస లక్ష్యాన్ని చేరుకోవడంలోనూ గత ప్రభుత్వం అత్యంత దారుణంగా విఫలమైంది. వారి అసమర్థ పాలనలో 100 రోజులు పని పూర్తి చేసిన కుటుంబాల సంఖ్య ఏకంగా 57.6% మేర పడిపోయి పేదలు తీవ్రంగా నష్టపోయారు. వ్యవసాయ పనులు అంతంత మాత్రమే ఉండే జూలై-ఆగస్ట్ నెలల్లో సైతం ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసింది. అన్నిటికీ మించి, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులను సకాలంలో కేటాయించకపోవడం వల్ల కేంద్రం నుంచి వచ్చే నిధులు నిలిచిపోయాయి. ఫలితంగా నిరుపేద కూలీలకు నెలల తరబడి వేతనాలు అందక, బతుకుదెరువు కోసం గ్రామాలు విడిచి వలసల బాట పట్టాల్సిన దుస్థితి దాపురించింది.

ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ విధ్వంసం, నిర్లక్ష్యం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి, గ్రామీణాభివృద్ధిలో కూటమి ప్రభుత్వం నేడు సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. 'వీబీ-జీ రామ్-జీ' పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ, నిధుల మంజూరు, పని దినాల కల్పన, సకాలంలో వేతనాల చెల్లింపుల్లో జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టింది. ఇచ్చిన మాట ప్రకారం పేదల కష్టాలను తీరుస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునరుజ్జీవం పోస్తోంది.

9552300009
చైతన్యరథం

మనమిత్ర... ఇది జనమిత్ర

- **అర్నబ్ తుఫాను వేళ బాధితులకు భరోసాగా నిలిచిన 'మనమిత్ర'**
- **వాట్సాప్ గవర్నెన్స్‌ను సమర్థవంతంగా వినియోగించుకున్న బాధితులు**
- **1500లకు పైగా సమస్యలను ప్రభుత్వానికి షేర్ చేసిన ప్రజలు**
- **వచ్చిన సమస్యను వచ్చినట్లే యుద్ధప్రాతిపదికన పరిష్కరించిన యంత్రాంగం**
- **మనమిత్ర ద్వారా వచ్చిన ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించిన ఆర్టీజీఎస్**
- **కోనసీమ, కాకినాడ, తూర్పు, పశ్చిమ గోదావరి, విశాఖ, శ్రీకాకుళం నుంచి అత్యధిక సమస్యలు**

(అమరావతి-చైతన్యరథం): అర్నబ్ తుఫాను వేళ 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ బాధితులకు కొండంత భరోసాగా నిలిచి సేవలందించింది. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులు తమ ప్రాంతంలో ఎదురవుతున్న సమస్యలను మనమిత్ర ద్వారా ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకొచ్చే సదుపాయం కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. దీనిపై స్పందించిన రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) అధికారులు మనమిత్ర ద్వారా తుఫాను బాధిత ప్రాంతాల్లో ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే సదుపాయాన్ని వెంటనే అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సేవలను ఉపయోగించుకోవాలని ప్రజలకు దానిపై విస్తృత అవగాహన కల్పించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు విపత్తు వేళ మనమిత్ర సేవలను సద్వినియోగం చేసుకుని ఉపశమనం పొందారు. తమ ప్రాంతాల్లో నీళ్లు నిలిచిపోయాయని, చెట్లు కూలాయని, విద్యుత్ పునరుద్ధరించాలని, ఆహారం అందజేయాలని, మెడిసిన్స్ కావాలని, ఇతరత్రా పలు రకాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి అత్యవసర సాయం పొందారు.

95 శాతానికిపైగా పరిష్కారం

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు శుక్రవారం సాయంత్రానికి 1500లకుపైగా సమస్యలను మనమిత్ర ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. మనమిత్ర ద్వారా వచ్చిన సమస్యలను 95 శాతంపైగా అధికారులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించారు. మనమిత్ర ద్వారా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు షేర్ చేసిన ప్రతి సమస్యను ఆర్టీజీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్‌జైన్ స్వయంగా పర్యవేక్షించారు. వచ్చిన ప్రతి సమస్యను నేరుగా ఆయా ప్రాంతాల్లోని స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డు కార్యాలయాలకు చేరవేసి ఆ సమస్య పరిష్కారం చేయాల్సిన అధికారులకు వెంటనే దాన్ని పంపి, వచ్చిన సమస్య వెంటనే పరిష్కరించేలా పర్యవేక్షించారు.

గోదావరి జిల్లాల నుంచే ఎక్కువ

అర్నబ్ తుఫాను తీవ్రత ఎక్కువగా ఉన్న గోదావరి జిల్లాల్లో ప్రజలు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను పెద్ద ఎత్తున ఉపయోగించుకున్నారు. కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి అత్యధికంగా ప్రజలు తమ ప్రాంతాల్ల తుఫాను కారణంగా ఎదురైన సమస్యలను మనమిత్ర ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఉత్తరాంధ్ర జిల్లా నుంచి కూడా ఎక్కువగానే సమస్యలు వచ్చాయి. విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి వందల సంఖ్యలో సమస్యలను ప్రజలు షేర్ చేసుకున్నారు.

వాట్సాప్ డీపీ స్టేటస్‌గానూ మనమిత్ర

అర్నబ్ తుఫాను సమయంలో ఆయా ప్రాంతాల్లో ప్రజలు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నెంబరును తమ వాట్సాప్ డీపీ స్టేటస్‌గా కూడా ప్రదర్శించారు. పలు వాట్సాప్ గ్రూపులు సైతం తమ డీపీ స్టేటస్‌గా మనమిత్రను పెట్టారు. ఫలితంగా విపత్తుల వేళ మనమిత్ర బాధితులందరికీ చేరగలిగింది. తద్వారా మనమిత్ర 9552300009 నెంబరు తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజల హౌస్‌హోల్డ్ నేమ్‌గా మారింది. తుఫాను విపత్తుల వేళ మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ బాధితుల పక్షాన కీలకంగా పనిచేయడం పట్ల ప్రభుత్వ వర్గాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

కాల్ సెంటర్లకు స్పందన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లు కూడా అర్నబ్ తుఫాను తీవ్ర సమయంలో ప్రజలకు ఎంతో ఉపకరించాయి. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101కు తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు పెద్ద ఎత్తున ఫోన్లు చేసి అత్యవస సహాయం కోరారు. ఆ సమస్యలను కూడా అధికారులు తక్షణం పరిష్కరించారు. ఈ నెంబర్లకు 741 కాల్స్ వచ్చాయి.

కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుందాం

అరాచక పార్టీలను భూస్థాపితం చేద్దాం

బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శిరిపురపు శ్రీధర్ శర్మ పిలుపు

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన మేయర్, మున్సిపల్ చైర్మన్, కార్పొరేటర్, కౌన్సిలర్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శిరిపురపు శ్రీధర్ శర్మ రాష్ట్ర ప్రజలకు, బ్రాహ్మణ సమాజానికి పిలుపునిచ్చారు. శుక్రవారం గుంటూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర విభజన అనంతరం రాజధాని కూడా లేని పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌కు దిశానిర్దేశం చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలూ కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అండగా నిలవాలని కోరారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో పట్టణాలు, నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, సైడ్ కాలువలు, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు, పార్కులు, స్థానిక సుందరీకరణ, డ్వాక్రా సంఘాల అభివృద్ధి, ఆలయాలు, ప్రాథమిక విద్య, వైద్య సేవలు, పేదలకు గృహ నిర్మాణం, కార్మిక సంక్షేమం, ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ వంటి అనేక రంగాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారని, ఇప్పుడు కూడా ఇస్తున్నారని శ్రీధర్ శర్మ పేర్కొన్నారు. స్థానిక సంస్థలు బలోపేతం కావాలంటే సమర్థవంతమైన నాయకత్వం, అభివృద్ధి పట్ల నిబద్ధత కలిగిన ప్రజాప్రతినిధులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామాలు, పట్టణాలు, నగరాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. తద్వారా రాష్ట్రంలో అరాచకాలను భూస్థాపితం చేద్దాం, సమగ్ర పాలన జరిగేలా మన వంతుగా సహకరిద్దాం అని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో కూడా కూటమి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించడం అవసరమన్నారు. అందువల్ల ఎన్నికల రోజున ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి పోలింగ్ కేంద్రాలకు చేరుకుని, తమ అమూల్యమైన ఓటును కూటమి బలపరిచిన అభ్యర్థులకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శ్రీధర్ శర్మ విజ్ఞప్తి చేశారు.

ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు!

రాజకీయాల్లో గెలుపోటములు సహజమైన ప్రక్రియే అయినా, కొన్ని పాలనా కాలాలు సమాజంపై చెరగని గాయాలు మిగులుస్తాయి. అధికారం శాశ్వతం కాదన్న కనీస స్పృహ లేకుండా సాగిన ఐదేళ్ల జగన్ పాలన ప్రజాస్వామ్యానికే ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. చట్టాలను తుంగలో తొక్కి, ప్రజల కనీస హక్కులను సైతం కాలరాస్తూ సాగిన ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు.

అణచివేత ధోరణి - ప్రశ్నించే గొంతుకలపై ఉక్కుపాదం

ఐదేళ్ల కాలంలో చట్టబద్ధ పాలన పూర్తిగా పడకేసింది. ప్రశ్నించే ప్రతి గొంతును అణచివేయడమే లక్ష్యంగా వ్యవహరించారు. అర్ధరాత్రి అరెస్టులు, అక్రమ కేసులు, వ్యక్తిగత వేధింపులు నిత్యకృత్యంగా మారాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలను, కోర్టుల తీర్పులను సైతం లెక్కచేయని నియంతృత్వ ధోరణి రాజ్యమేలింది. సామాన్యులు సోషల్ మీడియాలో తమ ఆవేదన వ్యక్తం చేసినా నేరస్థులుగా వేటాడిన భయానక ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు.

ఆర్థిక విధ్వంసం - అప్పులపాలు, అభివృద్ధి శూన్యం

సంక్షేమం ముసుగులో జరిగిన ఆర్థిక విధ్వంసం రాష్ట్రాన్ని దశాబ్దాల వెనక్కి నెట్టింది. ఎడాపెడా చేసిన అప్పులు, ఆదాయాన్ని మించిన ఆర్భాటాల వల్ల ఖజానా ఖాళీ అయింది. కొత్త పెట్టుబడులు రాకపోగా, ఉన్న పరిశ్రమలు కూడా బెదిరింపులకు, కమీషన్ల సంస్కృతికి భయపడి ఇతర ప్రాంతాలకు తరలిపోయాయి. ఫలితంగా యువతకు ఉపాధి లేకుండా పోయింది. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేని దుస్థితి, ప్రాజెక్టులు నిలిచిపోయిన వైనం ఆ కాలపు పాలనా వైఫల్యానికి నిలువెత్తు సాక్ష్యాలుగా నిలిచిన ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు.

వ్యవస్థల నిర్వీర్యం - దందాగా మారిన పాలన

పోలీస్, రెవెన్యూ వంటి కీలక శాఖలను పూర్తిగా స్వప్రయోజనాలకు, కక్షసాధింపులకే వాడుకున్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన రక్షకభటులే నేరస్థుల ముందు చేతులెత్తేసే పరిస్థితిని సృష్టించారు. మద్యం, ఇసుక, భూములు, మైనింగ్ వంటి ప్రతి రంగంలోనూ వ్యవస్థీకృత మాఫియా రాజ్యమేలింది. ప్రజల సొంత ఆస్తులకు కూడా రక్షణ లేకుండా పోయి తీవ్రమైన అభద్రతా భావం, అశాంతి నెలకొన్న ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు..

అమరావతి విధ్వంసం - రాజధాని లేని రాష్ట్రం

రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూములు త్యాగం చేసి నిర్మించుకుంటున్న ప్రజా రాజధాని అమరావతిపై విషం కక్కారు. మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య కృత్రిమ విభేదాలు సృష్టించి, రాజధాని నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేశారు. న్యాయం కోసం శాంతియుతంగా పాదయాత్రలు, దీక్షలు చేసిన అమరావతి మహిళా రైతులపై అక్రమ కేసులు బనాయించి, లాఠీఛార్జీలు చేయించి, పోలీసులతో దాడులు చేయించిన అమానవీయ ఘటనలతో సాగిన ఆ ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు.

పారిశ్రామిక విధ్వంసం - తరలిపోయిన పెట్టుబడులు

రాష్ట్రంలో కొత్త పరిశ్రమలను ప్రోత్సహించాల్సింది పోయి, బెదిరింపులు, అధిక పన్నులు, కమీషన్ల సంస్కృతితో ఉన్న కంపెనీలను తరిమేశారు. అమరరాజా లాంటి దిగ్గజ సంస్థలు పొరుగు రాష్ట్రాలకు తరలివెళ్లే దుస్థితి కల్పించారు. ఐటీ, తయారీ రంగాల పెట్టుబడిదారులు రాష్ట్రం పేరు వింటేనే భయపడి పారిపోయారు. ఫలితంగా రాష్ట్రానికి రావాల్సిన వేల కోట్ల పెట్టుబడులు ఆవిరైపోయిన ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు.

యువత భవితవ్యంపై దెబ్బ - పెరిగిన నిరుద్యోగం

జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతను నమ్మించి వంచించారు. డీఎస్సీ, గ్రూప్స్ లాంటి కీలక ఉద్యోగ నోటిఫికేషన్లను ఏళ్ల తరబడి పక్కనబెట్టారు. ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు లేక, ప్రభుత్వ కొలువులు రాక లక్షలాది మంది యువతీయువకులు ఉపాధి కోసం బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి ఇతర నగరాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి దాపురించింది. నిరుద్యోగుల ఆక్రందనలను పాలకులు పూర్తిగా విస్మరించిన ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు.

సహజ వనరుల దోపిడీ - మాఫియా రాజ్యం

రాష్ట్రంలో మద్యం, ఇసుక, భూములు, మైనింగ్ రంగాల్లో వ్యవస్థీకృత దోపిడీ సాగింది. నాసిరకం మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ, డిజిటల్ చెల్లింపులు లేకుండా వేల కోట్ల నగదు దందా నడిపారు. ఇసుకను ప్రైవేటు సిండికేట్లకు అప్పగించి కృత్రిమ కొరత సృష్టించడంతో లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారు. విశాఖలో రుషికొండను తొలిచేసి పర్యావరణ విధ్వంసానికి తెగబడిన దోపిడీకి పరాకాష్టగా నిలిచిన ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు.

దౌర్జన్యాలు - ప్రతిపక్ష నాయకులపై దాడులు, హత్యలు

రాజకీయ ప్రత్యర్థులను శారీరకంగా, మానసికంగా అంతమొందించడమే లక్ష్యంగా పాలన సాగింది. ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై, పార్టీ కార్యాలయాలపై అధికార పార్టీ గూండాలతో దాడులు చేయించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్లు వేయకుండా ప్రతిపక్ష అభ్యర్థులపై భౌతిక దాడులకు పాల్పడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పలువురు క్షేత్రస్థాయి ప్రతిపక్ష కార్యకర్తలు, నాయకులను దారుణంగా హత్య చేసి రక్తచరిత్ర సృష్టించిన ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు..

కరెంట్ అనాలిసిస్
తెలుసుకుందాం | విశ్లేషిద్దాం | సిద్ధమవుదాం

స్వరూప, అనలిస్ట్

చట్టాల దుర్వినియోగం - ఆస్తులకు ఎసరు

పోలీస్ శాఖను సొంత ప్రైవేటు సైన్యంగా మార్చుకుని ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు, అర్ధరాత్రి అరెస్టులు ప్రయోగించారు. ప్రతిపక్ష నేతతో సహా ప్రజాప్రతినిధులను జైళ్లలో పెట్టి వేధించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో సామాన్యుల భూములను లాక్కునే ప్రమాదకర కుట్రలు పన్నారు. చివరకు న్యాయస్థానాలు మొట్టికాయలు వేసినా ఖాతరు చేయకుండా, న్యాయమూర్తులపైనే సోషల్ మీడియాలో అసభ్యకర ప్రచారాలు చేయించిన స్థాయికి దిగజారిన ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు.

పోలవరం ప్రాజెక్టు నిర్వీర్యం - అన్నదాతల ఆశలపై నీళ్లు

రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును రాజకీయ కక్షతో పూర్తిగా నిర్వీర్యం చేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో నిర్మాణ ఏజెన్సీని మార్చి, పనులను ఏళ్ల తరబడి ఆలస్యం చేశారు. నిపుణుల హెచ్చరికలను బేఖాతరు చేయడంతో డయాఫ్రమ్ వాల్ దెబ్బతిని ప్రాజెక్టు మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. డెడ్ లైన్లు మారుస్తూ ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ రైతుల సాగునీటి కలలను తీవ్ర నిర్లక్ష్యంతో కాలరాసిన ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు..

విద్యుత్ ఛార్జీల వాత - సామాన్యుడి నడ్డివిరిచిన భారం

మాటల్లో పేదల ప్రభుత్వం అని చెప్పుకుంటూనే, చేతల్లో సామాన్యుడి జేబులను గుల్ల చేశారు. ఐదేళ్ల కాలంలో విద్యుత్ ఛార్జీలను ఏకంగా తొమ్మిది సార్లు పెంచి ప్రజలపై వేల కోట్ల భారం మోపారు. ట్రూ-అప్, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రతి నెలా కరెంట్ బిల్లులతో షాక్ ఇచ్చారు. వ్యవసాయానికి పగటిపూట ఉచిత నాణ్యమైన విద్యుత్ అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడిన ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు.

రోడ్ల దుస్థితి - నరకంగా మారిన ప్రయాణాలు

రాష్ట్రంలో ఏ ఒక్క రహదారి కూడా బాగున్న పాపాన పోలేదు. ప్రధాన రహదారుల నుంచి గ్రామీణ రోడ్ల వరకు అంతటా భారీ గుంతలే దర్శనమిచ్చాయి. కనీస మరమ్మతులు కూడా చేయకపోవడంతో రోడ్డు ప్రమాదాలు పెరిగి ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఆంధ్రప్రదేశ్ రోడ్లపై పొరుగు రాష్ట్రాల్లో సైతం ఎద్దేవాగా మాట్లాడుకునే దుస్థితి తెచ్చిన ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు..

ఉద్యోగులపై కక్షసాధింపు - అణచివేత

కరోనా సంక్షోభ సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన డాక్టర్ సుధాకర్ లాంటి వైద్యులు మాస్కులు అడిగినందుకు రోడ్డుపై చొక్కా విప్పేసి, చేతులు కట్టేసి నడిరోడ్డుపై వేధించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు తమ పీఆర్సీ, డీఏ బకాయిలు అడిగితే గృహనిర్బంధాలు, అక్రమ అరెస్టులతో ఉక్కుపాదం మోపారు. ప్రజల ప్రాణాలు కాపాడే వైద్యులు, సమాజ నిర్మాణానికి తోడ్పడే ఉపాధ్యాయులను సైతం క్రిమినల్స్‌లా చూసిన ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు..

ఆలయాలపై దాడులు - మత సామరస్యానికి తూట్లు

రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలపై వరుస దాడులు జరిగాయి. అంతర్వేది రథం దహనం, రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహం ధ్వంసం వంటి ఘటనలు భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచాయి. ఈ దాడుల వెనుక ఉన్న నిజమైన దోషులను పట్టుకోవడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. సంస్కృతి, సంప్రదాయాలను రక్షించడంలో పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శించిన ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు..

మీడియా గొంతు నొక్కడం - పత్రికా స్వేచ్ఛ హరణం

తమ తప్పులను ఎత్తిచూపిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలపై కక్ష సాధించారు. జీవో నంబర్ 2430 వంటి నిరంకుశ ఉత్తర్వులను తెచ్చి జర్నలిస్టులను జైళ్లలో పెట్టే ప్రయత్నం చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్షాన్ని మాట్లాడనివ్వకుండా, బయట ప్రజలకు వాస్తవాలు చేరవేసే టీవీ ఛానళ్ల ప్రసారాలు నిలిపివేసేలా కేబుల్ ఆపరేటర్లపై ఒత్తిడి తెచ్చి ఆపేశారు. సమాచార హక్కును, భావప్రకటన స్వేచ్ఛను పూర్తిగా కాలరాసిన ఐదేళ్ల అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు..

గతం ఎప్పుడూ కేవలం చరిత్ర కాదు, భవిష్యత్తును హెచ్చరించే నిలువుటద్దం. అధికారం చేతిలో ఉందని విర్రవీగిన నియంతృత్వానికి ప్రజలు తమ ఓటుతో ఉరితాడు బిగించిన ఆ ఐదేళ్ల విధ్వంసం మిగిల్చిన ఆర్థిక, సామాజిక గాయాలు ఇంకా పచ్చిగానే ఉన్నాయి. నాయకులు మారవచ్చు, పాలనలు మారవచ్చు... కానీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ సాగిన ఆ ఐదేళ్ల అరాచక శకం మాత్రం రాష్ట్ర చరిత్రలో ఎప్పటికీ చెరిగిపోని ఒక నల్లటి మచ్చగానే మిగిలిపోతుంది!

చైతన్యరథం

నిజమైన ప్రజానాయకుడు ఇలా ఉండాలి!

ప్రకృతి విపత్తుల వేళ ప్రజలకు అండగా నిలిచే నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. విపత్కర పరిస్థితుల్లో నాయకుడి సంకల్పం, ముందుచూపు, సమయస్ఫూర్తి ప్రజలకు కొండంత ధైర్యాన్నిస్తుంది. చంద్రబాబు నాయకత్వంలో గతంలోనూ, ఇప్పుడు కూడా తుఫానులను ఎదుర్కొంటున్న తీరు ఆయన పరిపాలనా దక్షతకు, విపత్తు నిర్వహణలో అనుభవానికి నిదర్శనం. నష్టాన్ని తగ్గించేందుకు ముందస్తు చర్యలు చేపట్టడం, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, బాధితులకు తక్షణ సహాయం అందించడం, దెబ్బతిన్న వ్యవస్థలను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించడం వంటి చర్యలు చంద్రబాబు సమర్థ నాయకత్వానికి అద్దం పడతాయి. ప్రకృతి విపత్తులను ఆపలేకపోవచ్చు, కానీ ప్రజల ప్రాణాలను కాపాడవచ్చు, వారి కన్నీళ్లను తుడవవచ్చు, తిరిగి వారి జీవితాలను నిలబెట్టవచ్చు. ఆపదలో ఆదుకున్న నాయకుడిని ప్రజలు ఎప్పటికీ మరచిపోరు. అదే నిజమైన నాయకత్వం, ప్రజాసేవకు అసలైన నిర్వచనం. విపత్తుల సమయంలో ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, ఆపత్కాలంలో అండగా నిలిచేవారే నిజమైన ప్రజానాయకుడు. విపత్తులు విరుచుకు పడినప్పుడు అధికార యంత్రాంగాన్ని పరుగులెత్తించడమే కాదు, స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజల కష్టాలను పంచుకోవడంలో, వారికి ధైర్యం చెప్పి కన్నీళ్లు తుడవడంలో సీఎం చంద్రబాబు నాయుడు ముందుంటారు. ఆంధ్రప్రదేశ్ కే పరిమితం కాదు, ఎక్కడ ఏ విపత్తు వచ్చినా మానవతా దృక్పథంతో స్పందించడం ఆయన ప్రత్యేకత. పొరుగు రాష్ట్రాలైన ఒరిస్సాలో తీవ్ర తుపాను, తమిళనాడులలో విపత్తులు వచ్చినప్పుడు, వాటర్ ప్లాంట్లు, విద్యుత్ పునరుద్ధరణ బృందాలు, నిత్యావసర వస్తువులు, బట్టలు పంపి అండగా నిలిచారు ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న తెలుగు ప్రజలను సురక్షితంగా తీసుకురావడానికి ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేసి, స్వయంగా ఢిల్లీ, డెహ్రాడూన్ నుంచి సహాయక చర్యలను చేపట్టారు. 1996 లో హరికేన్ పెనుతుపాను కానీ, తర్వాత హుద్ హుద్ తుఫాను, కర్నూలు వరదలు, తిత్లీ తుపాను, మోథా తుపాను, అకాల వర్షాలు, ఇప్పుడు అర్నబ్ తుపాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో నేనున్నాను అంటూ బాధితులను ఆదుకునేందుకు ఆగమేఘాల మీద స్పందించడం, ఆపత్కాలంలో ఆదుకోవడంలో చంద్రబాబును మించిన నాయకుడు లేడు. వాతావరణం సహకరించక పోయినా విపత్తు కన్నా వేగంగా స్పందించడం ఆయన తత్వం. బాధితులకు ఒక భరోసా నింపేందుకు, వారి కష్టాలు స్వయంగా చూసి సాయం అందించి అండగా నిలిచేందుకు ఆయన ఎప్పుడూ ముందుంటారు.

సమర్థవంతమైన ప్రజా నాయకుడిగా స్పష్టమైన ఆలోచన!

విపత్తు సంభవించిన తర్వాత కాదు, అది రాకముందే ప్రజలను అప్రమత్తం చేసేందుకు సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగిస్తారు. ఆర్టీజీఎస్ ఉపగ్రహ డేటా, డ్రోన్లు, వెదర్ ఫోర్‌కాస్టింగ్ సిస్టమ్స్‌ను అనుసంధానించి తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ హెచ్చరికలు జారీ చేసే వ్యవస్థను రూపొందిస్తారు. తుపాను తీరం దాటే ముందే ప్రమాదకర ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం ద్వారా ప్రాణనష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గిస్తారు. ఒక సమర్థవంతమైన ప్రజా నాయకుడిగా స్పష్టమైన ఆలోచన, వేగంగా నిర్ణయాలు తీసుకోవటం, విపత్తు సమయంలో యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ప్రజలలో నేనున్నాను అనే ఆత్మవిశ్వాసాన్ని నింపిన చంద్రబాబు నిర్వహణా శైలి నిజమైన ప్రజా నాయకత్వానికి ఒక ఆదర్శం అని చెప్పాలి. 2014లో సంభవించిన 'హుద్‌హుద్' తుపాను దెబ్బకు విశాఖపట్నం విల,విలలాడింది. మౌలిక వసతులు, విద్యుత్ వ్యవస్థ, రవాణా పూర్తిగా స్తంభించిపోయాయి. అధికారుల భద్రతా హెచ్చరికలను పక్కనపెట్టి, తుపాను తీవ్రత తగ్గుముఖం పట్టక ముందే ఆయన విశాఖ చేరుకున్నారు. దాదాపు 10 రోజుల పాటు ఒక బస్సునే తన కార్యాలయంగా మార్చుకున్నారు. ఇతర జిల్లాల నుండి సిబ్బందిని రప్పించి, కొన్ని రోజుల్లోనే విద్యుత్, తాగునీరు, రవాణా సౌకర్యాలను పునరుద్ధరించి నగరాన్ని యథాస్థితికి తీసుకువచ్చారు. తర్వాత 2018లో తీవ్రమైన తిత్లీ తుఫాన్ ఉత్తరాంధ్రపై విరుచుకు పడుతుందన్న సమాచారం ఆర్టీజీఎస్ అధికారుల నుంచి అందిన క్షణం నుండి సీఎం చంద్రబాబు కంటిపై కునుకు లేకుండా రాత్రి నుండి ఉదయం వరకు 5 సార్లు టెలీ కాన్ఫరెన్సులు నిర్వహించారు. ఆర్టీజీఎస్ సెంటర్ పరిష్కార వేదిక 1100 కాల్ సెంటర్ ద్వారా తుపాను ప్రభావిత ప్రాంతాల

ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు. ప్రజలకు ఐవీఆర్ఎస్ ద్వారా తుపాను హెచ్చరికలను పంపించారు. ఉత్తరాంధ్రలోని దాదాపు 15లక్షల మంది మొబైల్ ఫోన్లకు సంక్షిప్త సందేశాలు పంపించారు. 48వేల మాన్యువల్ ఫోన్ కాల్స్ చేసి ముందస్తు హెచ్చరికలతో ప్రాణ నష్టం నివారించారు. తిత్లీ తుపాను సృష్టించిన విలయానికి శ్రీకాకుళం జిల్లా అతలాకుతలం అయింది. అపురూపంగా ఎన్నోఏళ్లుగా పెంచుకొన్న 22 వేల హెక్టార్లకు పైగా జీడిమామిడి తోటలు, 12 లక్షలకు పైగా కొబ్బరి చెట్లు దెబ్బతిని, దాదాపు 36,000 విద్యుత్ స్తంభాలు నేలమట్టమయి 1,06,592 మంది రైతులు నష్టపోయ్యారు. తోటలు నేలమట్టమై, తరాలుగా నివసిస్తున్న ఇళ్లు కుప్పకూలి కప్పులు ఎగిరిపోయి నీడకోల్పోయిన లక్షల మంది జీవంలేని కళ్లతో ఎదురు చూస్తున్న సమయంలో నేనున్నాను అధైర్య పడకండి ఆదుకుంటాను అంటూ వాతావరణం సహకరించకపోయినా, మోకాలి లోతు నీటిలో నడుస్తూ బాధితులను ఓదార్చారు. వందలాది ఇంజనీర్లను రంగంలోకి దించి వారం రోజుల్లోనే విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించారు.

ఏడు అడుగుల నీళ్లలో అర్థరాత్రి బోటు పై, పొక్లైనర్ బక్కెట్‌లో నిలబడి పరామర్శ

మొంథా తుపాను సృష్టించిన విలయానికి తీరప్రాంత ప్రజల జీవనం అస్తవ్యస్తమైపోయింది. తుపాను దాటికి పంటలు నీట మునిగి రైతులు నిండా మునిగి పొయ్యారు. ఎటు చూసినా పంట పొలాలు సముద్రాలను తలపించాయి. మొంథా తుపాను దాటికి 17 శాఖలకు చెందిన వివిధ రంగాలకు మొత్తం రూ.5,244 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం వెల్లడించింది. 250 మండలాల పరిధిలోని 1,434 గ్రామాలు, 48 పట్టణాలపై తుపాను ప్రభావం పడింది. 161 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైంది. సచివాలయంలో రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) కార్యాలయం నుంచి 'మొంథా' గమనాన్ని పరిశీలిస్తూ. ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా నివారించారు సీఎం చంద్రబాబు. బుడమేరు పొంగి విజయవాడను ముంచేసింది. గత 50 ఏళ్లలో ఎన్నడూ రానంత వరద రావడంతో విజయవాడ జలమయమయి జనజీవనం స్తంభించింది. ఇళ్ళు, రోడ్ల పై 7 అడుగులు మేర నీరు నిలిచింది. ఈ నేపధ్యంలో ఆపన్నులకు ఆపన్న హస్తం అందించేందుకు క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టి బాధితులను ఆదుకోవడంకోసం కంటి మీద కునుకు లేకుండా వరద ప్రాంతాల్లో పర్యటించి నేను వున్నాను అధైర్య పడకండి అంటూ భరోసా ఇచ్చేందుకు అర్ధరాత్రి స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి పరామర్శించారు సీఎం చంద్రబాబు. నిజానికి, సెక్యూరిటీ కారణాల రీత్యా వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించవద్దని నిఘా వర్గాలు సూచించాయి. అయినప్పటికీ 75 ఏళ్ల వయస్సు లో ఏడు అడుగుల నీళ్లలో అర్ధరాత్రి బోటు పై, పొక్లైనర్ బక్కెట్ లో నిలబడి భాధితులను పరామర్శించారు, గతంలో విపత్తులు విరుచు పడ్డప్పుడు ఏ ముఖ్యమంత్రి అన్నా ఏడు అడుగుల నీళ్లలో అర్ధరాత్రి బోటు పై తిరుగుతూ సాయం అందిస్తూ పరామర్శించిన పరిస్థితి వుందా?

అర్ధరాత్రి దాటాక కూడా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లు

ఇప్పుడు అర్నబ్ తుపాను తీవ్రతను గుర్తించిన సీఎం చంద్రబాబు ముందుస్తుగా సమర్థవంతమైన సహాయక చర్యలు, చేపట్టి లక్షలాది మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు ఆధునిక సాంకేతిక హెచ్చరికల వ్యవస్థ కారణంగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం అంచనా కంటే చాలా తక్కువకు పరిమితం చేశారు. అర్నబ్ అతి తీవ్ర తుపాను రాష్ట్రం పై విరుచుకు పడబోతుందని తెలిసిన దగ్గరనుండి పగలు, రాత్రి సమీక్షలు నిర్వహిస్తూనే ఉన్నారు. అర్ధరాత్రి దాటాక కూడా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహించారు. అక్కడి పరిస్థితిని సమీక్షిస్తూ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్స్ తీసుకుంటూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఎప్పటికప్పుడు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జరుగుతున్న సహాయక చర్యలను తెలుసుకున్నారు. తుపాను తీవ్రతను అడ్డుకోలేం కానీ మారిన పరిస్థితుల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని, తుపాను దశ, దిశను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని, నష్టాన్ని తగ్గించగలిగారు. ముందస్తు అప్రమత్తత, రియల్‌టైమ్ పర్యవేక్షణతో ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించారు. రాష్ట్ర వ్యాప్తంగా 249 మండలాల్లో 2,727 గ్రామాల్లో 3,25 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటల పై తుపాను ప్రభావం చూపగా ఇప్పటి వరకు ప్రాథమికంగా రూ.4,600 కోట్లకు పైగా నష్టం జరిగినట్లు సమాచారం. తుపాను కారణంగా ఏడుగురు మరణించినట్లు ధృవీకరించారు. రెండు రోజులుగా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని, అధైర్య పడవద్దని, అండగా ఉంటామని హామీ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు.

నాయకుడి తక్షణ స్పందన, కార్యాచరణే కీలకం

ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ తీరాన్ని అల్లకల్లోలం చేసి, చరిత్రలో నిలిచిపోయిన అత్యంత భయంకరమైన, అతిపెద్ద తుపానుల్లో 1977 దివిసీమ పెను తుపానుదే మొదటిస్థానం. 260 కి.మీ.కి పైగా వేగవంతమైన పెనుగాలులతో దివిసీమ (కృష్ణా జిల్లా) విధ్వంసమైంది. దాదాపు 10,000 మందికి పైగా మరణించినట్లు అంచనా. 1990లో సంభవించిన పెను తుపాను విలయతాండవం గుర్తులు కూడా ఇంకా మాసిపోలేదు. 230 కి.మీ. వరకు వేగంతో గాలులు వీచి కృష్ణా జిల్లా ముఖ్యంగా మచిలీపట్నం ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. 1996 హరికేన్ తుపాను 215 కి.మీ వరకు వేగంతో వీచిన గాలులతో కాకినాడ-యానాం కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాను విధ్వంసం చేసింది. ఇక రాష్ట్ర విభజన తర్వాత 2014లో సంభవించిన హుద్‌హుద్ తుపాను అత్యంత తీవ్ర తుపానుగా విదితమే. 185 కి.మీ- వరకు వీచిన గాలులకు విశాఖపట్నం ధ్వంసం అయింది. 2018లో తీవ్రమైన తిత్లీ తుపానులో గంటకు 165 కి.మీ, మొంథా తుపానులో గంటకు 120 కి.మీ, తాజా అర్నబ్ తుపాను సమయంలో 130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి. తీవ్ర ప్రకృతి వైపరీత్యాలు విరుచుకు పడినప్పుడు నాయకుడి తక్షణ స్పందన, ప్రణాళికాబద్ధమైన కార్యాచరణే ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారిస్తుంది. భయంకరమైన తుపానులు విరుచుకుపడిన వేళ ముందస్తు హెచ్చరికల వ్యవస్థల ఏర్పాటు నుండి, స్వయంగా క్షేత్రస్థాయిలో నిలబడి సహాయక చర్యలను పర్యవేక్షించడం వరకు చంద్రబాబు చూపిస్తున్న నిర్వహణా పటిమ సమర్థ పరిపాలనా దక్షతకు నిదర్శనం. ఏది ఏమైనా సర్వసన్నద్ధంగా విపత్తులను ఎదుర్కోవడంలో దేశ వ్యాప్తంగా చంద్రబాబుని మించిన నాయకుడు లేరు. తుపానుల రూపంలో చేసే విధ్వంసం కాచుకోవడం కొత్తకాదు. విలయాలను ఎదుర్కోవడంలో, ప్రజలను సకాలంలో అప్రమత్తం చేసి ఆదుకోవడంలో చంద్రబాబు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారు.

- నీరుకొండ ప్రసాద్

ప్రజాస్వామ్యంపై నీలి కుట్రలు, అధికారులపై బెదిరింపులు కట్టిపెట్టు!

ఇకనైనా సిగ్గు తెచ్చుకో జగన్!!

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తనదైన శైలిలో ప్రజాస్వామ్యంపై నీలికుట్రలు, దాడులు చేయడం ఆపడం లేదు. అసత్య కథనాలు, తప్పుడు వార్తలను కుంభాలు కుంభాలుగా వండి తన మానసపుత్రిక, విషపత్రిక సాక్షి ద్వారా ప్రజల్లోకి నెట్టాలని చేస్తున్న ప్రయత్నాలు సిగ్గుచేటు, ప్రజాస్వామ్య మనుగడకు చేటు. అభివృద్ధి, సంక్షేమం, కష్టాల్లో ఉన్నవారిని అదుకుని వారి మనసులు గెలుచుకుని తద్వారా ఏ ఎన్నికల్లో అయినా గెలుపును సాధించాలనుకోవడం నిజమైన నాయకుల లక్షణం. మాయమాటలు చెప్పడం, నోటికొచ్చిన హామీలు కుప్పలు కుప్పలుగా గుమ్మరించడం, అమాయక ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోవాలని చూడడం జగన్మోహన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకుల నిజ స్వరూపం. అంతే కాదు....ప్రజల్లో సానుభూతిని సాధించడం కోసం ఎప్పుడో చనిపోయిన తన తండ్రి ఫోటోను, పేరును వాడుకోవడం, కుటుంబ సభ్యుల్లో కీలకమైన వ్యక్తులను కదిరి గండ్రగొడ్డలితో లేపేయడం, ఆ రక్తపు మరకలను నారాసుర రక్తచరిత్ర అంటూ తన విషపుత్రిక సాక్షి ద్వారా చంద్రబాబు చేతికి అంటించేసి సానుభూతి ఓట్లు సాధించడం జగన్ నైజం అని వైసీపీ కార్యకర్తలే మాట్లాడుకునే స్థితికి ఆయన దిగజారిపోయాడు. దిగజారుడు రాజకీయాలు, కుటుంబ హత్యలతో సానుభూతి రాజకీయాలు, తనపై ప్రీప్లాన్డ్ దాడులు చేయించుకుని అమాయక యువత భవిష్యత్తను బలి తీసుకోవడాలు వంటివి జగన్ బ్రాండ్ రాజకీయాలు అని వైసీపీ నేతలే గుసగుసలాడుకుంటున్నారు. అధికారం కోసం తహతహలాడుతున్న జగన్ 2019 ఎన్నికలకు ముందు సొంత బాబాయ్‌నే లేపేశాడంటూ కుటుంబమంతా ఆయన వైపు వేళ్లు ఎత్తి చూపించే

స్థాయిలో చేసిన రాజకీయాలు...2029 ఎన్నికలు దగరపడుతున్న సందర్భంలో ఆ నాటికి ఎవరి వైపు కదిరి గొడ్డలి దూసుకువస్తుందో అని పార్టీలోని సీనియర్ నాయకులు, కుటుంబ సభ్యులు భయంతో వణికిపోతున్నారని పులివెందుల ప్రజల టాక్. ఇలాంటి హత్యా రాజకీయాలు చేసేవాళ్లు అధికారం కోల్పోయిన రెండున్నరేళ్ల తర్వాత ప్రజాస్వామ్యం అనే పదాన్ని ఊతపదంగా చేసుకుని మాట్లాడడం అత్యంత హాస్యాస్పదం.

నాడు ప్రతిపక్షపార్టీ అభ్యర్థులకు పోలీసులు రక్షణ కల్పించారా?

కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ సరిగా జరగలేదని, దాడులు, అకృత్యాలు జరిగాయని గుండెలు బాదుకుంటున్న జగన్మోహన్ రెడ్డి, సాక్షి విషపుత్రిక ఈ విషయంలో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆనాటి ప్రతిపక్షపార్టీ అభ్యర్థులకు అసలు రక్షణ కల్పించారా? నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి చేతికి ఇవ్వనిచ్చారా? రక్షణ కల్పించండి మహాప్రభో అని అడిగితే పోలీసులు పట్టించుకున్నారా? ఎవరైనా ప్రతిపక్ష అభ్యర్థిని పోలీసులు తమ వాహనాల్లో ఎక్కించుకుని నామినేషన్లు వేయించారా? అనే ప్రతి ప్రశ్నకు జగన్ సమాధానం చెప్పాలి. నామినేషన్లు వేసేందుకు వెళ్లిన టీడీపీ అభ్యర్థులను వైసీపీ కార్యకర్తలు తోడేళ్లలా వేటాడి, వారిపై దాడులు చేసి, వారి చేతిలో నామినేషన్ పత్రాలు లాక్కుని చించేయలేదా? వారికి అండగా వెళ్లిన టీడీపీ నాయకులపై హత్యాయత్నాలు చేయించలేదా? జగన్మోహన్ రెడ్డి నేడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే వైసీపీ కార్యకర్తలు, నాయకులే అవాక్కవుతున్నారు. కూటమి ప్రభుత్వం అత్యంత పాదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టబద్ధంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తుంటే....జగన్ ఓర్వలేక, కూటమి ప్రభుత్వానికి దక్కుతున్న ప్రజాదరణను తట్టుకోలేక విషప్రచారాలు చేయడం నిజంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం గాక మరొకటి కానే కాదు.

స్థానిక ఎన్నికల్లో జగన్‌కు అభ్యర్థులు కరువు

స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ నుండి పోటీ చేయడానికి జగన్ దగ్గర అభ్యర్థులు కరువయ్యారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవర్నీ కనీసం కన్నెత్తి చూడలేదు. కష్టాలు చెప్పుకునేందుకు ఒక్కరిని కూడా దగ్గరకు రానివ్వలేదు. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ ఐదంచెల రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని, కార్యకర్తల కష్టాలను తన గడపను తాకనివ్వకుండా చేశాడు. ఒకవేళ ఎవరైనా జగన్‌పై అతినమ్మకంతో వినతిపత్రాలతో వస్తే... ప్యాలెస్‌కు వెళ్లే మార్గం వద్ద ఏర్పాటు చేసిన మొదటి చెక్ పోస్ట్ వద్ద ఉన్న హోం గార్డులు, కానిస్టేబుళ్లు, ఏఆర్ పోలీసులే ఆ వినతిపత్రాలను తీసుకుని వాటిని ప్రక్కనే ఉన్న గుంటూరు మెయిన్ కెనాల్‌లో విసిరేసేవారు. ఇవన్నీ తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డికి తమ అవసరం వచ్చిన సమయంలో ముఖం చాటేయాలని 2024కు ముందే నిర్ణయించుకున్నారు. అందుకే సార్వత్రిక ఎన్నికల్లో 11సీట్లకు జగన్ పరిమితమై లెవన్ రెడ్డిగా మారాల్సి వచ్చింది. ఆ ప్రభావంతోనే నేటి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయడానికి అభ్యర్థులు కరువయ్యారు. ఈ నేపథ్యంలోనే వైసీపీ నుండి సరైన నాయకులు పోటీకి దొరకపోవడంతో కొంతమంది అమాయక ప్రజలను తమ పార్టీనుండి పోటీ చేయాలని వైసీపీ ఇన్చార్జులు బలవంతంగా బరిలోకి దించారు. వారిలో కొంతమంది ఆర్థిక స్తోమత లేక నామినేషన్లను విత్ డ్రా చేసుకోవడం, మరికొంతమంది అసలు నామినేషన్లే వేయకుండా ఇళ్లకు పరిమితం కావడంతో జగన్ కు మింగుడుపడని అంశంగా పరిణమించింది. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసం జగన్ కూటమి ప్రభుత్వంపై అక్కసును వెళ్లగక్కడం ఎంతవరకు సమంజసం? నారాసుర రక్తచరిత్ర వార్తల మాదిరిగానే నేటి స్థానిక సంస్థల ఎన్నికల్లో జగన్ తన పార్టీ వైఫల్యాలను కూటమి ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి చంద్రబాబుపై నెట్టేసి చేతులు దులుపుకోవాలని చేస్తున్న ప్రయత్నాలు తప్ప మరొకటి కాదు అని పబ్లిక్ టాక్.

పెద్దిరెడ్డిని, రోజాని ఇన్చార్జులుగా తప్పించే దమ్ముందా?

కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల్లో ఉన్న ఆదరణ నేపథ్యంలో రాష్ట్రంలో పలు ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మరికొన్ని స్థానాల్లో వైసీపీ నుండి నామినేషన్లు వేసిన వారు సైతం జగన్ పై నమ్మకం కోల్పోయి టీడీపీ కండువాలు కప్పుకుని తాడేపల్లి ప్యాలెస్ కు ఊహించని షాక్ ఇచ్చారు. స్థానిక ఎన్నికలకు రెండు, మూడు నెలల ముందు నుండి జగన్ అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలు, జోనల్ ఇన్చార్జులతో అనేక సమీక్షలు, సమావేశాలు నిర్వహించాడు. ఎక్కడైనా ఏకగ్రీవం అయితే అక్కడ ఇన్చార్జులను మార్చేస్తానని బెదిరించాడు. అయినప్పటికీ ఏకగ్రీవాలు గణనీయంగా నమోదు కావడంతో జగన్ కు మైండ్ బ్లాంక్ అయ్యింది. జగన్ కి నిజంగా మాటమీద నిలబడే లక్షణాలు ఉంటే పుంగనూరు మున్సిపాలిటీ ఏకగ్రీవం అయిన నేపథ్యంలో అక్కడ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఇన్చార్జి పదవి నుండి తొలగించగలడా? నగరిలో రోజాని ఇన్చార్జిగా తీసేయగలడా? ఇలా తన కులానికి సంబంధించిన ఇన్చార్జులు ఉన్నచోట ఏకగ్రీవాలు అయిన ప్రాంతాల్లో ఇన్చార్జులను మార్చే దమ్ముందా? సొంత పార్టీ నాయకులను సైతం బెదిరింపులకు గురిచేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేయాలని జగన్ అదుగడుగునా ప్రయత్నాలు చేయడం దుర్మార్గం.

ఐపీఎస్‌లపై ఉగ్రవాదిలా నీచపు రాతలు

జగన్మోహన్ రెడ్డి తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పోలీసు వ్యవస్థను తన ప్రైవేటు సైన్యంగా మార్చుకున్న విషయాన్ని అనేక సందర్భాల్లో రాష్ట్రమంతా చూసింది. ప్రశ్నించే గళాలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేయడం, అక్రమంగా జైళ్లలో పెట్టడం, కస్టోడియల్ టార్చర్లు చేయడం, ఎంపీలను సైతం పోలీసులతో కిడ్నాప్ చేయించి కొట్టించడం, బెదిరించడం వంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడడానికి జగన్ పోలీసులను దుర్వినియోగం చేశాడు. నేడు ప్రజాస్వామ్యాన్ని రక్షించే సైన్యంలా పోలీసు వ్యవస్థ పనిచేస్తుంటే జగన్ ఓర్చుకోలేకపోవడం దుర్మార్గం. అంటే... జగన్ తాను, తన పార్టీ చేసే విధ్వంసాలను చూస్తూ కూర్చుంటే మంచి పోలీసులు, అడ్డుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడితే చెడ్డపోలీసులా? ఇదే జగన్ కి పోలీసు వ్యవస్థపై ఉన్న నమ్మకం? వివేకా హత్యకేసులో ప్రధానసాక్షిగా ఉన్న సీఐ శివశంకర్ రెడ్డి మొదలు సీబీఐ అధికారులను బెదిరించడం, తనకు గులాంగిరి చేయని పోలీసులను వేధించడానికి అలవాటుపడిన జగన్ కి కూటమి ప్రభుత్వంలో పోలీసుల పనితీరు కచ్చితంగా నచ్చదు. ఎందుకంటే ప్రజాస్వామ్యయుతంగా పనిచేసే వ్యవస్థలు ఏవీ జగన్ కి నచ్చవు. కరెక్టుగా పనిచేసే పోలీసులపై సాక్షి విషపత్రికలో అడ్డగోలు రాతలు రాసి, అధికారులను భయపెట్టాలని చూడడం దేనికి నిదర్శనం. పారదర్శకంగా పనిచేస్తున్న రిటర్నింగు అధికారులను సైతం భయపెట్టేలా నీచపు రాతలు రాయించడం జగన్ మనస్తత్వాన్ని నిలువెత్తు నిదర్శనం కాదా? అఖిలభారత సర్వీసు అధికారులు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ట్రైనింగ్ తీసుకున్నారంటూ ఉగ్రవాదిలా నీచపు రాతలు రాయించడం జగన్ లోని ఉగ్రవాద లక్షణాలకు నిదర్శనం కాదా? ఇలాంటి నీచులు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడడం హాస్యాస్పదం కదా? వీళ్లకు అసలు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు, విలువలు ఉన్నాయా? వైనాట్ 175 అని విర్రవీగిన జగన్మోహన్ రెడ్డిని 11స్థానాలకు పరిమితం చేసి, ప్రజాస్వామ్యం పవర్ ఏంటో చూపించింది. ప్రజాస్వామ్యానికి మనం ఏమి ఇస్తామో, అదే మనకు తిరిగి ఇస్తుందని జగన్ కి ఇంకా తత్వం బోధపడలేదు. అందుకే నేటికీ ప్రజాస్వామ్యంపై దాడులకు పాల్పడేలా వ్యవహరిస్తున్నాడు. 151 నుండి 11కు పడిపోయామే అని సిగ్గుపడాల్సిందిపోయి.....ప్రజలు నిర్మించుకున్న ప్రజాస్వామ్యయుత ప్రభుత్వంపై బురదజిమ్మడం సిగ్గుమాలిన చర్యే. జగన్ ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి. అధికారులపై బెదిరింపులు ఆపాలి. లేదంటే భవిష్యత్తులో ఊహించని స్థాయిలో ప్రజాస్వామ్యమే జగన్‌కి దిమ్మతిరిగే రిటర్న్ గిఫ్ట్ ఇవ్వడం ఖాయం.

- మునీంద్ర కొడాలి

పొలిటికల్ ఎనలిస్ట్, సీనియర్ జర్నలిస్ట్.

జగన్మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రజాస్వామ్యం ఉందా?

ముఖ్యమంత్రిగా 5ఏళ్లు పనిచేసినసమయంలో రాష్ట్రంలో అసలు ఎటువైపు అయినా ప్రజా స్వామ్యం అనే పదం వినిపించిందా.. లేదా అనేది జగన్ ఒక్కసారి పునరాలోచించుకుంటే మంచిది. అధికారంలో ఉండగా అడుగడుగు నా ప్రజాస్వామ్యాన్ని అధఃపాతాళానికి తొక్కిన జగన్మోహన్‌రెడ్డి... నేడు ప్రజాస్వామ్యం అనే పదాన్ని వాడుతుంటే ప్రజాస్వామ్యం పొట్ట చెక్కలయ్యేలా నవ్వుతోందని గ్రహిస్తేమంచిది. వైసీపీ అధికారంలో ఉండగా నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని తాడేపల్లి ప్యాలెస్ లాకర్లో దాచిపెట్టి, రౌడీరాజ్యాన్ని ప్రదర్శించిన విషయాన్ని జగన్ మరచిపోయాడా? నాటి స్థానిక ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాలూ ఏకగ్రీవం అవ్వాల్సిందేనని ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులకు హుకుం జారీచేసిన విషయాన్ని మరచిపోయాడా? నామినేషన్లు దాఖలు చేయడానికి వెళ్లే ఆనాటి ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులపై దాడులు చేసి, వారి నామినేషన్ పత్రాలు లాక్కుని చించేయాలని ఆదేశాలు ఇచ్చిన విషయాలు గుర్తులేవా? అన్యాయం జరిగిందని చెప్పుకోవడానికి తన పాలనలో పోలీసులు, స్టేషన్లు సామాన్యుల కోసం పనిచేశాయో, లేదో మరచి పోయాడా? ప్రతిపక్షపార్టీ నాయకులను నిండు సభలో అవమానించి ప్రజాస్వామ్యాన్ని చట్టసభల వేదికగా అపహాస్యం చేసిన సమయంలో వెకిలినవ్వులు నవ్విన విషయాన్ని జగన్ మరచిపోయాడా? ఆ సమయంలో ప్రజాస్వామ్యం గుర్తుకురాలేదా? ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన జగన్ నేడు ప్రజాస్వామ్యం అంటూ పాటపాడుతుంటే ప్రజాస్వామ్య వ్యవస్థలు నవ్వుతున్నా యని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఓటమిని జీర్ణించుకోలేక హింసను ప్రేరేపిస్తున్న జగన్

స్థానిక సంస్థల ఎన్నికల పోటీల్లో వైసీపీ ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గిపోవడంతో జగన్ కు గుబులు పట్టుకుంది. తన పార్టీని 2029 ఎన్నికలు వచ్చేనాటికి ప్రజలు మరచిపోతారేమో అనే భయంతో జగన్ వణికిపోతున్నాడు. ముఖ్యంగా తాను కంచుకోటగా చెప్పుకునే పులివెందులలోనే ప్రజలను అమ్మా నన్ను మరచిపోవద్దు....నేను వైఎస్ఆర్ కుమారుడిని అని గుర్తు చేసుకోవాల్సిన దుస్థితికి జగన్ వచ్చేశాడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ పోటీచేసే ప్రతి ప్రాంతంలో తన పార్టీ నాయకులు, కార్యకర్తలు.. అధికార కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయాలని, హింసాత్మక ఘటనలు సృష్టించాలని, ఎవరికి ఏమైనా నేను చూసుకుంటాను అంటూ జగన్ రాష్ట్రంలో హింసను ప్రేరేపించిన ఘటనకు పులివెందుల వేదికైంది. జగన్ మాటల్లో వైసీపీ ఉనికిని కాపాడుకునేందుకు తాను రాష్ట్రంలో ఏమైనా చేస్తాం, రౌడీయిజం చేస్తాం, ఎవడైనా ఇదేంటని అడిగితే దాడులు చేస్తాం అని చెప్పకనే చెప్పినట్లు స్పష్టమైంది. ఒకరకంగా చెప్పాలంటే పోలీసు వ్యవస్థకు జగన్ ఒకరకంగా సవాల్ విసిరనట్లే చెప్పుకోవాలి. స్థానిక ఎన్నికల రోజున వైసీపీ ఎలాంటి దుర్మార్గాలకు ఒడిగడుతుందో, ఎవరి రక్తాన్ని కళ్లచూస్తారో అనే ఆందోళన రాష్ట్ర ప్రజల్లో నెలకొందని చెప్పక తప్పదు.

చెప్పాం! చేస్తున్నాం!!!

కూటమి ప్రభుత్వంతోనే పట్టణాల ప్రగతి

అభివృద్ధి కొనసాగాలంటే కూటమి అభ్యర్థులకే ఓటేయాలి

పట్టణం అంటే కేవలం కొన్ని భవనాలు, రహదారులు, వ్యాపార సముదాయాలు మాత్రమే కాదు. అక్కడ నివసించే ప్రతి కుటుంబానికీ సురక్షితమైన తాగునీరు అందాలి. రహదారులు గుంతలు లేకుండా ఉండాలి. మురుగునీరు రోడ్లపైకి రాకూడదు. వర్షం పడితే కాలనీలు మునిగిపోకూడదు. వీధులన్నీ వెలుగులతో నిండాలి. పేద కుటుంబాలకు సొంత ఇల్లు ఉండాలి. ప్రజలు తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి మారాలి. ఇవన్నీ ప్రజలు కోరుకునే కనీస సౌకర్యాలు. అలాంటి అవసరాలను గుర్తించి, పట్టణాలను పరిశుభ్రంగా, సురక్షితంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

ఇది కేవలం హామీల ప్రభుత్వం కాదు.. చెప్పిన మాటలను పనుల రూపంలో చూపించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం.

పేదల సొంతింటి కలకు భరోసా

సొంతిల్లు అనేది ప్రతి పేద కుటుంబం జీవితకాల స్వప్నం. అద్దె ఇళ్లలో ఎన్నో ఇబ్బందులు పడే కుటుంబాలకు సొంత గూడు ఉంటే ఆ భరోసానే వేరు. ఈ లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షలకు పైగా టిడ్కో, పీఎంఏవై గృహాలను లబ్ధిదారులకు అందించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసింది. విశాఖపట్నంలో 28వేల కుటుంబాలకు, విజయవాడలో 24వేల కుటుంబాలకు, మంగళగిరిలో 6వేల కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీతో పాటు నెల్లూరులో 2,600 కుటుంబాలకు శాశ్వత పట్టాలు అందించే చర్యలు చేపట్టింది. పేదల జీవితాల్లో స్థిరత్వం తీసుకురావడం, సొంతింటి కలను నిజం చేయడం పట్టణాభివృద్ధిలో కీలకమైన భాగం.

ఆకలికి అన్న క్యాంటీన్.. పేదలకు ఆత్మగౌరవం!

రోజువారీ కూలీలు, ఆటో డ్రైవర్లు, కార్మికులు, చిరు వ్యాపారులు... ఇలా కష్టపడి పనిచేసే వారికి తక్కువ ధరకు నాణ్యమైన భోజనం అందడం ఎంతో అవసరం. అందుకే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ద్వారా పేదలకు అండగా నిలిచే కార్యక్రమాన్ని ప్రభుత్వం కొనసాగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 269 అన్న క్యాంటీన్ల ద్వారా కోట్లాది భోజనాలను అందించడం పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను తెలియజేస్తోంది. ఆకలి తీర్చడమే కాదు.. సంపాదనలో ఎక్కువ భాగం భోజనానికే ఖర్చు చేయాల్సిన పరిస్థితిని తగ్గించడం ఈ కార్యక్రమ ఉద్దేశం.

ప్రతి ఇంటికీ తాగునీరు.. ప్రతి వీధికీ మెరుగైన సౌకర్యాలు

తాగునీటి కోసం మహిళలు, కుటుంబాలు ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో పట్టణ నీటి సరఫరా వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపడుతోంది. AMRUT, AIIB, UIDF వంటి పథకాల ద్వారా వేల కోట్ల రూపాయలతో నీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తోంది. సుమారు 33 లక్షల కుటుంబాలకు సురక్షిత తాగునీరు అందించే లక్ష్యంతో పాటు, 9.11 లక్షల గృహాలకు కుళాయి కనెక్షన్లు కల్పించే దిశగా చర్యలు చేపడుతోంది. ఎంపిక చేసిన పట్టణ ప్రాంతాల్లో 24 గంటల నిరంతర నీటి సరఫరాను ప్రయోగాత్మకంగా అమలు చేసే ప్రయత్నం కూడా జరుగుతోంది. తాగునీటితో పాటు మురుగునీటి నిర్వహణ, వర్షపు నీటి పారుదల, ఆధునిక రహదారులు, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి వంటి మౌలిక సదుపాయాలపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. AMRUT 2.0 ద్వారా రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లో ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరిచే కార్యక్రమాలు చేపడుతోంది. సుమారు 190 జలాశయాల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటూ వరద ముప్పును తగ్గించేందుకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తోంది.

చెత్త పన్ను రద్దు.. స్వచ్ఛమైన పట్టణాలే లక్ష్యం

ప్రజలపై ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో సుమారు రూ.250 కోట్ల మేర చెత్త పన్నులను రద్దు చేయడం ద్వారా ఉపశమనం కల్పించింది. మరోవైపు, పరిశుభ్రమైన పట్టణాల నిర్మాణం కోసం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పేరుకుపోయిన పాత వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించే లక్ష్యంతో ఇప్పటికే 1.36 కోట్ల టన్నుల వ్యర్థాల శుద్ధి, తొలగింపు జరిగినట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఇంటింటి చెత్త సేకరణను బలోపేతం చేసేందుకు స్వచ్ఛ రథాలు, ఈ-ఆటోలు, ట్రైసైకిళ్లను వినియోగిస్తోంది. వ్యర్థాలను తొలగించడమే కాకుండా వాటిని శాస్త్రీయంగా నిర్వహించి విద్యుత్ ఉత్పత్తి వంటి ఉపయోగకరమైన మార్గాల్లో వినియోగించేందుకు వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుపై దృష్టి సారిస్తోంది. పరిశుభ్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు.. ప్రజల భాగస్వామ్యంతో సాధించాల్సిన సామాజిక లక్ష్యం.

ప్రజల చేతుల్లోనే డిజిటల్ మున్సిపల్ సేవలు

ఒక చిన్న పని కోసం మున్సిపల్ కార్యాలయం చుట్టూ పదేపదే తిరగాల్సిన పరిస్థితి మారాలి. ఆస్తి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, వివాహ నమోదు, ఫిర్యాదులు వంటి సేవలను ఒకే వేదికపై అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో పురమిత్ర డిజిటల్ వేదికను అభివృద్ధి చేస్తోంది. 123 పట్టణ స్థానిక సంస్థలకు సమగ్ర వెబ్‌సైట్, కామన్ డ్యాష్‌బోర్డ్ ఏర్పాటు ద్వారా మున్సిపల్ సేవలను మరింత సులభతరం చేసే ప్రయత్నం చేస్తోంది. భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియలో సెల్ఫ్ సర్టిఫికేషన్, డీమ్డ్ పర్మిషన్ వంటి సంస్కరణలతో అనవసర జాప్యాన్ని తగ్గించేందుకు చర్యలు చేపడుతోంది. పట్టణ పాలనలో సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, వ్యాపారాలు, నిర్మాణ రంగానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ఈ సంస్కరణల లక్ష్యం.

రూ.11,359 కోట్లతో పట్టణ మౌలిక వసతులకు కొత్త ఊపు

పట్టణాభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌ను అమలు చేస్తోంది. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల పరిధిలో రూ.11,359 కోట్ల పనులు చేపడుతున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. వీటిలో రహదారులు, సెంట్రల్ మీడియన్లు, వీధి దీపాలు, పార్కులు, మురుగునీటి వ్యవస్థల అభివృద్ధికి ప్రాధాన్యం కల్పిస్తోంది. సుమారు 2,165 కిలోమీటర్ల రహదారులు, 502 పార్కులు, 391 కిలోమీటర్ల వీధి దీపాల వ్యవస్థతో పాటు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించింది. 2026-27 బడ్జెట్‌లో మున్సిపల్ శాఖకు రూ.14,538.68 కోట్లు కేటాయించడం ద్వారా పట్టణాభివృద్ధికి ఆర్థిక ప్రాధాన్యత ఇచ్చింది. పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించడం కూడా పట్టణాల పరిశుభ్రతలో కీలక పాత్ర పోషించే కార్మికుల పట్ల బాధ్యతను ప్రతిబింబిస్తోంది.

జాతీయ స్థాయిలో గుర్తింపు.. స్వర్ణాంధ్ర వైపు అడుగులు

పట్టణ పారిశుధ్యం, ప్రజా సేవలు, మహిళా సంఘాల సాధికారత వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. విజయవాడ, గుంటూరు, తిరుపతి, విశాఖపట్నం, రాజమహేంద్రవరం వంటి నగరాలకు వివిధ విభాగాల్లో వచ్చిన పురస్కారాలు పట్టణాభివృద్ధికి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తున్నాయి. ఈ గుర్తింపులు మరింత మెరుగైన పనితీరుకు బాధ్యతను కూడా పెంచుతున్నాయి.

అభివృద్ధి ఆగకూడదు.. పట్టణాల ప్రగతి కొనసాగాలి

ఒక పట్టణం అభివృద్ధి చెందితే అక్కడి వ్యాపారాలు వృద్ధి చెందుతాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. పిల్లలకు మెరుగైన పరిసరాలు, మహిళలకు సౌకర్యవంతమైన జీవనం, వృద్ధులకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయి. అందుకే పట్టణాభివృద్ధి అంటే కేవలం సిమెంట్ రోడ్లు వేయడం కాదు.. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం. 2024లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికి కొత్త ప్రణాళికలు, మౌలిక వసతుల ప్రాజెక్టులు, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతోంది. అయితే, ప్రకటించిన లక్ష్యాలు అన్నీ పూర్తయిన ఫలితాలుగా భావించకుండా, ప్రతి పనీ నాణ్యతతో పూర్తై ప్రజలకు అందేలా పర్యవేక్షించడం కూడా అంతే ముఖ్యం. అభివృద్ధి ఫలాలు ప్రతి కాలనీకి, ప్రతి వార్డుకు, ప్రతి పేద కుటుంబానికి చేరినప్పుడే ఈ ప్రయత్నాలకు పూర్తి అర్థం ఉంటుంది.

చెప్పాం.. చేస్తున్నాం!

పట్టణాల అభివృద్ధికి అడుగులు వేస్తున్నాం!
ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాం!
పట్టణాల్లో మెరుగైన రహదారులు కావాలన్నా, ప్రతి ఇంటికీ తాగునీరు అందాలన్నా, పేదలకు సొంతిళ్లు కలగాలన్నా, పరిశుభ్రమైన పరిసరాలు నిర్మించాలన్నా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలి. అందుకు ప్రజల భాగస్వామ్యం, ప్రభుత్వ జవాబుదారీతనం రెండూ అవసరం.
మీ ఓటు కేవలం ఒక అభ్యర్థిని ఎన్నుకోవడానికి మాత్రమే కాదు.. మీ పట్టణ భవిష్యత్తును నిర్ణయించడానికి కూడా!
పట్టణాల ప్రగతి కొనసాగాలి.. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందాలి.. స్వచ్ఛమైన, సురక్షితమైన, ఆధునిక పట్టణాల నిర్మాణం ముందుకు సాగాలి. ఈ లక్ష్యంతో కూటమి అభ్యర్థులకు మద్దతు తెలపండి. కూటమికి ఓటు వేయండి.. అభివృద్ధికి బాట వేయండి!
కూటమికి ఓటు-పట్టణాల ప్రగతికి బాట!

శశికుమార్
తెలుగుదేశం సైనికుడు

జీవీఎంసీ ఎన్నికల్లో కూటమిని గెలిపించండి : మంత్రి డోలా

●విశాఖ నగర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం... గొడ్డలి పార్టీ అభివృద్ధికి అవరోధం

విశాఖపట్నం (చైతన్యరథం): జీవీఎంసీ ఎన్నికల్లో కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విశాఖ ప్రజలను విశాఖ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు. శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ... నవంబర్ 1 తేదీన జరగనున్న జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత 5 ఏళ్ళు దందాలు దౌర్జన్యాలు, భూ కబ్జాలు తప్ప విశాఖ నగరానికి వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. కూటమి రెండున్నరేళ్ల పాలనలోనే విశాఖ నగరానికి ప్రతిష్టాత్మక సంస్థ గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలు, పెట్టుబడులు తీసుకువచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ విశాఖను ఐటీ హబ్‌గా దేశంలోనే నెం.1 సిటీగా తీర్చిదిద్దుతున్నారన్నారు. విశాఖ నగరంలో 28,500 మంది పేదలకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసి పేదల సొంతింటి కల నిజం చేశామన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల ఎన్నో ఏళ్ల కల విశాఖ రైల్వే జోన్ సాధించామని, విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందన్నారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉమ్మడి విశాఖ జిల్లాకు నీరు అందించామన్నారు. పెట్టుబడులు ఆకర్షించేందుకు పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ నిర్వహించామని, యోగాంధ్ర వంటి భారీ కార్యక్రమాల నిర్వహణతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖ ఖ్యాతి మరింత పెంచామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు.

కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి : వీఎంఆర్‌డీఏ ఛైర్మన్

విశాఖపట్నం (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థుల ప్రచారం జోరుగా సాగుతోంది. తూర్పు నియోజకవర్గం పరిధిలోని 20వ వార్డు తెదేపా అభ్యర్థిని పల్లా ఉమారాణి, 24వ వార్డు టీడీపీ అభ్యర్థిని బైరెడ్డి రాజ్యలక్ష్మీ తదితరులకు మద్దతుగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పట్టాభి తదితరులతో కలిసి వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ ప్రచారం చేశారు. ఆయా వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను నేరుగా కలిసి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు నేతృత్వంలో నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దారని కొనియాడారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నివార్డుల్లోను తాగునీరు, విద్యుత్ దీపాలు, కాలువలు, రహదారుల నిర్మాణం వంటివి చేపట్టారని, ఇందుకోసం భారీగా నిధులు కేటాయించటం జరిగిందన్నారు. పారదర్శక పాలన కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

విజయవాడ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొండా ఉమా

విజయవాడ (చైతన్యరథం): సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో శుక్రవారం ఉదయం ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా 73, 74, 68వ డివిజన్లలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 73వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేట జీ ప్లస్ అపార్ట్‌మెంట్స్ బస్ స్టాప్ వద్ద ప్రారంభమైన ఎన్నికల ప్రచారం డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం, కనకదుర్గ అమ్మవారి గుడి మీదుగా రాజరాజేశ్వరి పేట నుంచి సింగ్‌నగర్ వెళ్లే మార్గంలో కొనసాగింది. అనంతరం 74వ డివిజన్‌లో గుండపు చలపతిరావు వీధి నుంచి తోటవారి వీధి మీదుగా విశాల్ మార్ట్ వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తదుపరి 68వ డివిజన్‌లో పసుపుతోట రాములవారి గుడి వద్ద నుంచి పసుపుతోట 1వ, 2వ రోడ్లలో పర్యటిస్తూ స్థానిక ప్రజలను కలిశారు. విజయవాడ నగర సమగ్ర అభివృద్ధికి ఎన్డీఏ కూటమి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

చెప్పాం.. చేస్తున్నాం.. చేసి చూపిస్తాం : మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం (చైతన్యరథం): గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం. చెప్పిన ప్రతి పనినీ పూర్తి చేస్తూ పాలన సాగిస్తున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అభివృద్ధి పాలనకు మద్దతు తెలపాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మచిలీపట్నం మున్సిపాలిటీ పరిధిలో మేయర్ అభ్యర్థి అబ్దుల్ అబీదాతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే కృతనిశ్చయంతో పని చేస్తుంటే.. వైసీపీ పాలకులు మాత్రం చొక్కాలు మడతపెడతాం, నరుకుతాం, రప్పా రప్పా అంటూ గొడ్డలి సంస్కృతి విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రం కోసం పని చేసేదెవరో.. రాష్ట్రాన్ని రక్తసిక్తం చేయాలనుకుంటున్నదెవరో ప్రజలు గుర్తించి ఎన్నికల్లో ఓటు వేయాలి. మచిలీపట్నం నియోజకవర్గం పరిధిలో తాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యమిచ్చి పూర్తి చేస్తున్నాం. 2014-19 మధ్య మచిలీపట్నంలో చేసిన అభివృద్ధి తప్ప.. వైసీపీ పాలనలో వీసమెత్తు అభివృద్ధి కూడా జరగలేదు. మళ్లీ ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చాక పనులు వేగవంతమయ్యాయి. 15వ ఆర్థిక సంఘం, సాస్కి, హామ్ నిధులు తీసుకొచ్చి మచిలీపట్నంలో సుమారు రూ.954 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేశాం. మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసేందుకు కట్టుబడి పని చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

గుంటూరు నగర అభివృద్ధి కూటమితోనే సాధ్యం : ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగర కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన-టీడీపీ-బీజేపీ ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్ శుక్రవారం గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాల పరిధిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా 4వ, 6వ, 73వ, 27వ, 30వ, 31వ, 43వ, 65వ డివిజన్లలో పర్యటించి, కూటమి కార్పొరేటర్ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక ప్రజలను నేరుగా కలుసుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలు, స్థానిక అవసరాలను తెలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దేగల ప్రభాకర్ మాట్లాడుతూ... గుంటూరు నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నా, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నా, స్థానిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నా ఎన్డీఏ కూటమి నాయకత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు.

ప్రజల నుంచి విశేష స్పందన.. కూటమి అభ్యర్థులదే విజయం!

● 100% స్ట్రైక్ రేటుతో గెలుస్తాం: ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

విజయనగరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విజయనగరం పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ, ఏపీ స్టేట్ తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ పాలవలస యశస్విని ఆధ్వర్యంలో శుక్రవారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ... ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి కూటమి ప్రభుత్వానికి విశేష ఆదరణ, అభిమానం లభిస్తున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ, తమకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ మద్దతు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల నుంచి లభిస్తున్న ఈ అపూర్వ స్పందన కూటమి నాయకత్వంపై వారికి ఉన్న విశ్వాసానికి నిదర్శనమని, కూటమి నాయకత్వం బలపరిచిన అభ్యర్థులు 100% స్ట్రైక్ రేటుతో ఘన విజయం సాధిస్తారనే పూర్తి ధీమా ఉందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు స్పష్టం చేశారు.

కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

విజయనగరం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా విజయనగరం మండలం నారాయణపురం ఎంపీటీసీ పరిధిలో గల పడాలపేట, గొల్లలపేట ఎంపీటీసీ పరిధిలోని రీమాపేట గ్రామాలలో పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి, ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి కూటమి పార్టీలు బలపర్చిన జడ్పీటీసీ మరియు ఎంపీటీసీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామంలో ప్రజలనుద్దేశించి నిర్వహించిన సమావేశంలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తూర్పుకాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్పర్సన్ పాలవలస యశస్వి పాల్గొన్నారు. జడ్పీటీసీ అభ్యర్థి వేచలపు శ్రీనివాసరావు, నారాయణపురం ఎంపీటీసీ (పడాలపేట) అభ్యర్థిని పప్పల రాధ, గొల్లలపేట ఎంపిటిసి (రీమాపేట) అభ్యర్థిని సనపతి రామయమ్మ పాల్గొన్నారు.

ఎస్.కోటలో స్థానిక సమరంలో సైకిల్ జోరు

●ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ముమ్మర ప్రచారం... టీడీపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు

శృంగవరపుకోట (చైతన్యరథం): శృంగవరపుకోట నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎస్.కోట మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి విస్తృతంగా పర్యటించారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల తరపున ఆమె గ్రామగ్రామాన సుడిగాలి పర్యటన చేపట్టి ప్రజలను నేరుగా కలుసుకుని మద్దతు కోరారు. పర్యటన సాగిన ప్రతి గ్రామంలోనూ పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పెదఖండేపల్లి, రాజీపేట, భవానినగర్, భర్తాపురం, అడ్డతీగ, గవరపాలెం, చినఖండేపల్లి, ముసిడిపల్లి, దొర్లపాలెం గ్రామాల్లో పర్యటించారు. మహిళలు, వృద్ధులు, యువతతో మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, సంక్షేమం మరియు అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో సైకిల్ జెండా ఎగరాలని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

సైకిల్ గుర్తుకు ఓటేసి అభ్యర్థులను ఆశీర్వదించండి: ఎమ్మెల్యే లలితకుమారి

ఎస్.కోట సమగ్ర వికాసం కోసం టీడీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని లలితకుమారి విజ్ఞప్తి చేశారు. ఎస్.కోట జెడ్పీటీసీ అభ్యర్థి దోకుల సునీత, పెదఖండేపల్లి ఎంపీటీసీ అభ్యర్థి గొంప చిట్టెమ్మ, ముసిడిపల్లి ఎంపీటీసీ అభ్యర్థి గడబంటి యశోదర దేవి, మూలబొడ్డవర ఎంపీటీసీ అభ్యర్థి అదారి సూరి అప్పారావుల ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకులను ఎన్నుకోవడం ద్వారానే గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడతాయని ఆమె స్పష్టం చేశారు.

మూడు డివిజన్లలో రూ.20 కోట్ల అభివృద్ధి పనులు

● 37, 38, 40 డివిజన్ల డోర్ టు డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగరంలోని 37, 38, 40 డివిజన్లలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో పర్యటించి ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులతో పాటు ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలించారు. స్థానిక ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గత రెండేళ్లలో ఆయా డివిజన్లలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు వివరించారు. 37వ డివిజన్‌లో రూ.6.50 కోట్లు, 38వ డివిజన్‌లో రూ.7.28 కోట్లు, 40వ డివిజన్‌లో రూ.6.20 కోట్లు వెరసి దాదాపు రూ.20 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అంతేకాకుండా పూర్తయిన పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులు, భవిష్యత్తులో చేపట్టనున్న ప్రతిపాదిత పనుల వివరాలను కరపత్రాల రూపంలో ప్రజలకు అందజేశారు. అభివృద్ధి పనులపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ, ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. చెప్పిందే చేస్తాం... చేసిందే చెప్తాం అనే నినాదానికి అనుగుణంగా అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందుంచుతూ ఈ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అరాచక శక్తులకు గుణపాఠం చెప్పండి.. అభివృద్ధికి పట్టం కట్టండి : ఎమ్మెల్యే గళ్ళామాధవి

గుంటూరు (చైతన్యరథం): నగర పాలక సంస్థ ఎన్నికల్లో అరాచక శక్తి అయిన వైసీపీకి గుణపాఠం చెప్పి, అభివృద్ధికి పట్టం కట్టమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కూటమి విజయంతోనే గుంటూరు స్వర్ణయుగమని, గుంటూరు నగరంలో మరింత వేగవంతం కావాలంటే రాబోయే నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను, మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం శ్రీనివాసరావుపేటలోని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో కూటమి ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... 2024 ఎన్నికలకు ముందు రాష్ట్రంలో నెలకొన్న భయానక పరిస్థితులకు చరమగీతం పాడుతూ నరేంద్ర మోదీ, చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సమన్వయంతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం నేడు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందన్నారు. కేంద్రం నుంచి అందుతున్న అపూర్వ నిధులతో అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, జాతీయ రహదారుల పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. గత పాలకుల్లా పక్షపాతం చూపకుండా ప్రతి ప్రాంతానికి సమగ్ర అభివృద్ధిని అందిస్తున్నామని, గంజాయి, రేషన్ మాఫియాలపై ఉక్కుపాదం మోపుతున్నామని స్పష్టం చేశారు.

టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ...

ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 15,647 ఉద్యోగాల నియామకం, తల్లికి వందనం, ఒకటో తేదీనే రూ.4,000 పింఛన్ల పంపిణీ విజయవంతంగా చేపడుతున్నామని తెలిపారు.

జనసేన పార్టీ నాయకులు కిలారి రోశయ్య మాట్లాడుతూ...

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్రానికి రూ.40,000 కోట్ల జల్ జీవన్ మిషన్ నిధులు వచ్చాయని, కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమన్వయంతో నగరంలో రోడ్లు, డ్రైనేజీలు, ఫ్లైఓవర్ల నిర్మాణం వేగంగా సాగుతోందన్నారు.

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...

ఎమ్మెల్యే గళ్ళా మాధవి క్షేత్రస్థాయి పనితీరు పట్ల ప్రజల్లో పూర్తి సంతృప్తి ఉందని, గత ప్రభుత్వ వేధింపులు లేని ప్రశాంత వాతావరణం కోసం ప్రజలు స్వచ్ఛందంగా కూటమి వైపు నిలుస్తున్నారని, కార్పొరేషన్‌లో 100% స్ట్రైక్ రేట్ సాధించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ...

కేంద్ర మంత్రి పెమ్మసాని ఆధ్వర్యంలో నగరానికి ఆరు ఫ్లైఓవర్లు మంజూరయ్యాయని, పశ్చిమ, తూర్పు, రూరల్ పరిధిలోని మొత్తం 76 డివిజన్లలో కూటమి క్లీన్ స్వీప్ చేయబోతుందని, మేయర్ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ గెలుపు ఏకపక్షంగా ఖాయమైందని పేర్కొన్నారు.

అమలాపురం జోరువానలోనూ తగ్గని ఎన్నికల ప్రచార జోరు

● ఇంటింటి ప్రచారం నిర్వహించిన రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, మంత్రి వాసంశెట్టి సుభాష్

అమలాపురం (చైతన్యరథం): అమలాపురం మున్సిపాలిటీలో ఎన్డీఏ కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, మంత్రి వాసంశెట్టి సుభాష్ జోరువానను సైతం లెక్కచేయకుండా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 15వ వార్డులో టీడీపీ అభ్యర్థి దండుమేని రూపేష్ కుమార్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నల్లా శ్రీధర్‌కు మద్దతుగా ప్రజలను కలుసుకుని ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలపాలని, అమలాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలను ప్రజలకు వివరించారు.

రామచంద్రపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎన్డీఏ కూటమి భారీ ర్యాలీ

●ర్యాలీలో పాల్గొన్న రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎంపీ హరీష్, కూటమి నాయకులు

రామచంద్రపురం (చైతన్యరథం): రామచంద్రపురం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌బాబు, ఎంపీ హరీష్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు. కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన ఈ ర్యాలీలో నాయకులు ప్రజలను కలుసుకుని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం మున్సిపాలిటీ చైర్మన్ పదవికి ఎన్డీఏ కూటమి తరఫున టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మేడిశెట్టి శేషారావును భారీ మెజారిటీతో గెలిపించాలని రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్థానిక స్థాయిలోనూ మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. రామచంద్రపురం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమమే కూటమి లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధే అజెండాగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ముందుకు సాగుతోందని ఎంపీ సానా సతీష్ బాబు తెలిపారు.

కొండపల్లి మున్సిపాలిటీలో ఎంపీ కేశినేని శివనాథ్ ఎన్నికల ప్రచారం

కొండపల్లి (చైతన్యరథం): కొండపల్లి మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొండపల్లి మున్సిపాలిటీలోని 7, 8, 9, 10, 11వ వార్డుల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు అక్కల గాంధీతో కలిసి కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. కొండపల్లి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు.

కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే విజయానికి పునాది

రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని ఎంపీ చిన్ని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనుల పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని అన్నారు. కొండపల్లి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. స్థానిక సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదల, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి నాయకులు సమన్వయంతో పనిచేస్తారని తెలిపారు.

కొండపల్లి మున్సిపాలిటీ మళ్లీ కూటమిదే

కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో ఉన్న ఆదరణతో కొండపల్లి మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని ఎంపీ కేశినేని చిన్ని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో కొండపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.

వైసీపీ డ్రామా కంపెనీ.. సోషల్ మీడియాలో నటించడం తప్ప... ఆ పార్టీ నేతలకు ప్రజా సమస్యలు పట్టవు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): వైసీపీ ఒక డ్రామా కంపెనీ అని, సోషల్ మీడియాలో గుర్తింపుకోసం నటించడం తప్ప, ప్రజాసమస్యల పరిష్కారం, ప్రజల్లో ఉండటమనేది ఆ పార్టీ నేతలకు అసలు ఇష్టముండదని, ఆ పార్టీకి వేసే ప్రతి ఓటు నిరర్ధకమేనని, అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గానికి ఇది చేశామని చెప్పుకోలేని దుస్థితిలో గొడ్డలిపార్టీ ఉందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టం చేశారు. వైసీపీ నేతలకు నటించడంపై ఉన్న శ్రద్ధలో అరశాతం కూడా ప్రజా సమస్యలపై లేదని, ఆపార్టీకి వేసే ప్రతి ఓటు మురిగిపోతుందన్నారు. తాము ప్రజలకు, చిలకలూరిపేటకు ఇది చేశామని చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నందునే ఆ పార్టీ స్థానిక సమరంలో కూటమికి ధీటుగా నిలవలేకపోయిందని ప్రత్తిపాటి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన శుక్రవారం ప్రత్తిపాటి నాలుగు వార్డుల్లో (పురుషోత్తమపట్నంలో) ప్రచారం నిర్వహించారు తొలుత స్థానిక షిరిడీ సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించిన ప్రత్తిపాటి, అనంతరం రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, కూటమి ఛైర్ పర్సన్ అభ్యర్థి తోట రాజరాజేశ్వరి, జనసేన ఇన్‌ఛార్జ్ తోట రాజారమేశ్, 33, 43, 44, 45 వార్డుల అభ్యర్థులను వెంటపెట్టుకొని రోడ్ షో, ఇంటింటి ప్రచారం చేపట్టారు.

జనసేన, టీడీపీ పనితీరుపై పవన్ సంతృప్తి వ్యక్తం

పట్టణంలో జనసేనకు కేటాయించిన 21 వార్డులతో పాటు. అన్నివార్డుల్లో కూటమి అభ్యర్థుల్ని గెలిపించి, ఆ విజయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కానుకగా ఇద్దామని, అందుకు మీరందరూ సహకరించాలని ప్రత్తిపాటి ఈ సందర్భంగా ప్రజల్ని కోరారు. తాజా ఎన్నికల సరళి, అభ్యర్థుల పనితీరుపై ఇటీవల పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించి, రాష్ట్రంలోనే చిలకలూరిపేట మున్సిపాలిటీలో తమ పార్టీ అభ్యర్థులకు టీడీపీ బాగా సహకరిస్తోందని, అందరి పనితీరు బాగుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేసినట్టు ప్రత్తిపాటి వివరించారు.

వినుకొండలో కూటమి భారీ రోడ్ షో.. 36 వార్డులూ మనవే: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

వినుకొండ (చైతన్యరథం): పట్టణంలో కూటమి ఆధ్వర్యంలో బైక్, ఆటోలతో భారీ రోడ్ షో నిర్వహించారు. గంగినేని కళ్యాణ మండపం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ... స్థూపం, చెక్ పోస్ట్, బోసు బొమ్మ సెంటర్, హనుమన్ నగర్, బస్టాండ్ మీదుగా తిరిగి స్థూపం, కళ్యాణ మండపం వరకు సాగింది. ఈ రోడ్ షోలో 36 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, చైర్‌పర్సన్ అభ్యర్థితో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... వినుకొండలోని 36 వార్డుల్లోనూ కూటమి అభ్యర్థులదే విజయమని, ప్రతి ఒక్కరూ కూటమి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.వైసీపీకి ఓటు వేస్తే మురికి పోదని, ఆ పార్టీ బీఫామ్ ఇచ్చిన వారిలో రౌడీలు, గుండాలు ఉన్నారని మండిపడ్డారు. తప్పుడు ప్రచారాలకు పాల్పడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి షమీంఖాన్ భారీ మెజార్టీతో గెలుపొందేలా ప్రజలు సహకరించాలని కోరారు. 36 వార్డుల సమగ్ర అభివృద్ధి కూటమి ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, శంకర శ్రీనివాసరావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

●ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలి.. ప్రజల తీర్పును గౌరవించడమే మా విధానం : యార్లగడ్డ

గన్నవరం (చైతన్యరథం): నవంబర్ 5వ తేదీన జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులోని బీవీఆర్ కళ్యాణ మండపంలో శుక్రవారం విజయవాడ రూరల్ మండల కూటమి జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయవాడ రూరల్ మండలం నుంచి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నూతలపాటి బాల కోటేశ్వరరావుతో పాటు ఎంపీటీసీ అభ్యర్థులకు ఘన విజయం అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గన్నవరం నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకంతో గత ఎన్నికల్లో 32,870 ఓట్ల మెజారిటీతో గెలిపించి శాసనసభకు పంపించారని తెలిపారు. రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో అత్యధిక మెజారిటీ సాధించిన వాటిలో గన్నవరం తొమ్మిదో స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయం తో పొత్తు ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికలకు వెళ్తున్నామని యార్లగడ్డ తెలిపారు. గన్నవరం నియోజకవర్గం కు నాలుగు జడ్పీటీసీ స్థానాలు ఉంటే రెండు బీజేపీకి కేటాయించామని, ఒక ఎంపీపీ స్థానం జనసేనకు ఇచ్చామని చెప్పారు. బీజేపీ అభ్యర్థి బాలా విజయం కోసం టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని కోరారు. విజయవాడ రూరల్ జడ్పీటీసీ పరిధి చాలా పెద్దదని, ఐదు గ్రామాలు మైలవరం నియోజకవర్గంలో, తొమ్మిది గ్రామాలు గన్నవరం నియోజకవర్గ పరిధిలో ఉన్నాయని వివరించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బాలా గుర్తు అయిన కమలం గుర్తును ప్రతి గ్రామంలోనూ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. గన్నవరం జడ్పీటీసీగా కుమారస్వామి, బాపులపాడు జడ్పీటీసీగా అప్పారావు, ఉంగుటూరు జడ్పీటీసీగా తుమ్మల మోహనరూప విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

మైనారిటీలకు కూటమి ప్రభుత్వమే అండ : ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు షేక్ జానీ సైదా ముస్లిం మైనారిటీ నాయకులతోప్రజావేదిక నందు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని అన్నారు. చంద్రబాబునాయుడు గతంలో మైనారిటీలకు ఎన్నో పథకాలు అమలు చేశారని, రంజాన్ తోఫా, దుల్హన్ పథకం, విదేశీ విద్య, మసీదుల అభివృద్ధికి నిధులు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుందని, కూటమి ప్రభుత్వం మాత్రం వారి అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ... కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు మైనారిటీ యువత విద్య, ఉద్యోగాలకు పెద్దపీట వేస్తున్నాయని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మైనారిటీలు కూటమికి అండగా నిలవాలని కోరారు. జిల్లా అధ్యక్షులు షేక్ జానీ సైదా మాట్లాడుతూ... పార్టీలో మైనారిటీలకు సముచిత గౌరవం, ప్రాధాన్యత ఇస్తున్నామని, స్థానిక సంస్థల్లో మైనారిటీ అభ్యర్థులకు అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ముస్లిం మైనారిటీ నాయకులు కూటమికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బీ, గురుమూర్తి

ఉయ్యూరు (చైతన్యరథం): మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు వై.వీ.బీ.రాజేంద్ర ప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి ఒకటో వార్డులోని ఎగినపాడు-నాగన్నగూడెం, 13వ వార్డులోని ఏజీకే నగర్, 22వ వార్డులోని కాపుల రామాలయం సెంటర్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. పేదల సంక్షేమంతో పాటు గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఉయ్యూరు పట్టణంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలకు కూడా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ ఉయ్యూరును మరింత అభివృద్ధి దిశగా తీసుకెళు తున్నామని రాజేంద్రప్రసాద్ వివరించారు.

వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ... పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వం పూర్తి చేయకుండా వదిలేసిన టిడ్కో ఇళ్లను మరమ్మతులు చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించే చర్యలు కొనసాగుతున్నాయని గురుమూర్తి తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మున్సిపాలిటీలో టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

చెప్పాం.. చేస్తున్నాం.. చేస్తాం!

●సూపర్ సిక్స్ హామీల అమలులో ఎన్డీయే ప్రభుత్వానిది విశ్వసనీయ పాలన

●అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనే కూటమి లక్ష్యం.. రాష్ట్ర ప్రగతికి రాజకీయ స్థిరత్వం ఎంతో అవసరం : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ (చైతన్యరథం): ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల అమలు, మెగా డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం సహా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని, రాబోయే రోజుల్లోనూ సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యతనిస్తుందని ఆమె పేర్కొన్నారు. నందిగామలోని తన కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పొరుగండి నరసింహారావు, అనాసాగరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కొట్టే శివరామకృష్ణ (బద్రి)తో కలిసి నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

అభివృద్ధికి రాజకీయ స్థిరత్వం అవసరం

రాష్ట్రంలో నిరంతర అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, పారదర్శక పాలన సాధ్యం కావాలంటే సుస్థిరమైన ప్రభుత్వం అవసరమని సౌమ్య పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకాలు లేకుండా, దీర్ఘకాలిక ప్రణాళికలను సమర్థవంతంగా అమలు చేయడానికి రాజకీయ స్థిరత్వం దోహదపడుతుందని వివరించారు.

అభివృద్ధికి ఎన్డీయే.. విధ్వంసానికి వైసీపీ పాలన

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, ప్రజాసేవకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్న విధ్వంసకర విధానాల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తూ, తిరిగి అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

ట్రిపుల్ ఇంజిన్ పాలనతో వేగవంతమైన అభివృద్ధి

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం, స్థానిక సంస్థల మధ్య సమన్వయం ఉంటే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఎమ్మెల్యే అన్నారు.

తుఫాను ముప్పుపై ముందస్తు అప్రమత్తత

తుఫాను ముప్పును ఎదుర్కొనే విషయంలో ప్రభుత్వం ముందస్తు సన్నద్ధతకు, నిరంతర పర్యవేక్షణకు ప్రాధాన్యతనిస్తోందని సౌమ్య పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగాలతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించడం, అవసరమైన సహాయక చర్యలు చేపట్టడం, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి చర్యల ద్వారా ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రాణనష్టం, ఆస్తినష్టం తగ్గించేందుకు అందుబాటులో ఉన్న యంత్రాంగాన్ని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.

ప్రజల విశ్వాసమే కూటమి ప్రభుత్వానికి బలం

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడం, సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించడం తమ ప్రభుత్వ ప్రాధాన్యతలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు.

బాపట్లలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర ఎన్నికల ప్రచారం

బాపట్ల (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కర్లపాలెం మండలం పాతనందాయపాలెం, కొత్తనందాయపాలెం, కర్లపాలెం - 1 , కర్లపాలెం - 2 , కర్లపాలెం - 3 గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కూటమి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జెడ్పీటీసి కూటమి అభ్యర్థి నక్కల లక్ష్మీ, ఎంపిటీసి, ఎంపీపీ అభ్యర్థి చీరాల శ్రీనావాసరెడ్డి, నల్లమోతువారిపాలెం ఎంపిటీసి సెగ్మెంట్ కూటమి అభ్యర్థి సూరినేని రేవతి, కర్లపాలెం -1 ఎంపిటీసి సెగ్మెంట్ కూటమి అభ్యర్థి పిట్టు శ్రీపావని రెడ్డి,కర్లపాలెం -2 ఎంపిటీసి సెగ్మెంట్ కూటమి అభ్యర్థి షేక్ మైమునిస్సా, కర్లపాలెం - 3ఎంపిటీసి సెగ్మెంట్ కూటమి అభ్యర్థి బుర్ల లీలావతి తదితరులు ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో భారీ విజయాల దిశగా దూసుకుపోతున్న కూటమి అభ్యర్థులు

●అభ్యర్థుల విజయయాత్రకు కలిసివస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విస్తృత ప్రచారం

సర్వేపల్లి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించడంతో పాటు వైసీపీ దుర్మార్గాలను ప్రజలకు వివరిస్తూ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారు. వెంకటాచలం మండలం ఇస్కపాళెం, పుంజులూరుపాడు, గుడ్లూరువారిపాళెం, తిరుమలమ్మపాళెం పంచాయతీల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ అభ్యర్థిగా దారా అన్నమ్మను, గుడ్లూరువారిపాళెం సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థిని సైకిల్ గుర్తుపై, ఇస్కపాళెం సెగ్మెంట్ అభ్యర్థి సుహాసినిని కమలం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోరారు. కూటమి అభ్యర్థులతో కలిసి సోమిరెడ్డి సాగిస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి అడుగడుగునా విశేష స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ... అవినీతి సంపాదన కోసం ఇరిగేషన్ కెనాల్స్‌తో పాటు సవిటి కాలువలను సైతం వైసీపీ నేతలు వదిలిపెట్టడం లేదని, నుడా నిధులు రూ.26 కోట్లతో సవిటి కాలువ నిర్మాణం పేరుతో చేసిన భారీ కుంభకోణాన్ని సోమిరెడ్డి ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. ఏ ఊరిలోనూ సవిటి కాలువల్లో నీరు ముందుకు సాగకుండా వెనక్కి మళ్లి స్తంభించిపోయేలా నిర్మాణాలు సాగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతల ఆదాయం కోసం ప్రజల ముంగిట దోమల సమస్యతో పాటు దుర్గంధం తెచ్చిపెట్టారని, ఆ సవిటి కాలువలకు మళ్లీ తోడేరు రెడ్డి కంటే ఎత్తైన శిలాఫలకాలు వేసుకున్నారని ఎద్దేవా చేశారు. ఇన్ని అన్యాయాలు, అక్రమాలు, దుర్మార్గాలు చేసిన వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గుణపాఠం చెప్పాలని ప్రజలకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

యర్రగొండపాలెంలో టీడీపీ ప్రచారంలో జోష్... విజయం దిశగా అభ్యర్థుల ప్రచారం

యర్రగొండపాలెం (చైతన్యరథం): టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం పట్టణంలోని ఇందిరానగర్, చెంచు పాముల కాలనీ, గాయత్రి హోల్ ఏరియా, ఎక్సెంజ్ ఆఫీస్ బజారులలో తెలుగుదేశం పార్టీ కూటమి బలపరిచిన అభ్యర్థి మూడావత్ శాంతి బాయి మంత్రు నాయక్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి మరియు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకుందాం..!

●బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శిరిపురపు శ్రీధర్ శర్మ పిలుపు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం బలపరిచిన మేయర్, మున్సిపల్ చైర్మన్, కార్పొరేటర్, కౌన్సిలర్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శిరిపురపు శ్రీధర్ శర్మ రాష్ట్ర ప్రజలకు, బ్రాహ్మణ సమాజానికి పిలుపునిచ్చారు. శుక్రవారం గుంటూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన అనంతరం రాజధాని కూడా లేని పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌కు దిశానిర్దేశం చేస్తూ, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అండగా నిలవాలని కోరారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో పట్టణాలు, నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, సైడ్ కాలువలు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, పార్కులు, స్థానిక సుందరీకరణ, డ్వాక్రా సంఘాల అభివృద్ధి, ఆలయాలు, ప్రాథమిక విద్యా వైద్య సేవలు, పేదలకు గృహ నిర్మాణం, కార్మిక సంక్షేమం, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అనేక రంగాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చారని, ఇప్పుడు కూడా ఇస్తున్నారని శ్రీధర్ శర్మ పేర్కొన్నారు. స్థానిక సంస్థలు బలోపేతం కావాలంటే సమర్థవంతమైన నాయకత్వం, అభివృద్ధి పట్ల నిబద్ధత కలిగిన ప్రజాప్రతినిధులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామాలు, పట్టణాలు, నగరాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. తద్వారా రాష్ట్రంలో అరాచకాలను భూస్థాపితం చేద్దాం, సమగ్ర పాలన జరిగేలా మన వంతుగా సహకరిద్దామని పిలుపునిచ్చారు.

మార్కాపురం మున్సిపాలిటీలో భారీ విజయం దిశగా కూటమి అభ్యర్థులు

మార్కాపురం (చైతన్యరథం): శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మార్కాపురం పట్టణంలోని 7,8,24 వ వార్డుల్లో పర్యటించి చైర్మన్ అభ్యర్థిగా వక్కలగడ్డ మల్లికార్జునని, ఆయా వార్డుల కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వార్డుల్లో ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి కూటమి విజయానికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా 24 వార్డ్ కు చెందిన 10 కుటుంబాలు వైసీపీ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో అనంతరం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ... మార్కాపురం మున్సిపాలిటీలో ఓటు అడిగే హక్కు ఒక కూటమి ప్రభుత్వానికి ఉన్నదని గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో సంక్షేమాల ముసుగులో వైసీపీ నాయకులు అభివృద్ధిని పక్కనపెట్టి దౌర్జన్యాలు అరాచకాలు భూకబ్జాలతో పాలన సాగించారని ఇవన్నీ మార్కాపురం పట్టణ ప్రజలు మరిచిపోలేదని గుర్తు చేశారు. మార్కాపురం పట్టణానికి మార్కాపురం జిల్లా కేంద్రంగా సాధించామని, వెలుగొండ ప్రాజెక్టును సాధించామని, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడానికి మార్కాపురం పట్టణంలో భారీ ఎత్తున సీసీ రోడ్లు డ్రైన్లు అభివృద్ధి చేస్తున్నామని హార్టికల్చర్ హబ్‌తో ఈ ప్రాంత రూపురేఖలు మారబోతున్నాయని, శివారు ప్రాంతాలకు కూడా ఇంటింటికి పైపులు స్కీం ద్వారా త్వరలో నీరు సరఫరా చేయబోతున్నామని మార్కాపురం పట్టణానికి ఇన్ని చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని చూసి చైర్మన్ అభ్యర్థిగా వక్కలగడ్డ మల్లికార్జునని, కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

●సైకిల్ తొక్కుతూ భారీ ర్యాలీలో పాల్గొన్న మంత్రి సవితమ్మ

●పెనుకొండలో హోరెత్తిన ఎన్నికల ప్రచారం.. ఘనంగా ముగిసిన ప్రచార పర్వం

పెనుకొండ (చైతన్యరథం): కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెనుకొండ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు కూటమి అభ్యర్థులకు మద్దతుగా మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ సర్కిల్, ట్యాంక్ సర్కిల్, శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ మీదుగా తెలుగుతల్లి సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ స్వయంగా సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొని కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పట్టణంలో ఎన్నికల ప్రచారం హోరెత్తింది. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ.. పెనుకొండ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలంటే కూటమి చైర్మన్ అభ్యర్థి త్రివేంద్ర మూర్తితో పాటు 23 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెనుకొండ మున్సిపాలిటీలో కూటమికి కౌన్సిల్‌లో తగిన బలం లేకపోయినప్పటికీ, వైసీపీ కౌన్సిలర్లు పలు అడ్డంకులు సృష్టించినప్పటికీ ప్రజా సంక్షేమం, పట్టణ అభివృద్ధే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో పెనుకొండ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేయడానికి కూటమి అభ్యర్థుల విజయం ఎంతో కీలకమని పేర్కొన్నారు.పట్టణ ప్రజల ఆశీస్సులతో కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి చైర్మన్ అభ్యర్థి త్రివేంద్ర మూర్తి, 23 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

●సంక్షేమాభివృద్ధిని ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలి : ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయులు

నరసరావుపేట (చైతన్యరథం): గత రెండున్నర సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కూటమి పార్టీల ఆధ్వర్యంలో నరసరావుపేటలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్జీఓ కాలనీలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20,000 ఆర్థిక సహాయం అందిస్తున్నామని, తల్లికి వందనం పథకం కింద ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున అందిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా నెలకు రూ.4,000 పింఛన్, ఉచిత బస్సు ప్రయాణం, స్త్రీ శక్తి పథకం, ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి హామీల్లో దాదాపు 90 శాతం అమలు చేసినట్లు వెల్లడించారు.

పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ ప్రధాన గమ్యస్థానం

రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడంతో పెద్ద ఎత్తున పరిశ్రమలు, సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని ఎంపీ తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతి రూ.100 పెట్టుబడుల్లో రూ.25 ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయని పేర్కొన్నారు. బీపీసీఎల్, గూగుల్ డేటా సెంటర్, ఆర్సెలర్ మిట్టల్, రాయలసీమలో హోండా సంస్థతో పాటు రక్షణ రంగ తయారీ యూనిట్ల వంటి అనేక కీలక ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తున్నాయని వివరించారు. రాష్ట్రంపై కేంద్ర స్థాయిలో ఏర్పడిన ప్రత్యేక దృష్టి, పెట్టుబడులను ఆకర్షించడంలో కీలకంగా మారిందన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు వైసీపీ దూరంగా ఉంది

స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై స్పందిస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చురుకుగా పాల్గొనే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన తొలి రెండు రోజుల్లోనే నామినేషన్లు వేసి ఆ తర్వాత పోటీ నుంచి తప్పుకున్నారని ఆరోపించారు.

గురజాల, మాచర్ల, పిడుగురాళ్లకు సాగర్ జలాలు

నరసరావుపేట జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎంపీ తెలిపారు. గురజాల, మాచర్ల, పిడుగురాళ్ల ప్రాంతాలకు రూ.1,200 కోట్లకు పైగా వ్యయంతో నాగార్జునసాగర్ నీటిని అందించే పనులు చేపట్టినట్లు వెల్లడించారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమాన్ని తిరిగి పునరుద్ధరించి గ్రామాల్లో తాగునీటి పనులను ప్రారంభించినట్లు తెలిపారు.

రూ.1,500 కోట్లతో రహదారుల అభివృద్ధి

ప్రాంతీయ రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు కొండమోడు–పిడుగురాళ్ల, వినుకొండ–గుంటూరు, చిలకలూరిపేట–నకరికల్లు రహదారుల పనులు సుమారు రూ.1,500 కోట్లతో వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

మాట చెప్పాం.. చేస్తున్నాం.. చేస్తాం కూడా

●కూటమి గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం : ఎమ్మెల్యే పరిటాల సునీత, చైతన్య కిషోర్

రాప్తాడు (చైతన్యరథం): ఎన్నికల ముందు హామీలు ఇచ్చాం.. చెప్పిన మాట ప్రకారం చేస్తున్నాం.. భవిష్యత్ లో చేస్తూనే ఉంటామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాప్తాడు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ చైతన్య కిషోర్ అన్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో మేయర్, ఛైర్పర్సన్ మరియు జడ్పీటీసీ, ఎంపీటీసిలను గెలిపించాలని వారు కోరారు. అభ్యర్థుల నాయకత్వ సామర్థ్యాలు, అభివృద్ధి దార్శనికతను వివరించడంతో పాటు ఎన్డీయే ప్రభుత్వ విజయాలను వివరించారు. సూపర్ సిక్స్ హామీలు, మెగా డీఎస్సీ సహా ఇచ్చిన ప్రతి మాటను ఎన్డీయే ప్రభుత్వం నిలబెట్టుకుందని.. రాబోయే రోజుల్లోనూ నిరంతర సంక్షేమం, అభివృద్ధికి కూటమి పూర్తిగా కట్టుబడి ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. నిరంతర అభివృద్ధి, సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేయాలంటే సుస్థిరమైన ప్రభుత్వం ఎంతైనా అవసరమని ఓటర్లకు సూచించారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన, ప్రజాసేవ పట్ల కూటమికి ఉన్న అంకితభావాన్ని వివరిస్తూనే, గత ప్రభుత్వ విధ్వంసకర పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. కూటమిలోని మూడు పార్టీల ద్వారా ప్రజాసేవ పట్ల అంకితభావం, నిజాయితీ ఉన్న యువ, విద్యావంతులైన అభ్యర్థులకు కల్పిస్తున్న అవకాశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. అభివృద్ధిని వేగవంతం చేయడానికి, సంక్షేమ పథకాల పంపిణీని మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య సమన్వయం ఎంతో అవసరం అన్నారు. ప్రస్తుతం ఎదురైన 'అర్నబ్' తుఫాను ముప్పును ఎదుర్కోవడంలో ప్రభుత్వం చూపిన ముందస్తు సన్నద్ధత, నిరంతర పర్యవేక్షణ మరోసారి స్పష్టంగా కనిపించిందన్నారు. జిల్లా యంత్రాంగాలతో సమన్వయం, మరియు సకాలంలో తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించారు. ప్రజల భద్రత, సహాయక చర్యలకే ప్రభుత్వం పెద్దపీట వేసిన తీరును తెలియజేశారు. సమర్థవంతమైన స్థానిక పాలన, వేగవంతమైన అభివృద్ధి కోసం ఓటర్లందరూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కూటమి నేతలు విజ్ఞప్తి చేశారు.

వైసీపీ ఎమ్మెల్యే కంచుకోటలో సైకిల్ సవారీ... చరిత్ర తిరగరాయడమే లక్ష్యం

●అభివృద్ధి అజెండాతో ప్రజల్లోకి మంత్రాలయం టీడీపీ ఇన్‌ఛార్జ్

మంత్రాలయం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో వైసీపీ ఎమ్మెల్యే సొంత గ్రామమైన రాంపురంతో పాటు కంచుకోటలుగా భావించే బసాపురం, దిబ్బనదొడ్డి గ్రామాల్లోకి మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్.రాఘవేంద్రరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ధైర్యంగా అడుగుపెట్టి ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి లక్ష్మయ్యకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామలా ప్రజలను అభ్యర్థించారు. రాజకీయంగా ప్రత్యర్థులకు బలమైన ప్రాంతాలుగా భావించే ఈ గ్రామాల్లో నేరుగా ప్రజల మధ్యకు వెళ్లి ప్రచారం నిర్వహించడం స్థానికంగా ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ.... మనకు స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు గడిచినా, ఈ గ్రామాల ప్రజలు ఇంకా స్వేచ్ఛగా జీవించలేని పరిస్థితులు ఉండటం బాధాకరం. ఈ రోజు మీరు తీసుకునే నిర్ణయం మీ ఒక్కరి జీవితానికే కాదు, మీ పిల్లల భవిష్యత్తుకు కూడా ఎంతో ముఖ్యం. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి ఈ గ్రామానికి ఒక్క రోడ్డు కూడా వేయించలేకపోయారని నేను ప్రశ్నిస్తున్నాను. కానీ మా పక్కనే ఉన్నాయి. తండాకు రెండు సార్లు రోడ్డు వేయించాం. అభివృద్ధి అంటే మాటల్లో కాదు... చేతల్లో చూపించాలన్నారు.

త్రిబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎంపీ పార్థసారథి

పెనుకొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్రిబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి వ్యాఖ్యానించారు. స్థానిక ఎన్నికలు జరగకుండా 59 కేసులు కోర్టులో వేయించిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనని, స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే రాష్ట్రానికి 16వ ఆర్థిక సంఘం నిధులు 12,600 కోట్ల రూపాయలు రాష్ట్రానికి వస్తాయని అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల కోసం తల్లికి వందనం పథకం ద్వారా 42 లక్షల 69 వేల మంది తల్లుల ఖాతాల్లో 20వేల కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతు ఖాతాలో సంవత్సరానికి రూ.20,000 చొప్పున 46.85 లక్షల రైతులకు 12 వేల 455 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా 5.1 ఒక కోటి నూతన గ్యాస్ కలెక్షన్లు 3900 కోట్ల రూపాయలతో అందించడం జరిగింది. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేశామని, చదువుకున్న యువత కోసం రాష్ట్రంలో 24 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం 79 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రాష్ట్రంలో 273 అన్న క్యాంటీన్ ద్వారా 11 కోట్ల మందికి ఐదు రూపాయలకే భోజనం అందించడం జరిగింది అని తెలియజేశారు. మున్సిపాలిటీ మరియు కార్పొరేషన్ మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలన్నారు.

పుట్టపర్తి అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించండి : ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

పుట్టపర్తి (చైతన్యరథం): పుట్టపర్తి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా, ఆర్థికంగా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రజలు సహకరించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి మున్సిపల్ ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ముగింపు ర్యాలీకి ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తల నుంచి అపూర్వ స్పందన లభించిందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో పుట్టపర్తి అభివృద్ధికి మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

గత ఐదేళ్లలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది

2019 నుంచి 2024 వరకు వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రం అనేక రంగాల్లో వెనుకబడిందని, అవినీతి, అక్రమాలు, ఆర్థిక విధ్వంసంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. లిక్కర్ స్కామ్, రుషికొండ ప్యాలెస్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని ప్రజలు గుర్తించాలని అన్నారు.

సంక్షేమానికి చిరునామా కూటమి ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు రూ.4,000, రూ.6,000, రూ.15,000 వరకు పింఛన్లు అందించడం, తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లులకు ఆర్థిక సహాయం, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20,000 ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలు ప్రజలకు అండగా నిలుస్తున్నాయని వివరించారు.

పుట్టపర్తి నియోజకవర్గం రూపురేఖలు మార్చనున్న భారీ ప్రాజెక్టులు

పుట్టపర్తి నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పలు కీలక ప్రాజెక్టులను తీసుకువస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు.

ప్రజల ఓటే పుట్టపర్తి భవిష్యత్తుకు పునాది

మన పిల్లల భవిష్యత్తు బాగుండాలన్నా, మన పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలన్నా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

టీడీపీ మేయర్ అభ్యర్థి మట్టి సువర్ణ గెలుపు తథ్యం

●డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే మన కడప నగర సమగ్రాభివృద్ధి సాధ్యం

కడప (చైతన్యరథం): కార్పొరేషన్ టీడీపీ మేయర్ అభ్యర్థి మట్లి సువర్ణ సైకిల్ గుర్తుకే ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వానికి తోడుగా, మన కడప నగరపాలక సంస్థలో కూడా కూటమి అధికారంలో ఉంటేనే ఎటువంటి ఆటంకాలు లేకుండా నగర ప్రగతి పరుగులు తీస్తుంది. కడప నగరాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు, మన భావితరాల బాగు కోసం కూటమి మేయర్ అభ్యర్థి మట్లి సువర్ణని మరియు 16వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి మన్సూర్ అలీఖాన్ సైకిల్ గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించండని ప్రచారం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుసూదనారెడ్డి మన్సూర్ అలీ ఖాన్, జలతోటి జయకుమార్ సుల్తాన్, ఇమ్రాన్ ఉద్దీన్ బుల్లెట్, నూర్ సయ్యద్ వలి, అల్లావుద్దీన్ నాసర్, అలీ జావిద్, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలే లక్ష్యంగా కూటమి నిరంతర కృషి : ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం (చైతన్యరథం): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో పాటు యువ నాయకుడు నారా లోకేష్ బాబులు పాలనా యంత్రాంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. రాయదుర్గం పట్టణంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. సామాజిక పింఛన్లను 2024 ఏప్రిల్ నుంచి వర్తింపజేస్తూ, బకాయిలతో సహా లబ్ధిదారులకు అందించామని గుర్తుచేశారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. రాయలసీమలో ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించి రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చాలనే లక్ష్యంతో భారీ వ్యయంతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. హంద్రీ-నీవా ప్రాజెక్టులో భాగంగా జీడిపల్లి-భైరవానితిప్ప, జీడిపల్లి-పేరూరు ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని, ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమ ప్రాంత అభివృద్ధి ముఖచిత్రమే మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాయదుర్గం అభివృద్ధికి రూ.1,350 కోట్లు

రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి ఈ రెండేళ్లలో రూ.1,350 కోట్ల నిధులు తీసుకొచ్చి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే కాలవ తెలిపారు. పట్టణంలో తాగునీటి సరఫరా విస్తరణతో పాటు ప్రధాన రహదారులు, కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రూ.28 కోట్ల వ్యయంతో మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరిచే పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. మరో రూ.30 కోట్లతో పార్కులు, సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న సమయంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. కూటమి నాయకులు, అభ్యర్థులకు ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలుకుతూ తమ మద్దతు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణ అభివృద్ధి మరింత వేగవంతంగా కొనసాగుతుందన్న విశ్వాసాన్ని ప్రజలు తమపై వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో అమలు చేయనున్న ప్రణాళికలను దృష్టిలో ఉంచుకుని కూటమి అభ్యర్థులందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

న్యూజెర్సీలో ఘనంగా గర్బా ఉత్సవం

ఇండో-అమెరికన్ కల్చరల్ ఫౌండేషన్ ఆఫ్ సెంట్రల్ జెర్సీ ఆధ్వర్యంలో నిర్వహణ

ఆకట్టుకున్న గర్బా, దాండియా రాస్, సనేదో నృత్య ప్రదర్శనలు

న్యూజెర్సీ: ఇండో-అమెరికన్ కల్చరల్ ఫౌండేషన్ ఆఫ్ సెంట్రల్ జెర్సీ (IACFNJ) ఆధ్వర్యంలో న్యూజెర్సీలోని సౌత్ బ్రన్స్‌విక్ హైస్కూల్‌లో 'గర్బా-2026'ని విజయవంతంగా నిర్వహించారు. సెంట్రల్ న్యూజెర్సీ, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన వేడుకలో సంప్రదాయ గర్బా, ఉత్సాహభరితమైన దాండియా రాస్, ప్రసిద్ధ గుజరాతీ జానపద నృత్యమైన సనేదో వంటివి ప్రదర్శించారు. సంగీతం, ఉత్సాహం, సామూహిక స్ఫూర్తితో అక్కడ పండగ వాతావరణం నెలకొంది. అంబా అమ్మవారికి హారతి, ప్రార్థనల తర్వాత గర్బా, దాండియా రాస్ నృత్యాలను ప్రదర్శించారు.

సౌత్ బ్రన్స్‌విక్ మేయర్ చార్లెస్ కార్లీ, డిప్యూటీ మేయర్ కెన్ బీర్మన్, కౌన్సిల్ సభ్యురాలు అర్చన గ్రోవర్, సౌత్ బ్రన్స్‌విక్ పోలీస్ చీఫ్ జేమ్స్ ర్యాన్, సౌత్ బ్రన్స్‌విక్ విద్యా బోర్డు సభ్యులు బారీ నాథన్సన్, మైక్ మిచెల్, రాజా కృష్ణ, నార్త్ బ్రన్స్‌విక్ విద్యా బోర్డు సభ్యుడు మన్‌ప్రీత్ సింగ్, కమ్యూనిటీ మద్దతుదారులు ముకుంద్ ఠాకర్,

సునీల్ నాయక్, కౌశిక్ వ్యాస్, రితేష్ షా, రూపేన్ పటేల్, కేతన్ షా సహా పలువురు ప్రముఖ స్థానిక నాయకులు, ఎన్నికైన అధికారులు హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి స్పాన్సర్లు, స్థానిక వ్యాపారులు, వాలంటీర్లు కూడా సహకరించారు. బాస్మతి రైస్, రెడ్‌పెన్ ఫుడ్స్ సంస్థలు బెస్ట్ డ్రెస్ డాన్స్ పోటీలను స్పాన్సర్ చేశాయి. మిడిల్స్ కల్చరల్ ఆర్ట్స్, పటేల్ బ్రోత్ ఇంటర్నేషనల్, డాక్టర్ నవీన్ మెల్ కేర్, ఎంపీ ఇంజనీర్స్, రూబీ వంటి ప్రధాన సంస్థలు ఉత్తమ వస్త్రధారణ కలిగిన మహిళలను గుర్తించి ఉదారంగా విరాళాలు అందించాయి. రేష్మా నాంగియా హెరిటేజ్ ప్రిన్స్‌టన్ కూడా ఈ కార్యక్రమానికి సహకరించింది. ప్లెయిన్స్‌బోరో గోలా ఎక్స్‌ప్రెస్ లోని ఘూప్రి రెస్టారెంట్ రుచికరమైన ఆహారాన్ని అందించింది.

సౌత్ బి గర్బా-2026 సాంస్కృతిక వారసత్వానికి, సమాజ ఐక్యతకు ఒక వేడుకగా నిలిచింది. వివిధ తరాలకు, నేపథ్యాలకు చెందిన వేలాది మంది ప్రజలను ఒకచోట చేర్చిందీ కార్యక్రమం. ఈ సందర్భంగా నిర్వాహకులు మిడిల్‌సెక్స్ కౌంటీ కల్చరల్ ఆర్ట్స్, పటేల్ బ్రదర్స్, ఓహెచ్ఎం ఇంటర్నేషనల్, డాక్టర్ నవీన్ మెహతా, అరిస్టా కేర్, ఎంపీ ఇంజనీర్స్, పతిదార్ సూపర్ మార్కెట్, రూబీ మెమోరియల్ వారికి ధన్యవాదాలు ప్రకటించారు. ప్లెయిన్స్‌బోరో లోని ఘూప్రి రెస్టారెంట్, ఐస్ గోలా ఎక్స్‌ప్రెస్ వారికి రుచికరమైన ఆహారాన్ని అందించినందుకు ధన్యవాదాలు ప్రకటించారు. అన్నిటికన్నా ముఖ్యంగా అవిశ్రాంత IACFNJ కార్యనిర్వాహక కమిటీ, ధర్మకర్తల మండలి, వలెంటీర్లకు కూడా ధన్యవాదాలు ప్రకటించారు.

ఆరోగ్య బీమా తీసుకోండి

యుఏఈ వెళ్లే భారతీయులకు దౌత్య కార్యాలయాల సూచన

అబుదాబి: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఏఈ)కి ప్రయాణిస్తున్న లేదా అక్కడ నివసిస్తున్న భారతీయులు ప్రతి ఒక్కరూ తగిన ఆరోగ్య బీమా (మెడికల్ ఇన్సూరెన్స్) కలిగి ఉండాలని అబుదాబి, దుబాయ్‌ల్లోని భారత దౌత్య కార్యాలయాలు (ఎంబసీ) ఒక ప్రకటనలో సూచించాయి. అనుకోకుండా వచ్చే అనారోగ్యాలు, మెడికల్ ఎమర్జెన్సీల సమయంలో బీమా కవరేజ్ లేక లేదా తగినంత బీమా లేకపోవడం వల్ల పలువురు భారతీయులు భరించలేనంత భారీ మొత్తంలో వైద్య బిల్లులు చెల్లించాల్సి వస్తున్న సంఘటనలు తమ దృష్టికి వచ్చాయని దౌత్య వర్గాలు తెలిపాయి.

టూరిస్ట్/విజిట్ వీసాదారులకు: విజిట్ లేదా టూరిజం వీసాపై యుఏఈకి వెళ్లేవారు ప్రయాణానికి ముందే తగిన వైద్య బీమా తీసుకోవాలి. ఈ బీమాలో అత్యవసర చికిత్సలతో పాటు ఒకవేళ అత్యవసర పరిస్థితి వస్తే స్వదేశానికి (ఇండియాకి) తరలించే ఖర్చులు, నగదు రహిత (క్యాష్‌లెస్) చికిత్స సౌకర్యాలు పొందుపరిచి ఉండేలా సరిచూసుకోవాలి.

ఉద్యోగులు, డిపెండెంట్లకు: యుఏఈలో ఉద్యోగ వీసాలపై లేదా కుటుంబ సభ్యులపై (డిపెండెంట్లు) నివసిస్తున్న భారతీయులు కూడా తమ బీమా పాలసీని పునఃపరిశీలించుకోవాలి. స్థానికంగా అయ్యే అన్ని వైద్య ఖర్చులు, అత్యవసర పరిస్థితుల్లో స్వదేశానికి తరలించే ఖర్చులు తమ బీమాలో పూర్తిగా కవర్ అవుతున్నాయో లేదో చెక్ చేసుకోవాలి. ప్రయాణికులు, నివాసితులు బీమా విషయంలో నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి రక్షణ కల్పించే విధానాలను ఎంచుకోవాలని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా భారత ఎంబసీ స్పష్టం చేసింది.

ప్రవాసాంధ్రుల కోసం 'నాట్స్' ఉచిత వైద్య శిబిరం

టెక్సాస్: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (NATS) డల్లాస్ చాప్టర్ ఆధ్వర్యంలో ప్రవాస తెలుగు ప్రజల కోసం 'ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం' నిర్వహించనున్నారు. కారోల్టన్ రీజినల్ మెడికల్ సెంటర్ (CRMC) సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు నాట్స్ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 31వ తేదీన 4343 N Josey Ln, Carrollton, TX 75010 వేదికగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగుతుంది.

అందించే ప్రధాన సేవలివీ...

జనరల్ ఫిజికల్ ఎగ్జామ్, పోషకాహార సలహాలు, రక్తపోటు పరీక్ష, బీఎంఐ గణన, బ్లడ్ గ్లూకోజ్, హెచ్‌బీఏ1సీ పరీక్ష, కొలెస్ట్రాల్ పరీక్ష.

నాట్స్ చైర్మన్ కిశోర్ కంచర్ల, ప్రెసిడెంట్ రాజ్ అల్లాడ నేతృత్వంలో జరుగుతున్న ఈ సేవలను డల్లాస్ ప్రాంతంలోని తెలుగు వారందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

రిజిస్ట్రేషన్ కోసం చిత్రంలో ఇచ్చిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవచ్చు. అధికారిక వెబ్‌సైట్ natsworld.org/dallasmedicalcampని సందర్శించవచ్చు. మరిన్ని వివరాలకు... కిరణ్: 309-648-2675, పావని: 781-640-7461, సౌజన్య: 630-596-7445లను సంప్రదించాలి.

సమాజ సేవలో 'తానా' యూత్ వాలంటీర్లు

మిడ్ అట్లాంటిక్ విభాగం ఆధ్వర్యంలో ఫుడ్ డ్రైవ్ ప్రారంభం

1,800 పౌండ్ల ఆహార పదార్థాల సేకరణ

పెన్సిల్వేనియా: ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్-అట్లాంటిక్ యూత్ వాలంటీర్లు పెన్సిల్వేనియాలోని మెకానిక్స్ బర్గ్‌లో 2026 ప్రాంతీయ ఫుడ్ డ్రైవ్‌ను విజయవంతంగా ప్రారంభించారు. అవసరంలో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడానికి దాదాపు 1,800 పౌండ్ల ఆహార పదార్థాలను సేకరించి వాటిని గ్రేస్ హౌస్ మినిస్ట్రీస్‌కు విరాళంగా అందించారు. సోహన్ సింగు నేతృత్వంలోని మెకానిక్స్ బర్గ్ చాప్టర్ బృందం... సతీష్ చుండూరు, శ్రీనివాస్ కోట, రాజు గుండాల, వెంకట్ సుబ్బారావు ముప్పా, శ్రీనివాస్ అబ్బూరి, వెంకట్ నెల్లూరు, కృష్ణ పుట్లూరి, లక్ష్మణ్ బెల్లం, వంశీ ముప్పాళ్ల, సునీల్ పొందూరి, వేణు మక్కెన, నవీన్ తోకల, రాకేష్ పైడి వంటి అంకితభావం గల వలంటీర్లతో కలిసి పనిచేసింది. విరాళాలు సేకరించడంలో, ఆహారాన్ని సేకరించడంలో 'జవెంజర్స్' బృందం కూడా ముఖ్యమైన పాత్ర పోషించింది.

ప్రారంభోత్సవానికి హాజరైన తానా కమ్యూనిటీ సర్వీస్ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేని... సామాజిక సేవ పట్ల తమ అంకితభావాన్ని కొనసాగించాలని యువ వాలంటీర్లను ప్రోత్సహించారు. తానా బెనిఫిట్స్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు, తానా మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటి, రామ్ తాడిశెట్టి, చాప్టర్ చైర్ సోహన్ సింగు యువ వాలంటీర్ల అంకితభావాన్ని ప్రశంసించారు. వారి సేవలకు గుర్తింపుగా వాలంటీర్ సర్వీస్-అవర్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

తానా బోర్డ్ సభ్యుడు రవి పొట్లూరి ఫుడ్ డ్రైవ్‌లో పాల్గొన్నవారికి అభినందనలు తెలియజేశారు. సామాజిక సేవ పట్ల నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్న మిడ్ అట్లాంటిక్ తానా నాయకత్వానికి, యూత్ వాలంటీర్లకు ఈ సేవలను నిరంతరం కొనసాగించేందుకు కృషి చేయాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలకు నిరంతరం ప్రోత్సాహం, మద్దతు అందిస్తున్న తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, కమ్యూనిటీ సర్వీస్ కో-ఆర్డినేటర్ సాయి బొల్లినేని, తానా మిడ్-అట్లాంటిక్ రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి కంతేటి, తానా బెనిఫిట్స్ కో-ఆర్డినేటర్ వెంకట్ సింగులకు తానా మిడ్-అట్లాంటిక్ వలంటీర్లు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

తానా మిడ్-అట్లాంటిక్ ఫుడ్ డ్రైవ్ నవంబరు 30వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ రీజియన్ వ్యాప్తంగా ఉన్న మరో 18 చాప్టర్లలో ఈ కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్టు నిర్వాహకులు పేర్కొన్నారు.

ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

ఆచూకీ గల్లంతయిన ట్రాన్స్ భారత్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ హెలికాప్టర్, పైలట్ సహా ఆరుగురి మృతి

ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బద్రీనాథ్ నుంచి డెహ్రాడూన్‌లోని సహస్రధారకు బయలుదేరిన ట్రాన్స్ భారత్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన హెలికాప్టర్ ఆచూకీ గల్లంతైంది. వీటూ హెచ్‌టీఎక్స్ సైన్‌తో ఉన్న ఈ హెలికాప్టర్ మధ్యాహ్నం 1:14 గంటల సమయంలో బయలుదేరింది. జోషిమఠ్ లోయ మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో హెలికాప్టర్‌తో కమ్యూనికేషన్ తెగిపోయింది. అదే సమయంలో ట్రాకింగ్ వ్యవస్థతోనూ సంబంధాలు కోల్పోయింది. హెలికాప్టర్‌లో పైలట్ సహా మొత్తం ఆరుగురు ఉన్నట్లు ఉత్తరాఖండ్ పౌర విమానయాన అభివృద్ధి సంస్థ వెల్లడించింది. పైలట్ కెప్టెన్ హిమాన్షుతోపాటు ప్రతాప, అరుణ్, శంకర్ గౌడ, సుధీర్ కె హెచ్‌ఎస్ నటరాజ ప్రయాణిస్తున్నట్లు తెలిపింది. కాగా, గల్లంతైన హెలికాప్టర్ జేపీ పవర్ హౌస్ మార్గంలోని పర్వత ప్రాంతంలో కుప్పకూలినట్లు అధికారులు గుర్తించారు. ఘటనా స్థలం నుంచి పొగ వస్తున్నట్లు గుర్తించామని, సహాయక బృందాలను పంపించినట్లు ఉత్తరాఖండ్ ఉన్నతాధికారులు తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే భారత సైన్యం, చమోలీ జిల్లా యంత్రాంగం, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం బృందాలను రంగంలోకి దించినట్లు జోషిమఠ్ మెజిస్ట్రేట్ చంద్రశేఖర్ వశిష్ఠ తెలిపారు. మరోవైపు హెలికాప్టర్ ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. జోషిమఠ్ సమీపంలోని చాయీ గ్రామం వద్ద హెలికాప్టర్ కూలినట్లు సమాచారం అందిందని ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఘటనాస్థలంలో జిల్లా యంత్రాంగం, విపత్తు నిర్వహణ శాఖ, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టాయన్నారు. హెలికాప్టర్‌లోని ప్రయాణికులంతా సురక్షితంగా తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఉందిలే.. మంచి కాలం ముందు ముందునా!

ఎల్‌నినో పోయి ఎల్ నినా వస్తే ఆ కాలమంతా వర్షాలే!

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మారుమోగిపోతున్న ఎల్ నినో వాతావరణ వృత్తాన్ని మార్చేసింది. భయం పుట్టించింది. అంతటా ఆందోళన రేకెత్తించింది. రుతుపవనాలు బలహీనపడి భారత్ లాంటి దేశాల్లో లోటు వర్షపాతం నమోదైంది. రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి. ఎల్ నినో ప్రభావం ఇంకా ముగిసిపోలేదని ఇప్పటికే ప్రపంచ వాతావరణ సంస్థ పేర్కొంది. రాబోయే నెలల్లో ఎల్ నినో ప్రభావం గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ ఎల్ నినో ప్రభావం కొనసాగుతుంది. ఆ తరువాత మాత్రం కరువు తీరిపోయేలా వర్షాలు పడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు..పసిఫిక్ మహాసముద్రం అధిక ఉష్ణోగ్రతగల ఉపరితల జలాలు ఓవైపునకు చేరుకోవడాన్ని ఎల్ నినో అంటారు. ఇందుకు వ్యతిరేక దిశలో జలాలు కదిలితే దాన్ని లా నినా అంటారని నిపుణులు చెబుతారు. భూమధ్య రేఖ వెంబడి సముద్రంపై వీచే గాలులే జలాల కదలికలకు కారణమని నిపుణులు చెబుతున్నారు. ఇక ఎల్ నినో కారణంగా బలహీనపడే రుతుపవనాలు లా నినా కారణంగా బలపడతాయి. ఫలితంగా భారత్‌లో వానాకాలంలో సాధారణ స్థాయికి మించి వర్షపాతం నమోదవుతుంది. ఎల్ నినో, లా నినా రెండూ ఎన్‌సో సర్క్యులేషన్‌లో అనే విస్తృత వాతావరణ ప్రక్రియలో భాగమని నిపుణులు చెబుతున్నారు. 3, 7 ఏళ్ల వ్యవధిలో ఇవి ఒకటి తరువాత మరొకటిగా వస్తుంటాయి. అయితే, ప్రతిసారీ ఇలాగే జరుగుతుందని చెప్పలేమని కూడా శాస్త్రవేత్తలు అంటున్నారు. ఉదాహరణకు 2025 చివర్లో ఎల్ నినో బలహీనంగా మొదలై మరుసటి ఏడాది ప్రారంభంలోనే కనుమరుగైంది. ఆ తరవాత శక్తివంతమైన ఎల్ నినో ఏర్పడింది. ఇది ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వాతావరణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఈసారి బలమైన ఎల్ నినో ఏర్పడంతో వచ్చే ఏడాది లా నినా ఏర్పడే ఛాన్సుందని నిపుణులు భావిస్తున్నారు. అదే జరిగితే భారత్ వంటి దేశాలకు కరువు నుంచి విముక్తి లభించినట్టేనన్న అంచనాలు ఉన్నాయి. అయితే, ఇలాగే జరుగుతుందని కచ్చితంగా చెప్పలేని పరిస్థితుల్లో ఉన్న శాస్త్రవేత్తలు పసిఫిక్ మహాసముద్రంలోని మార్పులను జాగ్రత్తగా గమనిస్తున్నారు.

రఫేల్‌లో మార్పులకు భారత నేవీ ప్రయత్నం

ఐఎన్ఎస్ విక్రాంత్‌పై తొలిసారిగా ల్యాండింగ్

భారత్ వాయుసేనలో తాజాగా మరో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. అత్యాధునిక ఫైటర్ జెట్ రఫేల్ తొలిసారిగా యుద్ధ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌పై మొదటిసారి గురువారం విజయవంతంగా ల్యాండయ్యింది. ఐఎన్ఎస్ కార్యకలాపాలకు అనుగుణంగా రఫేల్‌లో మార్పులకు భారత నేవీ ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా కీలక ఘట్టమైన లాండింగ్ దిగ్విజయంగా పూర్తయ్యింది. నేవీలోకి పూర్తిస్థాయిలో రఫేల్‌ను ప్రవేశపెట్టేందుకు ఇది ముఖ్య ఘట్టమని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. భారత్‌కు అవసరమైన 26 రఫేల్ యుద్ధ విమానాల కోసం ఫ్రాన్స్‌తో 2025లో ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. రూ.63 వేల కోట్ల డీల్‌లో భాగంగా 22 సింగిల్ సీటర్ జెట్స్‌తో పాటు నాలుగు ట్విన్ సీటర్ జెట్స్‌ను ఫ్రాన్స్ సరఫరా చేయనుంది. ఫైటర్ జెట్స్‌తో పాటు ఆయుధాలు, శిక్షణ, సిమ్యులేటర్లు, ఇతర పరికరాలన్నీ ఫ్రాన్స్ సమకూర్చేలా ఒప్పందం కుదిరింది. 2030 నాటికి విమానాల్ని సరఫరా అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే భారత సిబ్బంది ఈ ఫైటర్ జెట్స్‌కు సంబంధించిన శిక్షణ పొందుతున్నారు. ఈ డీల్‌లో భాగంగా రఫేల్ ఫ్యూజిలాజ్ తయారీ, నిర్వహణ, రిపేర్లకు సంబంధించిన కేంద్రాలను భారత్‌లో ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా దేశీయంగా అభివృద్ధి చేసిన ఆయుధాలను రఫేల్‌తో జతపరిచేందుకు కావాల్సిన సాంకేతికతను బదిలీ చేసేందుకు కూడా ఫ్రాన్స్ అంగీకరించింది.

ఇక రైల్వేలోనూ డోర్ టూ డోర్ డెలివరీ సర్వీసు

కొరియర్ సంస్థల తరహాలో డోర్ టు డోర్ పార్సిల్ డెలివరీ సేవలను ప్రారంభించనున్నట్లు భారతీయ రైల్వే తెలిపింది. ఈ మేరకు 'ఘర్ సే ఘర్ తక్' పేరుతో ఇంటి వద్దకే వచ్చి పార్సిళ్లను సేకరించడం, గమ్యస్థానానికి చేరవేయడం వంటి సేవలను ప్రారంభించనుంది. ఈ సేవలను తొలుత దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, అహ్మదాబాద్, హైదరాబాద్, బెంగళూరు, పుణె నగరాల్లో వీటిని ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం రైల్వే శాఖ ప్రత్యేకంగా 'రైల్ పార్సిల్ యాప్'ను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ విధానంలో రైల్వే శాఖ ప్రైవేట్ లాజిస్టిక్స్ సంస్థలతో కలిసి పని చేయనుంది. మొదట లాజిస్టిక్స్ సంస్థల ప్రతినిధులు వినియోగదారుల ఇళ్లకు వచ్చి పార్సిళ్లను సేకరిస్తారు. అనంతరం వాటిని రైల్వే స్టేషన్‌కు చేర్చుతారు. అక్కడి నుంచి రైళ్ల ద్వారా గమ్యస్థాన నగరానికి పార్సిళ్లు చేరుకుంటాయి. చివరగా అక్కడి లాజిస్టిక్స్ సంస్థలు సంబంధిత చిరునామాకు పార్సిళ్లను డెలివరీ చేస్తాయి. ఈ యాప్ ద్వారా పార్సిల్ బుకింగ్, లైవ్ ట్రాకింగ్, ఆన్‌లైన్ చెల్లింపులు సదుపాయాలు పొందవచ్చు. ప్రతి బుకింగ్‌కు ప్రత్యేకమైన 10 అంకెల పీఆర్‌ఆర్ నంబర్ కేటాయిస్తారు. యూపీఐ, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లింపులు చేయవచ్చు. డెలివరీ సమయంలో ఓటీపీ ద్వారా ధ్రువీకరించాల్సి ఉంటుంది. రైలు బయలుదేరడానికి 15 రోజుల ముందు నుంచి ప్రయాణానికి ఒక రోజు ముందు వరకు బుకింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. పార్సిల్ తీసుకునేలోపు బుకింగ్ రద్దు చేస్తే, రూ.10 క్లరికేజ్ ఛార్జీ మినహాయించి రైల్వే రవాణా ఛార్జీని తిరిగి చెల్లిస్తారు.

ముగ్గురి ప్రాణాలు తీసిన కార్‌పార్కింగ్ వివాదం

ఉత్తరప్రదేశ్ రాజధాని లఖ్‌నవూలో ఈనెల 26న ట్రిపుల్ మర్డర్ జరిగిన సంగతి తెలిసిందే. సాదత్‌గంజ్ ప్రాంతంలో పార్కింగ్ స్థలం వివాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సంబంధించిన ఓ భయానక వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. వీడియోలో నిందితుడు 22 సెకన్ల వ్యవధిలో ఐదు సార్లు కాల్పులు జరిపాడు. అంతేకాక దాడి చేసే మధ్యలో తుపాకీని రీలోడ్ కూడా చేసుకున్నాడు. లఖ్‌నవూలోని సాదత్‌గంజ్ ప్రాంతంలో అక్టోబర్ 26న కారు పార్కింగ్ విషయంలో రెండు కుటుంబాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలోనే మాటామాటా పెరగడంతో ఆగ్రహానికి గురైన 30 ఏళ్ల శుక్లా అనే వ్యక్తి తన వద్ద ఉన్న తుపాకీతో విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో శివాజీ తివారీ (62), శివేంద్ర తివారీ (55), సుయాశ్ తివారీ (30) అనే ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు వారిని వెంటనే కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ (కేజీఎంయూ) ట్రోమా సెంటర్‌కు తరలించారు. అయితే అప్పటికే వారు మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ దారుణ ఘటనకు సంబంధించి గురువారం ఓ వీడియో బయటకు వచ్చింది. అందరూ చూస్తుండగా నిందితుడు శుక్లా కేవలం 22 సెకన్ల వ్యవధిలో ఐదు రౌండ్లు కాల్పులు జరిపినట్లు వీడియోలో కనిపించింది. రెండు రౌండ్లు కాల్చాడు. అనంతరం గన్‌ను రీలోడ్ చేసి మరో మూడు బులెట్లు కాల్చినట్లు ఆ క్లిప్‌లో ఉంది. 'నన్ను ఇటుకతో కొట్టారు. అందుకే కాల్చాను' అని నిందితుడు అనడం ఆ వీడియోలో రికార్డయింది. ఈ దారుణ ఘటనపై మృతుడు శివేంద్ర తివారీ భార్య రుచి తివారీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మొత్తం ఎనిమిది మందిని నిందితులుగా చేర్చారు. ప్రధాన నిందితుడు శుక్లా మర్చంట్ నేవీలో నావిగేషన్ ఆఫీసర్‌గా పనిచేసినట్లు పోలీసులు గుర్తించారు. ఘటన జరిగిన వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు, అతడి వద్ద నుంచి తుపాకీతో పాటు నాలుగు బులెట్లను స్వాధీనం చేసుకున్నారు.

ఉక్రెయిన్, రష్యా యుద్ధం ముగింపు !

భారీ వ్యాపార ఒప్పందాలతో ట్రంప్ కొత్త ఎత్తుగడ

ఉక్రెయిన్, రష్యా యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చమురు, ఇంధన రంగాల్లో భారీ వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకోబోతున్నట్లు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. యుద్ధం ముగిస్తే రష్యాలో అమెరికా కంపెనీలు తిరిగి కార్యకలాపాలు ప్రారంభించడం, ఐరోపాకు రష్యా చమురు సరఫరాలను పునరుద్ధరించడం వంటి ప్రతిపాదనలు చర్చల్లో ఉన్నట్లు సమాచారం. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు పుతిన్‌ను ఒప్పించే ప్రయత్నాల్లో భాగంగా ఈ ప్రతిపాదనలు తెరపైకి వచ్చినట్టు తెలుస్తోంది. రష్యా తూర్పు ప్రాంతంలోని సఖాలిన్ తీరంలో ఉన్న ఉమ్మడి చమురు ప్రాజెక్టులో అమెరికా కంపెనీలు తిరిగి భాగస్వామ్యం కావడం ఒక ప్రధాన ప్రతిపాదనగా ఉన్నట్లు సమాచారం. అలాగే రష్యా నుంచి ఐరోపాకు చమురు సరఫరాలను పునరుద్ధరించే అంశం కూడా చర్చల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ద్రుజ్బా పైప్‌లైన్ ద్వారా రష్యా చమురు మళ్లీ ఐరోపా దేశాలకు చేరే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీనితో పాటు సహజ వాయువు, టైటానియం ఉత్పత్తి, విమానయాన రంగాల్లోనూ అమెరికా, రష్యా మధ్య సహకారానికి సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో అబుదాబిలో అమెరికా, రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య శాంతి చర్చలు జరిగే అవకాశం ఉంది. ఈ ఒప్పందాలతో యుద్ధాన్ని ముగించేందుకు పుతిన్‌ను ఒప్పించాలని అమెరికా భావిస్తోంది. అయితే పుతిన్ యుద్ధాన్ని ముగించేందుకు అంగీకరిస్తారా? అమెరికా ప్రతిపాదిస్తున్న వ్యాపార అవకాశాలు శాంతి ఒప్పందానికి మార్గం సుగమం చేస్తాయా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. కాగా, చమురు ఒప్పందాలపై చర్చలు జరుగుతున్నప్పటికీ, యుద్ధం ముగియడానికి ఇంకా అనేక అడ్డంకులు ఉన్నాయని అంతర్జాతీయ మీడియా పేర్కొంది.

రష్యాతో శాంతి చర్చల వేళ... ఉక్రెయిన్ రైల్వే స్టేషన్‌పై డ్రోన్ దాడి!

13 మంది మృతి, ఐదుగురికి గాయాలు, పౌరవసతులపై గురి

ఉక్రెయిన్‌లో ఓ రైల్వే స్టేషన్‌పై జరిగిన డ్రోన్ దాడిలో 13 మంది మరణించారు. ఐదుగురు గాయపడ్డారు. డినిప్రోపెట్రోవస్క్ ప్రాంతంలోని డినిప్రో రైల్వే స్టేషన్‌పై ఈ దాడి జరిగింది. ప్లాట్‌ఫాం వద్ద ఓ రైలు ఆగి ఉన్న సమయంలో ఈ డ్రోన్ దాడి జరిగింది. ఈ ఘటనపై ఉక్రెయిన్ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. పౌర మౌలికవసతులపై దాడులు పెరుగుతున్న తీరుకు ఇది నిదర్శనమని నగర మేయర్ బోరిస్ ఫిలాటోవ్ అన్నారు. దాడి నేపథ్యంలో ఆ ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించారు. బుధవారం రాత్రి తమ భూభాగం వైపు వచ్చిన 600 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చేశామని రష్యా రాజధాని మాస్కో నగర మేయర్ సెర్గీ సొబ్యానిన్ పేర్కొన్నారు. అధిక శాతం డ్రోన్స్‌ను మార్గమధ్యంలోనే కూల్చేశామని చెప్పారు. తమ భూభాగంలో పలు డ్రోన్ దాడులు జరిగాయని ఉక్రెయిన్ అధికారులు కూడా తెలిపారు. ఇటీవల కాలంలో రష్యా, ఉక్రెయిన్‌లకు డ్రోన్స్ ప్రధాన ఆయుధంగా మారిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ నెలలో ఉక్రెయిన్ ఓ రోజు ఏకంగా 1,600 డ్రోన్లను మాస్కో ప్రాంతం వైపు ప్రయోగించింది. యుద్ధం మొదలైన నాటి నుంచీ ఒక్క రోజులో అన్ని డ్రోన్స్ ప్రయోగించడం అదే తొలిసారని మేయర్ సొబ్యానిన్ పేర్కొన్నారు. యూఎస్ చొరవ కారణంగా వచ్చే నెలలో రష్యా, ఉక్రెయిన్ శాంతిచర్చలను పునఃప్రారంభించనున్నాయి. ఈ నేపథ్యంలో దాడులు కొనసాగుతుండటంపై ఉక్రెయిన్‌లో ఆందోళన వ్యక్తం అవుతోంది.

అగమ్య గోచరం నెతన్యాహూ రాజకీయ భవితవ్యం!

ప్రభుత్వ ఏర్పాటులో అరబ్ పార్టీల హవా

ఇజ్రాయెల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలోని కూటమికి తాజా పార్లమెంటు ఎన్నికల్లో స్పష్టమైన మెజారిటీ లభించలేదు. దీంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటులో అరబ్ పార్టీల పాత్ర కీలకంగా మారింది. ఎన్నికల్లో అరబ్ పార్టీలు గణనీయమైన స్థానాలను గెలుచుకోవడంతో ప్రభుత్వ ఏర్పాటుపై ఆసక్తి నెలకొంది. ఇజ్రాయెల్ పార్లమెంటు అయిన నెస్సెట్‌లో మొత్తం 120 స్థానాలు ఉన్నాయి. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే కనీసం 61 మంది సభ్యుల మద్దతు అవసరం. తాజా ఎన్నికల తుది ఓట్ల లెక్కింపు ప్రకారం నెతన్యాహు నేతృత్వంలోని కూటమికి 53 స్థానాలు వచ్చాయి. ప్రధాన ప్రతిపక్ష కూటమికి 48 స్థానాలు లభించాయి. నెతన్యాహు నేతృత్వంలోని లికుడ్ పార్టీ 27 స్థానాలతో అతిపెద్ద ఏకైక పార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజారిటీకి ఆ కూటమి ఇంకా ఎనిమిది స్థానాల దూరంలో ఉంది. ఈ ఎన్నికల్లో అరబ్ నేతృత్వంలోని పార్టీలకు మొత్తం 19 స్థానాలు లభించాయి. ప్రతిపక్షానికి వచ్చిన 48 స్థానాలకు అరబ్ పార్టీల 19 స్థానాలను కలిపితే మొత్తం 67 అవుతాయి. అంటే నెతన్యాహును అధికారం నుంచి తప్పించేందుకు అవసరమైన సంఖ్యా బలం ప్రతిపక్షానికి లభించే అవకాశం ఉంది. అయితే ఈ పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయా? లేక బయట నుంచి మద్దతు ఇస్తాయా? అనేది ఇంకా స్పష్టత లేదు. నెతన్యాహు ప్రభుత్వం ఏర్పాటులో విఫలమైతే ఆయన రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉంది. ఆయనపై ఇప్పటికే అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసులు కొనసాగుతున్నాయి. 2023 అక్టోబర్ 7న హమాస్ చేసిన దాడి సమయంలో భద్రతా వైఫల్యాలపై విచారణ జరగాలనే డిమాండ్లు కూడా ఉన్నాయి.

సైబర్ దాడిలో 6.3 బిలియన్ డాలర్ల భారీ క్రిప్టో ఆస్తులు చోరీ

ప్రపంచంలోనే అతిపెద్ద సైబర్ దాడి బైనాన్స్ ఎక్స్ఛేంజ్‌ను కుదిపేసింది. సుమారు 6.3 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.56 వేల కోట్లకు పైగా) విలువైన క్రిప్టో ఆస్తులను హ్యాకర్లు దొంగిలించారు. ఈ దాడి వెనుక ఉత్తర కొరియాకు చెందిన హ్యాకింగ్ ముఠా ఉన్నట్లు అంతర్జాతీయ బ్లాక్‌చైన్ విశ్లేషణ సంస్థలు అనుమానిస్తున్నాయి. ఈ సైబర్ దాడి ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ అయిన బైనాన్స్‌పై శుక్రవారం జరిగింది.అమెరికాకు చెందిన టీఆర్ఎమ్ ల్యాబ్స్ సంస్థ ప్రకారం హ్యాకర్లు బైనాన్స్‌కు చెందిన 10 బ్లాక్‌చెయిన్ నెట్‌వర్క్‌లోని వాలెట్ల నుంచి సుమారు 6.36 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ ఆస్తులను తరలించారు. ఈ లావాదేవీల్లో ఎక్కువ భాగం కేవలం 20 నిమిషాల్లోనే పూర్తి కావడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ దాడి వెనుక ఉత్తర కొరియాతో సంబంధాలున్న ట్రేడర్స్ ట్రైటర్ అనే హ్యాకింగ్ బృందం ఉన్నట్లు టీఆర్ఎమ్ ల్యాబ్స్ అనుమానిస్తోంది. మరో ప్రముఖ బ్లాక్‌చెయిన్ విశ్లేషణ సంస్థ చైన్ అనాలిసిస్ కూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించింది. ఈ బృందం గతంలోనూ భారీ క్రిప్టో దొంగతనాలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా 2025 ఫిబ్రవరిలో బైబిట్ క్రిప్టో ఎక్స్ఛేంజ్‌లో జరిగిన 1.5 బిలియన్ డాలర్ల హ్యాకింగ్ ఘటనలోనూ ఇదే ముఠా ప్రమేయం ఉందని అమెరికా ఎఫ్‌బీఐ ఆరోపించింది.మరోవైపు, హ్యాకర్లు తరలించిన డిజిటల్ ఆస్తుల్లో సుమారు 3 బిలియన్ డాలర్లను భాగస్వామ్య సంస్థల సహకారంతో నిలిపివేసినట్లు బైనాన్స్ ప్రకటించింది. వినియోగదారుల నష్టాలను భర్తీ చేసేందుకు 6.34 బిలియన్ డాలర్లకు పైగా కంపెనీ నిధులను కేటాయించినట్లు వెల్లడించింది. ఈ పరిణామంతో అంతర్జాతీయ క్రిప్టో మార్కెట్‌లో గందరగోళం నెలకొంది. బిట్‌కాయిన్ ధర సుమారు 4 శాతం పడిపోగా.. ఈథర్ సహా ఇతర క్రిప్టో కరెన్సీలూ నష్టాలను చవిచూశాయి.

రాజకీయ అనిశ్చితికి తెరతీసిన ఇజ్రాయెల్ ఎన్నికలు

మళ్లీ ఎన్నికలే శరణ్యమా : సర్వత్రా ఉత్కంఠ

ఇజ్రాయెల్‌లో జరిగిన ఎన్నికలు రాజకీయ అనిశ్చితికి తెరతీశాయి. అక్టోబర్ 27న జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన మెజారిటీ లభించలేదు. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలోని లికుడ్ కూటమి అత్యధికంగా 53 స్థానాలు గెలుచుకున్నప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 61 స్థానాల మార్కును చేరుకోలేకపోయింది. మరోవైపు మాజీ సైనికాధికారి గాడి ఐసెన్‌కాట్ నేతృత్వంలోని ప్రతిపక్ష కూటమికి 48 స్థానాలు వచ్చాయి. అరబ్ పార్టీలకు రికార్డు స్థాయిలో 19 స్థానాలు లభించాయి. 2023 అక్టోబర్ 07న హమాస్ దాడి, దాని తర్వాత గాజా, లెబనాన్, ఇరాన్‌తో యుద్ధాల అనంతరం ఇజ్రాయెల్‌లో జరిగిన మొట్టమొదటి జాతీయ ఎన్నికలు ఇవే కావడం గమనార్హం. 120 మంది సభ్యులున్న ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో మెజారిటీ సాధించాలంటే 61 స్థానాలు అవసరం. దీంతో నెతన్యాహు మరోసారి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించే అవకాశముంది. అయితే ప్రతిపక్ష కూటమి కూడా అరబ్ పార్టీల మద్దతుతో 67 స్థానాలను సమీకరించగలదు. కానీ అరబ్ పార్టీలతో కలిసి పనిచేయడానికి కొంత మంది ప్రతిపక్ష నేతలు విముఖత చూపుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ఏర్పాటుపై సందిగ్ధత నెలకొంది. మరోవైపు, ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్‌తో చర్చలు విఫలమైతే మరోసారి ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి రావచ్చు. ఇజ్రాయెల్ రాజకీయ పరిణామాలు ఇరాన్, గాజాపై ఆ దేశ వైఖరిని ప్రభావితం చేయనున్నాయి. ఇరాన్‌తో ఉద్రిక్తతలు, గాజా భవిష్యత్తు, వెస్ట్ బ్యాంక్‌లో పరిస్థితులు ఇప్పటికే సవాళ్లుగా ఉన్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడినా ఇరాన్, హమాస్ విషయంలో ఇజ్రాయెల్ కఠిన వైఖరిలో పెద్ద మార్పు ఉండకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. గాజాలో హమాస్ నిరాయుధీకరణపై నెతన్యాహు, ఐసెన్‌కాట్ ఇద్దరూ ఒకే వైఖరితో ఉన్నారు. ఇజ్రాయెల్‌తో భారత్‌కు రక్షణ, సాంకేతిక రంగాల్లో బలమైన సంబంధాలున్నాయి. డ్రోన్లు, వైమానిక రక్షణ వ్యవస్థలు, సైబర్ భద్రత, వ్యవసాయం, అంతరిక్ష రంగాల్లో ఇరు దేశాలు సహకరించుకుంటున్నాయి. 2026 ఫిబ్రవరిలో ఇజ్రాయెల్ పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ సంబంధాలను ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకెళ్లారు. అయితే ఇరాన్‌తో ఉద్రిక్తతలు పెరిగితే భారత్‌కు ఇంధన సరఫరా, వాణిజ్య మార్గాలు, గల్ఫ్ ప్రాంత భద్రతపై ప్రభావం పడే అవకాశం ఉంది. అందుకే ఇజ్రాయెల్‌తో సంబంధాలను బలోపేతం చేసుకుంటూనే అరబ్ దేశాలు, ఇరాన్‌తో దౌత్య సంబంధాలను కొనసాగించడం భారత్‌కు కీలకంగా మారనుంది.

ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో అదరగొట్టిన భారత్

ప్రిలిమినరీ రౌండ్ మ్యాచ్‌లో 4-1 గోల్స్ తేడాతో జపాన్ చిత్తు

పంజాబ్ వేదికగా జరుగుతున్న ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ 2026లో భారత పురుషుల హాకీ జట్టు అదరగొట్టింది. శుక్రవారం జరిగిన ప్రిలిమినరీ రౌండ్ మ్యాచ్‌లో భారత్ 4-1 గోల్స్ తేడాతో జపాన్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో టీమిండియా గ్రూప్ దశలో తిరిగి అగ్రస్థానానికి చేరుకుంది. మ్యాచ్ మొదటి క్వార్టర్‌లోనే అభిషేక్ నైన్ అద్భుతమైన టీమ్ మూవ్‌ను గోల్‌గా మలచి భారత్‌కు ఆధిక్యం అందించాడు. అయితే, మొదటి క్వార్టర్ చివరి క్షణాల్లో జపాన్ పెనాల్టీ స్ట్రోక్ ద్వారా గోల్ సాధించి స్కోరును సమం చేసింది. మూడో క్వార్టర్ ముగిసేవరకు ఇరు జట్లు హోరాహోరీగా తలపడటంతో స్కోరు సమంగానే ఉంది. చివరి 15 నిమిషాల్లో భారత ఆటగాళ్లు విజృంభించి ఏకంగా మూడు గోల్స్ సాధించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచి జట్టును ఆధిక్యంలో నిలిపాడు. ఆ వెంటనే అభిషేక్ నైన్ తన రెండో గోల్ నమోదు చేయగా, మ్యాచ్ ముగిసే సమయానికి విష్ణుకాంత్ సింగ్ మరో గోల్ చేసి భారత్ విజయాన్ని లాంఛనం చేశారు. ఈ టోర్నీలో జపాన్‌కు ఇదే తొలి ఓటమి కావడం గమనార్హం. గురువారం చైనాను 5-2 తేడాతో భారత్ ఓడించిన సంగతి తెలిసిందే.

ఆర్షదీప్ రికార్డుల మోత

జట్టు ఓడినా వ్యక్తిగతంగా మెరుగైన ప్రదర్శన

భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన నాలుగో టీ20లో టీమిండియా స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ పేరిట ప్రపంచ రికార్డులు నమోదయ్యాయి. ఈ మ్యాచ్‌లో ఒక వికెట్ తీసిన అతడు.. 150 వికెట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టాడు. నాలుగో టీ20లో న్యూజిలాండ్‌పై భారత్ 87 పరుగుల తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. అయితే టీమ్ ఓడినా అర్ష్‌దీప్ సింగ్ వ్యక్తిగతంగా మెరుగ్గా రాణించాడు. ఓవర్‌కు 10 కంటే తక్కువ పరుగులిచ్చి న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ వికెట్ తీశాడు. అర్ష్‌దీప్ సింగ్ టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 150 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. ఈ ఘనత సాధించిన తొలి భారత బౌలర్‌గా, ప్రపంచంలో తొమ్మిదో బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. అర్ష్‌దీప్ సింగ్ 103 మ్యాచుల్లో 150 వికెట్లు పడగొట్టాడు. అందుకోసం అతడు 2,143 బంతులు విసిరాడు. అత్యంత వేగంగా 150 వికెట్ల క్లబ్‌లోకి చేరిన పేసర్‌గా అర్ష్‌దీప్ ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ ప్లేయర్ ముస్తాఫిజుర్ రెహమాన్(2,532 బంతులు)ను అధిగమించాడు. ఓవరాల్‌గా స్పిన్నర్ వనిందు హసరంగ(2,035 బంతులు) అగ్రస్థానంలో ఉన్నాడు. అరంగేట్రం చేసిన తర్వాత అతి తక్కువ రోజుల్లోనే(1577 రోజులు) 150 వికెట్లు తీసిన బౌలర్‌గా అర్ష్‌దీప్ సింగ్ మరో ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో హసరంగ(2,325 రోజులు) పేరిట ఉన్న రికార్డును బద్దలు కొట్టాడు.

ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక టీ20 అంతర్జాతీయ వికెట్లు తీసిన రికార్డును కూడా తన పేరిట లిఖించుకున్నాడు. ఈ ఏడాది ఇప్పటి వరకు అతడు 40 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలో ఐర్లాండ్ బౌలర్ జోష్ లిటిల్ 2022లో సాధించిన 39 వికెట్ల రికార్డును అధిగమించాడు.

స్మృతి మంధానకు ధోనీ స్పెషల్ మెసేజ్

వరల్డ్ కప్ గెలిచిన తర్వాత జట్టు సభ్యులందరికీ అభినందనలు

భారత మహిళల క్రికెట్ జట్టు 2025లో తొలిసారిగా వన్డే ప్రపంచకప్‌ను కైవసం చేసుకుని చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. టోర్నీ ఆరంభంలో వరుసగా మూడు ఓటములు ఎదురైనా, ఆ తర్వాత అద్భుతమైన ప్రదర్శనతో భారత్ విశ్వవిజేతగా నిలిచింది. ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో విజయం సాధించి ట్రోఫీని ముద్దాడింది. టీమిండియా విశ్వవిజేతగా నిలవడంతో స్టార్ ప్లేయర్, ప్రస్తుత భారత మహిళా జట్టు కెప్టెన్ స్మృతి మంధాన కీలక పాత్ర పోషించింది. ఈ చరిత్రాత్మక విజయం తర్వాత తనకు అందిన ఓ ప్రత్యేక అభినందన సందేశం గురించి స్మృతి మంధాన తాజాగా ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో పంచుకుంది. సోషల్ మీడియాకు, ఫోన్లకు సాధారణంగా దూరంగా ఉండే టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ స్వయంగా తనకు వాట్సాప్ ద్వారా అభినందనలు తెలిపినట్లు ఆమె వెల్లడించింది. 'ధోనీ సాధారణంగా ఫోన్ ఎక్కువగా ఉపయోగించరు. అలాంటిది ఆయన మేము ప్రపంచకప్ గెలిచిన తర్వాత అందరికీ అభినందనలు తెలిజేయమని నాకు ప్రత్యేకంగా మెసేజ్ చేశారు. అది నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది' అని మంధాన తెలిపింది. ఈ కార్యక్రమంలో ధోని కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిస్టర్ కూల్ మాట్లాడుతూ.. మహిళా జట్టు ప్రపంచ కప్ గెలవడం భారత క్రికెట్ భవిష్యత్తును పూర్తిగా మార్చేస్తుందన్నారు. జట్టులో స్మృతి మంధాన నంబర్ తప్పించి.. మరెవరి నంబరు తన దగ్గర లేదని తెలిపాడు. అంతకుముందే తామిద్దరం ఓ ప్రకటన షూట్‌లో పాల్గొనడం వల్ల స్మృతి మంధాన నంబర్ తన దగ్గరకు వచ్చిందని వెల్లడించాడు. ఆమె ద్వారానే మెసేజ్ పంపి, జట్టులోని అందరికీ అభినందనలు తెలపాల్సిందిగా కోరినట్లు ధోనీ వివరించారు. 'మీరు దేశం కోసం ఒక పెద్ద ట్రోఫీని తేవడమే కాకుండా, భవిష్యత్తులో క్రికెట్‌ను ఒక వృత్తిగా ఎంచుకోవాలనుకునే ఎంతో మంది అమ్మాయిలకు మార్గదర్శకం అయ్యారు' అని ధోనీ ప్రశంసించారు.

నాలుగో టీ20లో న్యూజిలాండ్ ఘన విజయం

అక్లాండ్‌లో అనూహ్యంగా వెనుకబడిన భారత్

ఆక్లాండ్ వేదికగా భారత్‌తో జరిగిన నాలుగో టీ20లో న్యూజిలాండ్ 87 పరుగుల తేడాతో విజయం సాధించింది. 260 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ పూర్తిగా విఫలమైంది. నిర్ణీత 20 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ ఐదు టీ20ల సిరీస్‌లో కివీస్ గెలుపు ఖాతా తెరిచింది. 3 1 తేడాతో నిలిచి.. సిరీస్‌ను భారత్ క్లీన్ స్వీప్ చేయకుండా అడ్డుకుంది. భారత బ్యాటర్లలో తిలక్ వర్మ(35) టాప్ స్కోరర్. సంజు శాంసన్(4), అభిషేక్ శర్మ(27), ఇషాన్ కిషన్(0), శ్రేయస్ అయ్యర్(22), అక్షర్ పటేల్(7), నితీశ్ కుమార్ రెడ్డి(21), నమన్ ధీర్(28), అర్ష్‌దీప్ సింగ్(0) వరుసగా పెవిలియన్ బాట పట్టారు. ప్రిన్స్ యాదవ్(18), మయాంక్ యాదవ్(3) నాటౌట్‌గా నిలిచారు. న్యూజిలాండ్ బౌలర్లలో డఫీ 4, ఫిషర్, శాంట్నర్ చెరో 2, మిల్నే ఒక వికెట్ పడగొట్టారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్.. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 259 పరుగులు సాధించింది. గ్లెన్ ఫిలిప్స్(107; 49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్సర్లు) సెంచరీతో చెలరేగాడు. మరో బ్యాటర్ బ్రేస్‌వెల్(65; 25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లు) హాఫ్ సెంచరీతో రాణించాడు. భారత బౌలర్లలో మయాంక్ యాదవ్ 3, అక్షర్ పటేల్, నితీశ్ కుమార్ రెడ్డి, ప్రిన్స్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్ తలొక వికెట్ పడగొట్టారు. కాగా ఈ సిరీస్‌లో ఆఖరి మ్యాచ్ హామిల్టన్ వేదికగా ఆదివారం జరగనుంది.

అలవోకగా క్వార్టర్ ఫైనల్లోకి సింధు

ఒక్టావియా పాంకసరి (ఫ్రాన్స్)పై గెలుపు, అదే బాటలో లక్ష్య సేన్

భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, లక్ష్య సేన్ హైలో ఓపెన్‌లో క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరారు. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో సింధు 21-9, 21-6 తేడాతో చెందిన ఒక్టావియా పాంకసరి (ఫ్రాన్స్)పై గెలిచింది. కేవలం 30 నిమిషాల్లోపే ముగిసిన ఈ మ్యాచ్‌లో సింధుకు ప్రత్యర్థి నుంచి ఎలాంటి ప్రతిఘటనా ఎదురుకాలేదు. కాగా బుధవారం రాత్రి జరిగిన రౌండ్-32లో సింధు 21-10, 21-10 తేడాతో ప్రకృతి భారతి (యూఏఈ)ని ఓడించింది. మరో ప్రీక్వార్టర్స్‌లో ఇషారాణి, మాళవిక బన్సోడ్‌లకు ఓటములు ఎదురయ్యాయి. ఇక పురుషుల సింగిల్స్ ప్రీక్వార్టర్స్‌లో లక్ష్య సేన్ 21-15, 18-21, 21-12 తేడాతో కిరణ్ జార్జ్‌పై గెలిచాడు. బుధవారం జరిగిన రౌండ్-32లో ప్రణయ్, తరుణ్‌లకు ఓటమి ఎదురైంది.

చైతన్య రథం సినిమా
శనివారం 31అక్టోబర్ 2026 IX

‘ఎల్లమ్మ’ కోసం డీఎస్పీ భారీ ప్రయోగం

టాలీవుడ్ రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ హీరోగా వెండితెరకు పరిచయమవుతున్న చిత్రం ‘ఎల్లమ్మ’. ‘బలగం’ చిత్రంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న వేణు యెల్దండి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఇప్పటికే విడుదలైన అనౌన్స్‌మెంట్, ఫస్ట్ లుక్ గ్లింప్స్‌కు విశేష స్పందన లభించగా, తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఒక క్రేజీ మ్యూజికల్ అప్‌డేట్‌ను చిత్ర బృందం పంచుకుంది.

త్వరలోనే ఫస్ట్ సింగిల్

భారీ ఎత్తున రికార్డ్ చేసిన ఈ టైటిల్ సాంగ్‌ను త్వరలోనే ఫస్ట్ సింగిల్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ శక్తివంతమైన జానపద గీతం ప్రేక్షకులను విశేషంగా అలరిస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ‘ఎల్లమ్మ’ చిత్రాన్ని 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు.

100 మంది జానపద కళాకారులతో రికార్డింగ్

హీరోగా నటిస్తూనే ఈ చిత్రానికి సంగీతాన్ని కూడా అందిస్తున్న డీఎస్పీ, సినిమా కోసం సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. భారతీయ సంస్కృతి, నేటివిటీ ప్రతిబింబించేలా దేశవ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రాంతాల నుంచి దాదాపు 100 మంది సంప్రదాయ జానపద రిథమ్ కళాకారులను తీసుకొచ్చి ‘ఎల్లమ్మ’ టైటిల్ సాంగ్‌ను రికార్డ్ చేశారు. పక్కా మట్టి వాసనతో, సహజమైన ఫోక్ బీట్స్‌తో ఈ ట్రాక్‌ను శ్రోతలకు అందించేందుకు డీఎస్పీ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు.

ఆద్యంతం.. ఆహ్లాదం..
ఆదర్శ కుటుంబం!

టాలీవుడ్‌లో ఒక స్పెషల్ కాంబినేషన్, ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న ఇంట్రెస్టింగ్ కలయిక విక్టరీ వెంకటేష్ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌ల నడుమ సినిమా అనౌన్స్ చేసినప్పుడే అందరిలో ఆసక్తి నెలకొంది. ఇక ఫైనల్‌గా వీరి కలయికలో తెరకెక్కించిన సినిమా ‘ఆదర్శ కుటుంబం’ థియేటర్లలో విడుదల అయ్యింది. ఉత్తరాదికి చెందిన ఓ బందిపోట్ల ముఠా ఒకో రాష్ట్రంలో డబ్బున్న వారి ఇళ్ళు కొల్లగొట్టి అందులో మనుషుల్ని దారుణంగా చంపుతూ వస్తారు. ఈ క్రమంలో వారి తరువాత టార్గెట్ రాష్ట్రంగా తెలంగాణ ఉంటుంది. దీనితో వీరి వల్ల కలిగే నష్టం పోలీస్ డిపార్ట్మెంట్‌కి సవాలుగా మారుతుంది. ఆఫీసర్ దామోదర్ నాయుడు (నారా రోహిత్) ఆ ముఠాని ఎలాగైనా పట్టుకోవాలి అని చూస్తాడు. ఇంకోపక్క ఓ సింపుల్ ఫ్యామిలీ మ్యాన్ చిట్టిబాబు (వెంకటేష్) తన భార్య స్వర్ణ (శ్రీనిధి శెట్టి) పిల్లలు కలిసి మిడిల్ క్లాస్ లైఫ్ నెట్టుకొస్తారు. వీరి లైఫ్‌లో కొట్టిన ఓ పెద్ద జాక్ పాట్ అందరిలో హైలైట్ అయ్యేలా చేస్తుంది. అలానే ఆ ముఠా కన్ను కూడా వీరి కుటుంబంపై పడుతుంది. ఇక అక్కడ నుంచి వీరికి ఎదురైన సవాళ్లు , చిట్టిబాబు తన కుటుంబం కోసం ఏం చేశాడు? అసలు వీరంతా ఎవరు? వీరికి పేరుమోసిన న్యాయ నిర్ణేత ప్రదీప్ సర్కార్ (నాజర్)కి ఉన్న లింక్ ఏంటి అనేవి తెలియాలి అంటే ఈ సినిమా చూసి తెలుసుకోవాలి. సినిమా ఆలస్యం అయిన నేపథ్యంలో చాలామందికి కొంచెం ఫ్రస్ట్రేషన్ ఉండి ఉండొచ్చు కానీ వాటికి భిన్నంగా సినిమా ఆద్యంతం ఆహ్లాదకరమైన కథనంతో కొనసాగుతుంది. త్రివిక్రమ్ నుంచి డెఫినెట్‌గా ఇదో కొత్త రకమైన ప్రయత్నం అని చెప్పొచ్చు. తన మార్కు ప్రాసలు, పంచ్‌లతో పాటుగా ఇందులో థ్రిల్ అండ్ యాక్షన్ మూమెంట్స్‌ని కూడా జోడించి త్రివిక్రమ్ ఫ్యాన్స్ కి ట్రీట్ అందించారు. చాలా వరకు తన స్క్రీన్ ప్లే ఫాస్ట్‌గా మంచి ప్యాకెడ్ గా కొనసాగుతుంది. ఇక ఇందులో వెంకీ మామ తనదైన శైలిలో ఒదిగిపోయారు. తన మార్కు కామెడీ టైమింగ్, యాక్షన్ తో అలరించారు. తన కుటుంబం కోసం ఎంతవరకు అయినా వెళ్లగలిగే ఫేక్ తండ్రి పాత్రలో బాగా పెర్ఫామ్ చేసారు. శ్రీనిధి శెట్టి కూడా ఇందులో సర్ప్రైజ్ చేస్తుంది. మంచి ఎంటర్టైన్మెంట్‌తో పాటుగా యాక్షన్‌తో కూడా ఆమె సర్ప్రైజ్ చేస్తుంది. ఇక కమెడియన్ సత్య ఉన్నంతసేపు తెరపై నవ్వులే నవ్వులు కొనసాగుతాయి. తన కామెడీ టైమింగ్ ఆకట్టుకుంది. అలానే ధురంధర్ నటుడు ఉదయ్ బిర్ సంద్ విలన్ రోల్ లో అదరగొట్టాడు. ఇక వీరితో పాటుగా షఫీ, నాజర్ తదితరులు తమకున్న స్క్రీన్ స్పేస్‌లో బాగా నటించారు. అలాగే ఇంటర్వెల్ బ్యాంగ్ ఇంకా సెకాండాఫ్ లో రివీల్ అయ్యే ఓ కీలక ట్విస్ట్‌లు సినిమాలో హైలైట్‌గా కనిపిస్తాయి.

ఆకట్టుకున్న కల్ట్.. అలా నడిపించిన విశ్వక్‌సేన్!

విశ్వక్ సేన్ మరోసారి దర్శకుడిగా మారి రూపొందించిన చిత్రం ఇందులో ఆయనే హీరో. గాయత్రీ భరద్వాజ్ హీరోయిన్‌గా నటించింది. గోవా హోమ్ మంత్రి (మురళీశర్మ) కొడుకు ఎల్విన్ (తారక్ పొన్నప్ప) బర్త్ డే పార్టీకి పెద్ద సంఖ్యలో యువతీ యువకులు వెళ్తారు. మొత్తానికి ఆ కల్ట్ పార్టీలో దాదాపు 300 మందికి పైగా వ్యక్తులు అక్కడ చిక్కుకుపోతారు. మొదట్లో గ్రాండ్ డ్రగ్స్ పార్టీలా కనిపించినా.. ఆ తర్వాత అక్కడి పరిస్థితులు మారిపోతాయి. మాస్కులు ధరించిన వ్యక్తులు అక్కడున్న వారిని లక్ష్యంగా చేసుకుని.. చంపుకుంటూ వెళ్తారు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో డీఎస్పీ సంకల్ప్ నాయక్ (విశ్వక్ సేన్) ఆ ప్రమాదకరమైన ఆటలో జాయిన్ అవుతాడు. మరోవైపు గేమ్స్ లో ఓడిపోయిన వారికి మరణమే ఎదురవుతుందనే భయంకరమైన పరిస్థితి వస్తోంది. ఇందులో భాగంగా కొందరు చనిపోతూ ఉంటారు. దీంతో అక్కడున్నవారికీ ఏం చేయాలో తెలియక భయాందోళనలకు గురవుతూ.. పరుగులు తీస్తూ ఉంటారు. మరి వాళ్ళని రక్షించడానికి సంకల్ప్ నాయక్ చేసిన పోరాటం, ఈ మధ్యలో మాయ(గాయత్రీ భరద్వాజ్) పాత్రౌచిత్యం, ఈ బర్త్ డే పార్టీని టార్గెట్ చేసిన గ్యాంగ్, దాని లీడర్, చివరకు సంకల్ప్ నాయక్ ఆ గ్యాంగ్‌ను ఎలా అంతం చేశాడనేది కథ. ఈ కల్ట్ సినిమాలో వైల్డ్ యాక్షన్ ఎలిమెంట్స్ అండ్ క్లైమాక్స్ లో వచ్చే మెయిన్ స్టోరీ థీమ్ బాగున్నాయి. తన పాత్రలో విశ్వక్ సేన్ బాగానే నటించాడు. కీలక సన్నివేశాల్లో విశ్వక్ అభినయం బాగుంది. అలాగే ‘వైల్డ్ యాక్షన్ అండ్ కొన్ని చోట్ల ఎమోషనల్ ఎలిమెంట్స్’ కూడా పర్వాలేదు. ఇతర కీలక పాత్రల్లో కనిపించిన మురళీశర్మ ఆకట్టుకున్నారు. అదేవిధంగా మిగిలిన కీలక పాత్రల్లో నటించిన శ్రీకాంత్ అయ్యంగార్, విశాఖ్ నాయర్, కార్తికేయ, అనేరుధ్ భాస్కర్ లతో పాటు మిగిలిన నటీనటులు కూడా అయా పాత్రల్లో తమ నటనతో మెప్పించారు. దర్శకుడిగా విశ్వక్, ఈ మూవీకి అనుగుణంగానే ప్లేను నడుపుతూ తనను తాను కొత్తగా చూపించిన విధానం బాగుంది. ముఖ్యంగా సినిమాలో యాక్షన్ ఎలిమెంట్స్ ను, అలాగే డార్క్ టచ్ ను కూడా సమపాళ్లలో పెట్టడం సినిమాకి ప్లస్ అయింది. ముఖ్యంగా తన పై యాక్షన్ సీక్వెన్స్ లను ఎఫెక్టివ్ గా డిజైన్ చేశారు. అదే విధంగా పాత్రల చిత్రీకరణతో పాటు ఆ పాత్రల పాయింట్ ఆఫ్ వ్యూస్ ను కూడా బాగా డిజైన్ చేశారు. మొత్తానికి సినిమాలో విశ్వక్ సేన్ టేకింగ్ తో పాటు రవి బస్రూర్ నేపథ్య సంగీతం బాగుంది.

దీపావళి బరిలో కోలీవుడ్ బాక్సాఫీస్ వార్..
సూర్య ‘సీన్’కు గట్టి పోటీ..!

2026 దీపావళికి సూర్య ‘సీన్’, నయనతార ‘మూకుత్తి అమ్మన్ 2’, పాన్-ఇండియా చిత్రం ‘రామాయణ: పార్ట్ 1’ థియేటర్లలో పోటీ పడేందుకు సిద్ధమయ్యాయి. అయితే, రజనీకాంత్ ‘జైలర్ 2’ కూడా థియేటర్లను హోల్డ్ చేస్తుండటంతో, ఈ మూడింటికీ ప్రైమ్ థియేటర్లు షోలు దక్కడం ఎగ్జిబిటర్లకు పెద్ద సవాలుగా మారింది. స్క్రీన్ల విభజన వల్ల సూర్య చిత్రానికి థియేటర్లు తగ్గినా, కుటుంబ ప్రేక్షకుల ఆదరణ ఉన్న ‘మూకుత్తి అమ్మన్ 2’, ప్రీమియం స్క్రీన్లను దక్కించుకున్న ‘రామాయణ’ గట్టి పోటీని ఇస్తున్నాయి. అంతిమంగా, పాజిటివ్ టాక్ సొంతం చేసుకున్న చిత్రానికే ఎక్కువ స్క్రీన్లు, ప్రైమ్-టైమ్ షోలు దక్కే అవకాశం ఉంది. మరి దీపావళి వార్‌లో ఏ సినిమాకు ప్రేక్షకులు పట్టం కడతారో చూడాలి.